జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి   శుక్రవారం 2 మే 2025   సంపుటి : 15   సంచిక : 233   వెల: రూ.5   పేజీలు: 08   RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI   http://www.prajajyothinews.com   Mail: prajajyothidaily@gmail.com



## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తాం..

# పరిశ్రమలు పెట్టండి

- అమరావతిలో భూముల విలువ పెరిగింది
- వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు.
- 14 ఎఫ్ఎఫ్‌సీలు, 25 ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం శంకుస్థాపన
- ఏపీలో అసంఘటిత కార్మికులు అధికంగా ఉన్నారు
- అందులోనూ వ్యవసాయం మీద అత్యధికంగా ఆధారపడ్డారు
- ఇప్పుడే భవన నిర్మాణ కార్మికుల బాధలు చూశా
- మిట్టమధ్యాహ్నం వేళ కాలే ఇనుప కమ్మిలతో పనిచేస్తున్నారు.

**నెల్లూరు**

జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ప్రారంభించారు. వర్చువల్‌గా 11 ఎంఎస్ఎంఈ పార్కులను సీఎం మొదలుపెట్టారు. 14 ఎఫ్ఎఫ్‌సీలు, 25 ఎంఎస్ఎంఈ పార్కులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఏపీలో అసంఘటిత కార్మికులు అధికంగా ఉన్నారని... అందులోనూ వ్యవసాయం మీద అత్యధికంగా ఆధారపడ్డారన్నారు. ఇప్పుడే భవన నిర్మాణ కార్మికుల బాధలు చూశానని... మిట్టమధ్యాహ్నం వేళ కాలే ఇనుప కమ్మిలతో పనిచేస్తున్నారని.. వారందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అని చెప్పుకొచ్చారు. టీడీపీ సింబల్‌లో పేదలకు గుర్తుగా ఇళ్లు, రైతులకు గుర్తుగా నాగలి, కార్మికులకు గుర్తుగా చక్రం ఉంటుందని.. ఆ చక్రం దేశంలోని ఏ పార్టీ సింబల్‌లో ఉండదన్నారు. గత ప్రభుత్వంలో ఇసుక దోపిడీ చేశారని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితం చేశామని... భవన నిర్మాణ కార్మికుల పనుల కోసం భవన అనుమతులు - మిగతా3లో



## మీకు అండగా ఉంటాం

- ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయి
- ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తాం
- ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉంది
- భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుంది
- భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది
- ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడి



### అమరావతి పునఃప్రారంభోత్సవానికి

## ఏర్పాట్లు పూర్తి

- రాజధాని కోసం అమరావతి ప్రాంత రైతులు చేసిన త్యాగం మరువలేనిది
- రాజధాని పునఃప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబు వారిని స్వయంగా ఆహ్వానించారు
- అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తయింది

## ఉపాధి హామీ పథకం

# దేశానికి ఒక వరం

- జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారింది
- సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారు
- వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి"
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**మంగళగిరి**

ఉపాధి హామీ పథకం రాష్ట్రం, దేశానికి ఒక వరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. మంగళగిరిలోని సి.కె.కన్వెన్షన్ హాలులో మేడే ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ శ్రామికులతో పవన్ కల్యాణ్ ముఖాముఖి నిర్వహించి మాట్లాడారు. జాతీయ ఉపాధి హామీ పథకం రాష్ట్రాభివృద్ధికి వెన్నెముకగా మారిందన్నారు. సుమారు 75 లక్షల 23 వేల మంది శ్రామికులు సొంత గ్రామాల్లోనే ఉపాధి పొందుతున్నారని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలోనే పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో రూ.10,669 కోట్లు ఖర్చు చేశామన్నారు. కేవలం వేతనాలకే రూ.6,194 కోట్ల వ్యయం అయిందని వివరించారు. మెటీరియల్ కింద రూ.4,023 కోట్లు ఖర్చు చేసినట్లు - మిగతా3లో



## ఎవరినీ వదిలిపెట్టం..

- కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వార్నింగ్!
- 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారు
- మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటే
- ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుంది
- ఇది మోదీ సర్కార్.. ఎవరినీ వదిలిపెట్టదు

### సింహాచలం ఘటన..

## ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం



- "చంద్రబాబు ఎప్పుడూ అధికారంలో ఉన్న ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయి.
- జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యం. ప్రచార పిచ్చి ప్రమాదానికి కారణం అయింది
- వీఐపీలకు దర్శనం కల్పించడం మీద ఉన్న శ్రద్ధ భక్తులకు సౌకర్యం కల్పించడంపై లేదు.
- వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ

**విశాఖపట్నం**

ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే సింహాచలం ప్రమాద ఘటన జరిగిందని.. అలాంటిది ప్రభుత్వ అధికారులతోనే విచారణ జరిపిస్తే ఫలితం ఏముంటుందని వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు. గురువారం సింహాచలంలో ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. "చంద్రబాబు ఎప్పుడూ అధికారంలో ఉన్న ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయి. సింహాచలంపై జరిగిన - మిగతా3లో




## బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!

- కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం!
- ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది.
- మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు వెల్లడి
- నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం

# మీకు అండగా ఉంటాం





**ఢిల్లీ:** ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలకు తాము అండగా ఉంటామని అమెరికా స్పష్టం చేసింది. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సేకు భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఫోన్ చేశారు. గురువారం హెగ్సే కు ఫోన్ చేసి మాట్లాడారు రాజ్‌నాథ్ సింగ్ . ఈ క్రమంలోనే పాకిస్తాన్ కు ఉగ్రవాదానికి మద్దతు ఇస్తుందనే చరిత్ర ఉందనే విషయాన్ని మరోసారి స్పష్టం చేశారు రాజ్ నాథ్. ఉగ్రవాదంపై ప్రపంచం గుడ్డిగా వ్యవహరిస్తే రాబోయే రోజుల్లో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెగ్సే కు తెలిపారు రాజ్ నాథ్. దీనిలో భాగంగా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తీసుకునే చర్యలను తాము మద్దతిస్తామన్నారు హెగ్సే. ఉగ్రవాదంపై భారత్ కు రక్షణ చర్యలు తీసుకునే హక్కు ఉందని హెగ్సే పేర్కొన్నారు. భారత్‌కు అమెరికా అండగా నిలబడుతుందని ఆ దేశ రక్షణ కార్యదర్శి స్పష్టం చేసిన సంగతిని రాజ్ నాథ్ సింగ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

**పాకిస్తాన్ కవ్వింపు చర్యలు..**

కాగా, నియంత్రణ రేఖ(ఎల్ఓసీ)తోపాటు అంతర్జాతీయ సరిహద్దు వెంబడి పాకిస్తాన్ సైన్యం కవ్వింపు చర్యలు ఆగడం లేదు. భారత్-పాక్ సరిహద్దుల్లో ఉద్రిక్తత నెలకొంది. ఎల్వోసీ దగ్గర వరుసగా ఏడోరోజూ(గురువారం) పాక్ కాల్పులు జరిపింది. కుప్వారా, యూరి, అఖ్నూర్ సెక్టార్‌లో పాక్ కాల్పులను భారతసైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఎల్ఓసీ వెంబడి పాక్ సైన్యం కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించడం ఇది వరుసగా ఏడోరోజు కావడం గమనార్హం. మరో వైపు అరేబియా సముద్రంలో యుద్ధవాతావరణం నెలకొంది. భారత్, పాకిస్థాన్‌లు యుద్ధనౌకలను మోహరించాయి. గుజరాత్ పోరుబందర్ వద్ద భారత్ యుద్ధనౌకలు.. సైనిక సన్నద్ధతలో భాగంగా విన్యాసాలు చేస్తున్నాయి. బుధవారం సైతం ఎల్ఓసీలో పాక్ కాల్పులు కొనసాగగా... భారత జవాన్లు ప్రభావవంతంగా బదులిచ్చారు. జమ్మూకశ్మీర్‌లో నాలుగు సరిహద్దు జిల్లాల్లో కవ్వింపు చర్యలు కొనసాగాయి. చిన్నపాటి ఆయుధాలతో కాల్పులు జరుపుతుండడంతో ప్రాణనష్టం జరగడం లేదని అధికారులు పేర్కొన్నారు. పహల్గాంలో ఉగ్రవాద దాడి జరిగిన తర్వాత పాకిస్తాన్‌పై భారత ప్రభుత్వం పలు ఆంక్షలు విధించింది. సింధూనది జలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. దాంతో పాక్ సైన్యం ఆగ్రహంతో రగిలిపోతోంది. సరిహద్దులో భారత సైన్యమే లక్ష్యంగా నిత్యం కాల్పులకు దిగుతోంది. దీన్ని భారత్ సైన్యం ధీటుగా తిప్పికొడుతోంది. అదే సమయంలో పాకిస్తాన్ కవ్వింపు చర్యలు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఇప్పటికే భారత్ స్పష్టం చేసింది.

## సొంత ప్రపంచంలో బతుకుతున్నారు..
# బాబా రాందేవ్‌పై కోర్టు అసహనం





**ఢిల్లీ:** ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్‌పై ఢిల్లీ హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. హమ్‌దార్డ్ సంస్థకి చెందిన రూ అఫ్జాపై మరో వీడియో విడుదల చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాము అలా చేయకూడదని ఆదేశించినప్పటికీ.. అవమానకరమైన వ్యాఖ్యలతో రూ అఫ్జాపై రామ్‌దేవ్ మరో కొత్త వీడియోను రూపొందించారని, ఇది కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని పేర్కొంది.

రాందేవ్ బాబా కొత్త వీడియో విషయాన్ని హమ్‌దార్డ్ తరఫు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దానికి జస్టిస్ అమిత్ బన్సాల్ తీవ్రంగా స్పందిస్తూ.. రామ్‌దేవ్ ఎవరి నియంత్రణలో లేరని ఆయన చేష్టలు బట్టి అర్థమవుతోంది. ఆయన తన సొంత ప్రపంచంలో బతుకుతున్నారు అని వ్యాఖ్యానించారు. అయితే ఆయన తన ఆలోచనలను తనలోనే ఉంచుకోవాలని, వాటిని బయటకు వ్యక్తపరచవలసిన అవసరం లేదని జడ్జి వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో గతంలో ఇచ్చిన ఆదేశాలను ఆయన ఉల్లంఘించారనేది స్పష్టం అవుతోందని.. కాబట్టి కోర్టు ధిక్కరణ కింద ఆయనకు తమ ఎదుట హాజరు కావాలని నోటీసులు జారీ చేస్తామని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో.. తాజా వీడియోలను సోషల్ మీడియాలోని అన్ని ప్లాట్‌ఫారంల నుంచి తొలగిస్తామని బాబా రాందేవ్ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. దీనికి సంబంధించిన వారంలోపు అఫిడవిట్ దాఖలు చేయాలని.. ఈ పిటిషన్‌పై శుక్రవారం మరోసారి వాదనలు వింటామని జస్టిస్ అమిత్ బన్సాల్ తెలిపారు. పతంజలికి చెందిన గులాబ్ షర్బత్‌ను ప్రచారం చేసే క్రమంలో.. హమ్‌దార్డ్ రూఅఫ్జాను తక్కువ చేస్తూ బాబా రామ్‌దేవ్ తీవ్ర చేష్టకు దిగారు. రూఅఫ్జా ద్వారా వచ్చే ఆదాయాన్ని మదర్సాలు, మసీదుల నిర్మాణానికి నిధులు సమకూర్చేందుకు వినియోగిస్తున్నారని రామ్‌దేవ్ ఆరోపించారు. షర్బత్ జీహాద్ అంటూ రూఅఫ్జాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అవి టాయిలెట్ క్లీనర్‌లని, వాటి నుంచి ప్రజలను రక్షించడమే తమ ఉద్దేశమంటూ వ్యాఖ్యానించారు. అలాగే.. అదే ఈ గులాబ్ షర్బత్ (పతంజలి సంస్థకు చెందిన పానీయం) తాగితే.. గురుకులాలను నిర్మించవచ్చు. పతంజలి విశ్వవిద్యాలయాన్ని విస్తరించవచ్చని మాట్లాడారు. ఈ వ్యాఖ్యలపై విచారణ చేపట్టాల్సిందిగా హమ్‌దార్డ్ కోర్టును ఆశ్రయించింది. రామ్‌దేవ్ వ్యాఖ్యలు సమర్థించలేనివని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు కోర్టు వ్యాఖ్యానించింది. ప్రకటనలు, సోషల్‌మీడియా పోస్టులతో సహా ఆన్‌లైన్ కంటెంట్‌ను వెంటనే తొలగిస్తామని రామ్‌దేవ్ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఈహామీని ధృవీకరిస్తూ అఫిడవిట్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అయినా కూడా ఆయన మరో వీడియో విడుదల చేయడంతో కోర్టు అగ్గిమీద గుగ్గిలం అయ్యింది. ఇదిలా ఉంటే.. పతాంజలి ఉత్పత్తుల విషయంలో రామ్‌దేవ్ బాబా కోర్టు మెట్లెక్కడం ఇదేం కొత్త కాదు. గతంలో తప్పుదోవ పట్టించే ప్రకటనల వ్యవహారంలో పతంజలి ఆయుర్వేద్ సంస్థ వ్యవస్థాపకులు రాందేవ్ బాబా, ఎండీ ఆచార్య బాలకృష్ణ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పిన సంగతి తెలిసిందే. ఆ ప్రకటనల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ కూడా జరిగింది. ఇకపై అలాంటి యాడ్స్ ఇవ్వబోమని వారు కోర్టుకు విన్నవించారు. ఆ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న సర్వోన్నత న్యాయస్థానం.. వారిపై ధిక్కరణ కేసును మూసివేసింది. అయితే, తమ ఆదేశాలను ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని ధర్మాసనం హెచ్చరించింది.

## పహల్గాం ఉగ్రదాడిపై విచారణ..
# పిటిషనర్‌పై సుప్రీంకోర్టు ఆగ్రహం



**ఢిల్లీ:** పహల్గాం ఉగ్రదాడిపై న్యాయ విచారణ చేపట్టాలన్నా ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. పాకిస్తాన్‌పై ప్రతీకార చర్యలకు భారత సైనికులు సన్నద్ధమవుతున్నారు. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బ తీయొద్దని సూచించింది. ఈ సందర్భంగా ఆ పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్‌పై సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. 'ఇది చాలా సున్నితమైన అంశం. ఈ సమయంలో భద్రతా బలగాల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీయొద్దు. దేశం పట్ల బాధ్యతాయుతమైన విధిని నిర్వహించండి. మేము దర్యాప్తు చేసే నిపుణులం కాదు. దేశంలో ప్రతి ఒక్కరు చేయి చేయి కలిపి నడవాల్సిన తరుణమిది' అంటూ పిటీషనర్‌పై అసహనం వ్యక్తం చేసింది. అదే సమయంలో సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సైతం పిటిషనర్‌ను హైకోర్టుకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వద్దని కోరారు. అనంతరం, సుప్రీంకోర్టు ఆదేశాలతో పిటిషనర్ తన పిటిషన్‌ను ఉపసంహరించుకున్నారు.

**దేశం పట్ల మీకు బాధ్యత లేదా?**

సుప్రీంకోర్టు జస్టిస్ సూర్యకాంత్,జస్టిస్ కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం పిటిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పిల్ దాఖలు చేసే ముందు బాధ్యతతో వ్యవహరించండి. మీకు దేశం పట్ల బాధ్యత ఉందా? అని ప్రశ్నించారు. అందుకు పిటిషనర్ మాట్లాడుతూ.. దేశంలో ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల భద్రతపై ఆందోళనతో ఈ పిల్ దాఖలు చేసినట్లు తెలిపారు. పహల్గాం దాడి తర్వాత కాశ్మీరీ విద్యార్థులపై దాడులు పెరిగే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

**కాశ్మీరీ విద్యార్థుల కోసం**

అదే సమయంలో విద్యార్థులకు అండగా జమ్మూ కశ్మీర్ ప్రభుత్వం తీసుకున్న చర్యల్ని ప్రస్తావించారు. పహల్గాం దాడి తర్వాత సీఎం ఒమర్ అబ్దుల్లా ఇతర రాష్ట్రాల్లో ఉన్న కాశ్మీరీ విద్యార్థుల రక్షణ దిశగా చర్యలు తీసుకున్నారని, జమ్మూ కశ్మీర్ మంత్రులను ఇతర రాష్ట్రాల మంత్రులతో సంప్రదింపులు జరపాలని ఆదేశించారనే విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఆ పిల్‌పై విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు విముఖత వ్యక్తం చేసింది. ఇది సరైన సమయం కాదు. ప్రతి పౌరుడు దేశానికి అండగా నిలుస్తున్న వేళలో ఇలాంటి పిల్‌లు దాఖలు చేయడం సరైన చర్య కాదు' అని కోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. ఖ

### ఎవరినీ వదిలిపెట్టం..




పహల్గాంలో దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా వార్నింగ్ ఇచ్చారు. దాడికి కారణమైన ఎవరినీ వదిలిపెట్టమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన పర్యాటకులకు కేంద్రమంత్రి నివాళులర్పించారు. దేశ రాజధాని ఢిల్లీలో బోడో సామాజికవేత్త ఉపేంద్రనాథ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో షా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1990 నుంచి కశ్మీర్‌లో ఉగ్రవాదాన్ని నడుపుతున్న వారిపై ప్రధాని మోదీ జీరో టాలరెన్స్ పాలసీని అవలంభించారన్నారు. ప్రభుత్వం వారిపై బలంగా పోరాడుతుందన్నారు. మన పౌరుల ప్రాణాలు బలిగొని ఉగ్రవాదులు యుద్ధంలో విజయం సాధించామనుకుంటే పొరపాటేనన్నారు. ఉగ్రవాదం నిర్మూలించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు. ఇది మోదీ సర్కార్ అనీ.. ఎవరినీ వదిలిపెట్టదని హెచ్చరించారు. ఈ దుశ్చర్యకు పాల్పడ్డ వారికి తప్పనిసరిగా శిక్ష పడుతుందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అది ఈశాన్య ప్రాంతమైనా.. వామపక్ష తీవ్రవాదం ఉన్న ప్రాంతం అయినా, కశ్మీర్‌పై ఉగ్రవాద నీడ అయినా ప్రభుత్వం అందరికీ బలమైన సమాధానం ఇస్తుందన్నారు. ఎవరినీ వదిలిపెట్టబోమని.. దేశంలోని ప్రతి అంగుళం నుంచి ఉగ్రవాదాన్ని నిర్మూలించాలని సంకల్పించినట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో 140 మంది భారతీయులే కాకుండా ప్రపంచం మొత్తం భారత్‌లో నిలుస్తుందన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ప్రపంచంలోని అన్ని దేశాలు ఐక్యంగా ఉన్నాయన్నారు. ఉపేంద్రనాథ్ విగ్రహం ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. బోడో సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా వారి భాష, సంస్కృతి, అభివృద్ధి కోసం పోరాడిన చిన్న తెగులకు ఈ విగ్రహం కీలకమైందన్నారు. బోడోఫా విగ్రహం బోడో సమాజంపై మాత్రమే కాకుండా అన్ని చిన్న తెగలపై కూడా గౌరవాన్ని పెంచుతుందన్నారు.

### బర్త్, డెత్ రికార్డులతో ఓటరు జాబితా అనుసంధానం!




ఓటర్ల జాబితాల ఖచ్చితత్వాన్ని మెరుగుపరచడం, ఓటింగ్ ప్రక్రియను మరింత సౌకర్యంతంగా మార్చేందుకు కేంద్ర ఎన్నికల సంఘం గురువారం కీలక నిర్ణయం తీసుకున్నది. జనన, మరణ రికార్డులతో ఓటర్ల జాబితా అనుసంధానించనున్నట్లు వెల్లడించింది. మరణాలకు సంబంధించిన డేటాను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి తీసుకోనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటరు జాబితాను ఖచ్చితత్వంతో అప్‌డేట్ చేసేందుకు వీలుంటుందని చెప్పింది. నమోదైన మరణాలకు సంబంధించిన సమాచారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు సకాలంలో అందే అవకాశం ఉందని.. చనిపోయిన వారి కుటుంబీకుల నుంచి విజ్ఞప్తి వచ్చేంతవరకు నిరీక్షించాల్సిన అవసరం లేకుండానే రిజిస్ట్రార్ జనరల్ నుంచి వచ్చిన సమాచారంతో వెంటనే బూత్ లెవల్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమాచారాన్ని ధ్రువీకరిస్తారని ఈసీ తెలిపింది. దాంతో చనిపోయిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి వేగంగా తొలగించేందుకు అవకాశం ఉంటుంది. ఎన్నికల నిబంధనలు-1960 ప్రకారం.. జనన, మరణాల నమోదు చట్టం-1969 ప్రకారం ఎన్నికల సంఘానికి ఈ సమాచారం తెలుసుకునేందుకు వీలుందని చెప్పింది. అలాగే, ఓటర్ల సీనియర్, స్టార్ నంబర్ స్లిప్‌లో ప్రముఖంగా కనిపించేలా ఓటర్ స్లిప్‌ని సవరించింది. ఆయా నంబర్ల ఫాంట్‌ని పెంచనున్నట్లు పేర్కొంది. దాంతో ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్లను తేలిగ్గా గుర్తించవచ్చని చెప్పింది. పోలింగ్ అధికారులు సైతం జాబితాలోని పేర్లను సులభంగా సరిచూసుకునే అవకాశం ఉంటుందని చెప్పింది. అదే సమయంలో బూత్ స్థాయి అధికారులకు కూడా ఫొటో ఐడీ కార్డులను జారీ చేయనున్నట్లు ఈసీ ప్రకటించింది. ఎన్నికల సంబంధిత విధులను నిర్వహిస్తున్న సమయంలో, ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలు బీఎల్ఓలను గుర్తించేందుకు ఐడీ కార్డులు ఉపయుక్తంగా ఉంటాయని చెప్పింది. అయితే, ఈ ఏడాది మార్చిలో జరిగిన ఈసీ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్న విషయం తెలిసిందే. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఎన్నికల కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి పాల్గొన్న సమావేశంలో ఎన్నికల కమిషన్ మూడు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ నిర్ణయాలు వచ్చే బిహార్ ఎన్నికలకు ముందు అమలులోకి తీసుకువచ్చేందుకు ఈసీ ఏర్పాట్లు చేస్తున్నది.

### అట్టారి-వాఘా బోర్డర్ పూర్తిగా మూసివేత




**న్యూఢిల్లీ:** భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న అట్టారి-వాఘా బోర్డర్‌ను గురువారం పూర్తిగా మూసివేశారు. గడిచిన వారం రోజులు బోర్డర్ రూట్లో జనం రెండు దేశాలకు ప్రయాణించారు. షార్ట్ టర్మ్ వీసాలున్న పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో కేంద్ర సర్కారు ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అట్టారి-వాఘా బోర్డర్ క్రాసింగ్ పాయింట్‌ను పూర్తిగా క్లోజ్ చేశారు. గురువారం రోజున ఒక్కరు కూడా వాఘా బోర్డర్ దాటినట్లు ఆనవాళ్లు లేవు. బుధవారం రోజున 125 మంది పాకిస్థానీలు ఇండియా దాటి వెళ్లారు. దీంతో గత ఏడు రోజుల్లో దేశం విడిచి వెళ్లిన పాకిస్తానీయుల సంఖ్య 811కు చేరుకున్నది. పాకిస్థాన్ వీసాలు ఉన్న 15 మంది భారతీయ పౌరులు కూడా పాకిస్థాన్‌లోకి ప్రవేశించారు. దీంతో ఆ సంఖ్య 23కు చేరుకున్నది. ఏప్రిల్ 22వ తేదీన పెహల్గామ్‌లో దాడి జరిగిన తర్వాత పాకిస్తానీయులు దేశం విడిచి వెళ్లాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇండియాను వీడి వెళ్లే సార్క్ వీసాదారులకు ఏప్రిల్ 26, మెడికల్ వీసాదారులకు ఏప్రిల్ 29 వరకు డెడ్‌లైన్ విధించారు. మరో ఇతర 12 కేటగిరీల వీసాలు కలిగి ఉన్న ప్రజలకు డెడ్‌లైన్‌ను ఏప్రిల్ 27 వరకు పెట్టారు.

## రైతులను పారిశ్రామికవేత్తలను చేస్తాం..

# పరిశ్రమలు పెట్టండి

-మొదటిపేజీ తరువాయి

తేలికగా పొందే వీలు కల్పించామన్నారు. నారంపేట ఎంఎస్ఎంఈ పార్కులో నేరుగా పరిశ్రమ ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. షెడ్లు, కరెంటు అందుబాటులో ఉంటాయని. కామన్, మార్కెటింగ్ సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. 34వేల ఎకరాల్లో అమరావతిని నిర్మించి అక్కడి వారిని కోటీశ్వరులని చేయాలనుకున్నామన్నారు. 29 వేల మంది రైతులు భూములిచ్చారని.. ఎక్కడా రైతుకి అన్యాయం జరగకుండా చూసిన పార్టీ టీడీపీ అని వెల్లడించారు. కొందరికి అభివృద్ధి జరగకూడదని... పుల్లలు పెడుతుంటారని మండిపడ్డారు.

### భవిష్యత్తు ఏఐ దే

నెల్లూరు జిల్లాలో తరతరాలుగా యానాదులు పేదరికంలో ఉన్నారన్నారు. ఏపీలో 175 ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేస్తామన్నారు. నారంపేట పార్కు వల్ల ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. 50 ఎంఎస్ఎంఈ పార్కులను ఇక్కడి నుంచే ప్రారంభించామని.. మండలానికో ఎంఎస్ఎంఈ పార్కు తీసుకురావాలన్నది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. పెద్ద సంఖ్యలో పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వంపై నమ్మకం ఉందని... భవిష్యత్తు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దే అని చెప్పుకొచ్చారు. వైజాగ్, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, అనంతరం కేంద్రంగా అయిదు రీజనల్ హబ్‌లు పెడుతున్నామన్నారు. పరిశ్రమలను విద్యాసంస్థలను అనుసంధానం చేయబోతున్నామన్నారు. యువత అందరికీ మంచి ఆలోచనలు ఉన్నాయన్నారు.



ఉద్యోగం పొందడం కాదని, ఉద్యోగాలిచ్చే స్థాయిలో ఉండాలని సూచించారు. ఐటీ వల్ల ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా మన తెలుగు బిడ్డలు ఉన్నారని... ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్త ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

### ఆ బాధ్యత ఆనం దే

పరిశ్రమలకు లోన్లు, అనుమతులు వంటివి సింగిల్ విండో ద్వారా త్వరగా ఇస్తామన్నారు. ప్లగ్ అండ్ ప్లే... ఎంఎస్ఎంఈలో అన్ని సిద్ధంగా ఉంటాయన్నారు. యంత్రాలు తెచ్చుకుంటే చాలన్నారు. ప్లడెడ్ ఫ్యాక్టరీ ప్రారంభించడం ఆనందదాయకంగా ఉందన్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలను సూచించారు. ఇక్కడ ఎంఎస్ఎంఈలో పరిశ్రమలు ఏర్పాటు చేయించే బాధ్యత ఆనం రామనారాయణరెడ్డిదే అని అన్నారు. రైతులను పారిశ్రామికవేత్తలని చేయాలని.. భూమి మీది అని.. మీరూ నానో పార్కులు తీసుకుని పరిశ్రమలు పెట్టాలని కోరారు. ఆడబిడ్డలు బాగా చదువుకున్నారని... మీరు కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని.. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

### ఇంకా పరిశ్రమలు వస్తాయ్

ప్రపంచంలో ఎక్కడకి వెళ్లినా కూడా నా రాజధాని అమరావతి అని చెప్పుకోవాలన్నారు. దగదర్తిలో త్వరలోనే ఎయిర్‌పోర్టు పనులు ప్రారంభించి, త్వరగా పూర్తి చేస్తామన్నారు. పోర్టులు, రైల్వే లైన్లు, నేషనల్ రోడ్లు, పరిశ్రమలు వస్తుంటే ఇంకేమి కావాలన్నారు. ఇప్పటికే చాలా పరిశ్రమలు వచ్చాయని... ఇంకా పరిశ్రమలు వస్తాయన్నారు. సోమశిల నీరు ఆత్మకూరుకి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిది అని స్పష్టం చేశారు. శ్రీశైలం నీటిని నెల్లూరుకు ఇచ్చిన తరువాతే తమిళనాడుకు వెళ్లాలని ఎన్టీఆర్ పట్టుబట్టారన్నారు. అందుకే సోమశిలకి నీరొస్తుందన్నారు. కండలేరు కూడా ఆయనే నిర్మించారని తెలిపారు. ఆత్మకూరులో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతందన్నారు. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు ఇస్తున్నామన్నారు. మొదట పించన్లు ఇచ్చిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. దివ్యాంగులపై అత్యంత ప్రేమ చూపిన పార్టీ టీడీపీ, ఎన్డీఏ అని చెప్పుకొచ్చారు. ఒక ప్రాంతంలో వంద మంది ఉంటే, బాగా పేదరికంలో ఉన్నవారి బాధ్యతను ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఇరవై మంది అన్నీ చూసుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# ఐదేళ్ల పాటు పోరాటం

**అమరావతి :** అమరావతి రాజధాని నిర్మాణానికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. మే 2న ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అక్కడ నుంచి పనులు వేగవంతం కానున్నాయి. గత అనుభవాల దృష్ట్యా అమరావతి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు సీఎం చంద్రబాబు. అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తింపు ఇవ్వాలని కేంద్రాన్ని కోరనున్నారు. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ప్రతిపాదనలు తయారుచేసి కేంద్రానికి నివేదించనున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని శాశ్వతం చేయాలని చూస్తున్నారు చంద్రబాబు. ఇదే విషయాన్ని చంద్రబాబు అమరావతి రైతులకు స్పష్టం చేశారు. ఎటువంటి అపోహలు వద్దని.. మీ భవిష్యత్తుకు నేను అండగా ఉంటాను అని.. అందుకు తగ్గట్టు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటానని చంద్రబాబు వారికి హామీ ఇచ్చారు. రాజధాని రైతులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వారి అనుమానాలను నివృత్తి చేశారు. 2014లో టిడిపి అధికారంలోకి వచ్చింది. అప్పట్లో అందరి ఆమోదంతో అమరావతి రాజధానిని ఎంపిక చేశారు నాటి సీఎం చంద్రబాబు. దాదాపు 33 వేల ఎకరాల భూమిని రైతులు స్వచ్ఛందంగా అమరావతి రాజధానికి ఇచ్చారు. 2017 లో ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రాజధాని నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అప్పటినుంచి పనులు ప్రారంభించింది టిడిపి సర్కార్. కానీ అప్పట్లో ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో నిధుల సమీకరణ, నిర్మాణాల విషయంలో ఇప్పటిలా సహకారం కేంద్రం నుంచి లభించలేదు. అదే సమయంలో రాజకీయంగా కూడా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలంగా ఉండేది. ప్రత్యేక హోదా అంశాన్ని తెరపైకి తెచ్చి చంద్రబాబును డిఫెన్స్ లో పెట్టింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అలా 2018లో కేంద్రాన్ని విభేదించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు చంద్రబాబు. 2019 ఎన్నికల్లో మూల్యం చెల్లించుకున్నారు. బిజెపిని విభేదించి ఓడిపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి రాజధాని పూర్తిగా



నిర్వీర్యం అయింది. జగన్ సర్కార్ మూడు రాజధానుల అంశాన్ని తెరపైకి తెచ్చింది. అప్పటినుంచి అమరావతి రైతులు పోరాట బాట పట్టారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయి. అమరావతి టు తిరుపతి, అమరావతి టు అరసవెల్లి పేరిట అమరావతి రైతులు యాత్ర చేపట్టారు. ఒకవైపు న్యాయపోరాటం చేస్తూనే మరోవైపు దేవుడి ప్రాపకం కోసం కూడా పరితపించారు. ఒక్క మాటలో చెప్పాలంటే అమరావతి పై రైతులు ఆశలు వదులుకున్నారు. అటు అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోడీ శంకుస్థాపన చేశారు. కానీ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు తెరపైకి తెచ్చి అమరావతిని నిర్వీర్యం చేశారు. కానీ పెద్దన్న పాత్ర పోషించాల్సిన కేంద్రం సైలెంట్ గా ఉండిపోయింది. రాజకీయ కారణాలతో కనీసం స్పందించలేదు. దీంతో అమరావతి రైతులు ఆశలు వదులుకున్నారు. అయితే కూటమి అధికారంలోకి రావడంతో అమరావతి రైతులు ఊపిరి పీల్చుకున్నారు. అందుకు తగ్గట్టుగానే కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని నిర్మాణం పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టింది. కేంద్రం సైతం గతం కంటే భిన్నంగా సాయం విషయంలో ఉదారంగా వ్యవహరిస్తోంది. కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో అమరావతిని శాశ్వత రాజధానిగా గుర్తించాలని టిడిపి ఒత్తిడి చేస్తోంది. ఈ మేరకు ఏపీ అసెంబ్లీలో ఒక తీర్మానం చేసి కేంద్రానికి నివేదించునున్నారు. పార్లమెంట్లో ప్రత్యేక చట్టం చేసి అమరావతిని పదిలం చేయాలని చంద్రబాబు మాస్టర్ ప్లాన్ వేశారు. అదే విషయాన్ని అమరావతి రైతులకు చెప్పడంతో వారు ఊపిరి పీల్చుకున్నారు. ఇంకోవైపు అదనపు భూముల సేకరణకు సంబంధించి కూడా ఎటువంటి అపోహలు వద్దని.. అన్ని తాను చూసుకుంటానని చంద్రబాబు చెప్పడం విశేషం.

# ఆ నేతలు ఇద్దరు ఆల్ హ్యాపీసేనా...

**విశాఖపట్టణం :** మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మధ్య రేగిన వివాదాన్ని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మలుపు తిప్పారు. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీ సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ కూటమి పార్టీలోని ఇద్దరు నేతలతో సమావేశమయ్యారు. వారిద్దరితో అసలేం మాట్లాడారో..? ఎలా సర్ది చెప్పారో కానీ, రెండు రోజుల క్రితం చిర్రుబుర్రులాడిన గంటా.. ఎమ్మెల్యే విష్ణుతో చేతులు కలిపారు. దీంతో ఆ ఇద్దరి మధ్య చెలరేగిన వివాదానికి ఫుల్ స్టాప్ పడినట్లేనని చర్చ జరుగుతోంది. ప్రజా ఫిర్యాదులపై ఏర్పడిన శాసనసభ కమిటీకి అధ్యక్షత వహిస్తున్న డిప్యూటీ స్పీకర్ రఘురామక్రిష్ణంరాజు తొలి సమావేశాన్ని విశాఖలో ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో రఘురామతోపాటు ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, విష్ణుకుమార్ రాజు, పల్లా శ్రీనివాసరావు, జగన్మోహన్, కొణతాల రామకృష్ణ సభ్యులుగా ఉన్నారు. అయితే రెండు రోజుల క్రితం విశాఖ నగరానికి చెందిన ఎమ్మెల్యేలు గంటా, విష్ణుకుమార్ రాజు మధ్య స్వల్ప వివాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ఇది జరిగిన రెండు రోజులకు డిప్యూటీ స్పీకర్ రఘురామ ఎంట్రీతో ఆ ఇద్దరి మధ్య గొడవకు శుభం కార్డు పడిందని అంతా చెబుతున్నారు. కూటమిలో ఉంటూ విపక్షంలా వ్యవహరించడం సరికాదన్న రీతిలో ఇద్దరూ ఇప్పుడు ఒక్కటైపోయారంట. పార్టీలు వేరైనా కూటమిలో కలిసికట్టుగా ఉంటూ విశాఖ అభివృద్ధి కోసం పాటుపడాలని ఇద్దరు సీనియర్ నేతలు కోరుకుంటున్నారని జిల్లా రాజకీయవర్గాల్లో చర్చ నడుస్తోంది. విశాఖ ఫిల్మ్ నగర్ భూముల లీజు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గంటాకు తెలియకుండా బీజేఎల్పీ నేత విష్ణుకుమార్ రాజు మిగిలిన ఎమ్మెల్యేలతో కలిసి కలెక్టర్ కు వినతి పత్రం పంపడం వివాదానికి దారితీసింది. ఈ అంశంపై విశాఖ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక సందర్భంగా కలుసుకున్న విష్ణు, గంటా.. ఫిల్మ్ నగర్ లీజుల విషయంపై బహిరంగంగా వాదులాడుకున్నారు. ఈ విషయంలో బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు క్షమాపణ చెప్పినా, గంటా తీవ్ర మనస్థాపంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. విశాఖ ఫిలింనగర్ క్లబ్ కు గత ప్రభుత్వం కేటాయించిన 5 ఎకరాల భూమికి సంబంధించి కలెక్టర్ ను కలిసి విష్ణుకుమార్ రాజు లేఖ ఇవ్వడంపై గంటా మండిపడ్డారట. తన సంతకం లేకుండా తన నియోజకవర్గానికి సంబంధించిన అంశంపై కలెక్టర్ కు లేఖ ఎలా ఇస్తారంటూ విష్ణుపై గంటా ఆగ్రహం వ్యక్తం చేశారట. దీనిపై విష్ణుకుమార్ రాజు స్పందిస్తూ? ఫిల్మ్ క్లబ్ కు కేటాయించిన భూమి అలాట్ మెంట్ లెటర్లో 33 ఏళ్లు అనేది మిస్సయ్యిందని? దీనిపై కరెక్షన్ చేయడానికే కలెక్టర్ ని కలిసి లేఖ ఇచ్చినట్లు వివరణ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే సంతకం తీసుకుని కలెక్టర్ కి ఇవ్వాలని..అలా జరక్కపోవడంతో గంటాకు విష్ణు సారీ కూడా చెప్పారట. దీంతో ఇద్దరి మధ్య తలెత్తిన విబేధాలు, రఘురామ ఎంట్రీతో సద్దుమణిగినట్టేనని అంటున్నారు. విష్ణు వర్సెస్ గంటా మధ్య గొడవలు ఇప్పటివి కావని..ఎప్పటినుంచో ఇద్దరి మధ్య పచ్చిగడ్డి వేస్తే భగ్గుమంటోందన్న చర్చ విశాఖ జిల్లా రాజకీయాల్లో నడుస్తోంది. ఎందుకంటే విశాఖ ఉత్తర నియోజకవర్గానికి విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యే. దాన్ని ఆయన కంచుకోటగా మార్చుకున్నారు. 2014లో అదే నియోజకవర్గం నుంచి టీడీపీ-బీజేపీ అభ్యర్థిగా రాజు గెలుపొందారు. ఆనాటి నుంచి నియోజకవర్గంలో ఆయనకు మంచి సంబంధాలే ఉన్నాయట. 2019లో అదే నియోజకవర్గం నుంచి బీజేపీ అభ్యర్థిగా విష్ణుకుమార్ రాజు, టీడీపీ నుంచి గంటా, వైసీపీ నుంచి కేకేరాజు పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో గంటా విజయం సాధించారు. ఆ తర్వాత గంటా, రాజుకు మధ్య మాటలయుద్ధం తారస్థాయిలో ఉండేదట.

## అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఏర్పాట్లు పూర్తి

**అమరావతి:** రాజధాని అమరావతి పునఃప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఏపీ మంత్రులు తెలిపారు. ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం మంత్రులు మాట్లాడారు. రాజధాని కోసం అమరావతి ప్రాంత రైతులు చేసిన త్యాగం మరువలేనిదని మంత్రి నారాయణ అన్నారు. రాజధాని పునఃప్రారంభోత్సవానికి సీఎం చంద్రబాబు వారిని స్వయంగా ఆహ్వానించారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం 3.20 గంటలకు ప్రధాని మోదీ అమరావతికి చేరుకుంటారని ఆయన తెలిపారు.

అమరావతి పునఃప్రారంభోత్సవం కోసం సభా ప్రాంగణం పూర్తయిందని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. పార్కింగ్‌కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. రాజధాని కార్యక్రమం మనది అనే భావన అందరికీ వచ్చిందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. సభకు వచ్చేవారికి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశామని చెప్పారు. అధికారులతో కలిసి సమన్వయంతో ముందుకెళ్తున్నామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

## సింహాచలం ఘటన.. ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం



-మొదటిపేజీ తరువాయి

బాధాకరం. జరిగిన ప్రమాదానికి ప్రభుత్వం నిర్లక్ష్యం. ప్రచార పిచ్చి ప్రమాదానికి కారణం అయింది. వీఐపీలకు దర్శనం కల్పించడం మీద ఉన్న శ్రద్ధ భక్తులకు సౌకర్యం కల్పించడంపై లేదు. ప్రమాదంలో భార్యాభర్తలు ఇద్దరు చనిపోవడం చాలా బాధాకరం. మంత్రులు చందనోత్సవాన్ని చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా జరుపుతామన్నారు. సింహాచలంపై ఏడుగురు గురు భక్తులు చనిపోయిన సంఘటన ఎన్నడు జరగలేదు. మరణాలపై చంద్రబాబు చాలా తేలికగా మాట్లాడుతున్నారు. మరణాలపై ఆయనకు చీమ కుట్టినట్లు కూడా లేదు. మరణాలపై ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాల్సిన అంశం. సింహాచలం ప్రమాద ఘటనపై ప్రభుత్వ అధికారులతో విచారణ జరిపితే ఏమి లాభం?. ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణ ఎందుకు వేయలేదు. జ్యుడీషియల్ కమిటీతో విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వస్తాయి. అందుకే వైఎస్సార్‌సీపీ తరఫున మేం డిమాండ్ చేస్తున్నాం. కమిటీ ముందు కాంట్రాక్టర్ నిజాలు చెప్పాడు. నాలుగు రోజుల్లో గోడ కట్టామని చెప్పారాయన. ఆ గోడకు డిజైన్, టెండర్ లేవు. కాంట్రాక్టర్ పై ఒత్తిడి చేసిన వాళ్ళు ఎవరో తెలియాలి. దేవాలయాలు భక్తులు అంటే చాలా నిర్లక్ష్యం కనిపిస్తుంది. చంద్రబాబు ఎప్పుడూ అధికారంలో ఉన్న ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయి. కొండపై 7 మంది చనిపోతే కనీసం శుద్ధి చేయాలనే ఆలోచన ఉండాలి కదా. మరణాలు తరువాత సంప్రోక్షణ చేయడం మన సంప్రదాయం. ప్రమాద ఘటనపై పరామర్శకు సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు రాలేదు?. జనసేన కార్యకర్త అయితేనే పవన్ పరామర్శ చేస్తారా?. మిగతా వారిని పరామర్శించరా?. ప్రభుత్వంలో ఉండి మీరు చేయాల్సిన పనిని వైఎస్ జగన్ చేస్తున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. చనిపోయిన వారి కుటుంబాలకు పార్టీ తరుపున 2 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తున్నాం అని బొత్స అన్నారు.

## ఉపాధి హామీ పథకం దేశానికి ఒక వరం

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. “పల్లె పండుగలో భాగంగా ఇప్పటికి రూ.377.37 కోట్లతో 21,564 గోకులాలు పూర్తి చేశాం. దీని వల్ల ప్రతి రైతుకు నెలకు రూ.4,200 అదనపు ఆదాయం వస్తోంది. రక్తం ధారపోసి పనిచేసేవారు లేకపోతే ఏ నిర్మాణం జరగదు. ఉపాధి కూలీలను ఉపాధి శ్రామికులుగా పిలుద్దాం. మిగతా వృత్తుల్లో ఉన్నవారిలాగే ఉపాధి శ్రామికులు కూడా గొప్పవారే. వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాల్జేశారు. మద్య నిషేధమంటూ వచ్చి గత ప్రభుత్వం వ్యాపారం చేసింది. మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.3,200 కోట్లు కొల్లగొట్టారు. వైకాపా ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన పరిస్థితుల్లో పంచాయతీరాజ్ నిధులు రాష్ట్రానికి ప్రాణవాయువు అయ్యాయి” అని పవన్ కల్యాణ్ వివరించారు. రాష్ట్రంలో ఉపాధి హామీ శ్రామికులకు ప్రధానమంత్రి జీవిత బీమా కల్పించినట్లు పవన్‌కల్యాణ్ తెలిపారు. వారు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2 లక్షల జీవిత బీమా లభిస్తుందన్నారు. పని ప్రదేశంలో ప్రమాదం జరిగితే వచ్చే పరిహారాన్ని రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఈ మేరకు పవన్ సమక్షంలో ఎస్‌బీఐతో పంచాయతీరాజ్ అధికారులు ఒప్పందం కుదుర్చుకున్నారు.

## ప్రధాని పర్యటనపై కోటి ఆశలు

**విజయవాడ :** అమరావతి రాజధాని పునర్నిర్మాణానికి సంబంధించి కీలక ఘట్టం ప్రారంభం కానుంది. మే 2న ప్రధాని మోదీ శంకుస్థాపన చేయనున్నారు. అయితే అమరావతి రాజధానికి సంబంధించి ప్రధాని మోదీ వరాలు ప్రకటిస్తారని భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల అమరావతి రాజధాని నిర్మాణానికి కేంద్రం నుంచి సరైన సాయం అందుతూ వస్తోంది. బడ్జెట్లో నిధుల కేటాయింపు తో పాటు కీలక ప్రాజెక్టులను సైతం కేంద్రం మంజూరు చేసింది. అయితే ఇప్పుడు నేరుగా మోదీ అమరావతిలో అడుగుపెడుతుండడంతో.. భారీ వరాలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అయితే ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నుంచి ప్రధానికి వినత్తులు అందినట్లు సమాచారం. ప్రధాని అమరావతి వేదికగా కీలక ప్రకటన చేస్తారని అంచనాలు కూడా ఉన్నాయి. అయితే గత అనుభవాల దృష్ట్యా.. అమరావతికి నిధులు ఇస్తారా? లేకుంటే వేరే రూపంలో సాయం ప్రకటిస్తారా? అన్నది తెలియాల్సి ఉంది. 2017లో అమరావతి రాజధాని నిర్మాణానికి శ్రీకారం చుట్టారు ప్రధాని నరేంద్ర మోడీ ఆ సమయంలో తెలంగాణ సీఎం కేసీఆర్ సైతం హాజరయ్యారు. అప్పట్లో అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రధాని మోదీ భారీ వరాలు ప్రకటిస్తారని అంతా భావించారు. నిధులు ప్రకటిస్తారని కూడా అంచనా వేశారు. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. పవిత్ర నదుల నుంచి తెచ్చిన నీరు, మట్టితో సరిపెట్టారు. అటు తరువాత విపక్షాల నుంచి సటైర్స్ వినిపించాయి. విపక్ష నేతలు ప్రధాని తీరును తప్పుపట్టారు. 2018లో ఎన్డీఏ నుంచి చంద్రబాబు బయటకు వచ్చిన సమయంలో సైతం దీనిపై మాట్లాడారు. మరోసారి అటువంటి పరిస్థితి ఉండదని.. అమరావతి రాజధాని పునర్నిర్మాణ సమయంలో కేంద్రం ప్రత్యేక నిధులు ప్రకటిస్తుందని ఎక్కువమంది ఆశాభావంతో ఉన్నారు. మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణ శంకుస్థాపనకు సమయం ఆసన్నమవుతోంది. ప్రధాని పర్యటన కోసం ఏపీ ప్రభుత్వం భారీ స్థాయిలో ఏర్పాట్లు చేస్తోంది. స్వాగత ఏర్పాట్ల నుంచి బహిరంగ సభ కోసం ప్రత్యేకంగా నిర్ణయాలు తీసుకుంటుంది. లక్షలాదిమందితో సభ ఏర్పాటుకు కసరత్తు కొనసాగుతోంది. ఇదే సమయంలో ప్రధాని అమరావతి కేంద్రంగా చేసే ప్రసంగం పై ఆసక్తి నెలకొంది. తప్పకుండా వరాలు ప్రకటిస్తారన్న నమ్మకం ఏపీ ప్రజల్లో ఉంది. అయితే అమరావతికి ప్రధాని నరేంద్ర మోడీ రావడం ఇది రెండోసారి. అయితే రెండోసారి శంకుస్థాపనకు ప్రధాని రావడం ఏపీ బీజేపీ( నేతల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే సీఎం చంద్రబాబు ప్రత్యేక విన్నపం మేరకు మోడీ ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. అయితే ప్రధాని వస్తున్నందున పలు కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవం చేసేలా కార్యచరణ సిద్ధం చేస్తున్నారు. ఏపీకి అమరావతి రాజధానిగా ప్రతిష్టాత్మక ప్రాజెక్టుగా మారడంతో.. ఇతోధి కంగా సాయం చేయాలని ప్రధాని మోడీకి ఎప్పటికీ చంద్రబాబు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రధాని మోదీ సైతం అమరావతి కోసం భారీ వరం ప్రకటించే అవకాశం ఉందనే చర్చ ప్రభుత్వ వర్గాల్లో సాగుతోంది.

## సంపాదకీయం

# కులగణనతో బీజేపీ ఫ్యూచర్ ప్లాన్

బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుల ఆధారిత జనాభా గణనను ఆమోదించడం ద్వారా పెద్ద ట్రంప్ కార్డును వాడింది. కాంగ్రెస్ పార్టీ, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కుల గణనను నిరంతరం డిమాండ్ చేస్తూనే ఉన్నారు. దేశంలో కులగణన చేపట్టాలని బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన పొలిటికల్ అఫైర్స్ కేబినెట్ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించిన సమాచారం ఇస్తూ, తదుపరి జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.ఈ కేబినెట్ కమిటీలో మోదీతో పాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా, రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ ఉన్నారు.కాంగ్రెస్ ఎప్పుడూ కులగణనను వ్యతిరేకిస్తుందని వైష్ణవ్ అన్నారు. 2010లో అప్పటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ కులగణన హామీ ఇచ్చారని, కానీ ఆ తర్వాత జరిగిందేమీ లేదని ఆయన అన్నారు.అదే సమయంలో బిహార్ రాజకీయాల్లో కాంగ్రెస్ మిత్రపక్షమైన ఆర్జేడీ నాయకుడు తేజస్వి యాదవ్ కూడా కుల గణనను డిమాండ్ చేస్తున్నారు. కానీ, మోదీ ప్రభుత్వం కుల గణనను ప్రకటించడం ద్వారా కాంగ్రెస్, ఖీఏఆ నుండి ఈ అంశాన్ని లాక్కున్నట్లు అయింది. ఇప్పుడు ప్రతిపక్ష పార్టీలు కుల గణనకు సంబంధించి తమ వ్యూహాన్ని పునఃపరిశీలించవలసి ఉంటుంది.గత కొన్ని సంవత్సరాలుగా, రాహుల్ గాంధీ, ప్రతిపక్ష పార్టీలు కుల గణన డిమాండ్ కోసం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తున్నాయి. రాహుల్ గాంధీ తన ప్రసంగాలలో, ప్రచారాలలో చాలాసార్లు తన ప్రభుత్వం ఏర్పడితే కుల గణన నిర్వహిస్తామని, రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తి వేస్తామని చెప్పారు. కానీ ఇప్పుడు మోదీ ప్రభుత్వం కులగణన చేస్తామని ప్రకటించడంతో ప్రతిపక్షాల వ్యూహాన్ని దెబ్బ కొట్టినట్లు అయింది. ఈ నిర్ణయం బీజేపీకి బీహార్ ఎన్నికలకు ముందు రాజకీయంగా చాలా కీలకంగా మారనుంది. దీని కారణంగా, ఒక ప్రధాన ఎన్నికల అంశం కాంగ్రెస్, ప్రతిపక్షాల చేతుల్లోంచి జారిపోయినట్లే.బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రధాని మోదీ కాంగ్రెస్‌ను ఇరకాటంలో పెట్టే ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇప్పటివరకు కుల గణనను వ్యతిరేకించాయని బీజేపీ ఆరోపిస్తోంది. స్వాతంత్ర్యం తర్వాత జరిగిన అన్ని జనాభా లెక్కల్లో కులాలను లెక్కించలేదని అన్నారు. కులాల సరైన జనాభా గణన నిర్వహించాలనే ఉద్దేశ్యాన్ని కాంగ్రెస్ ఎప్పుడూ చూపించలేదని, 2010లో అప్పటి ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ లోక్‌సభలో కుల గణనను కేబినెట్‌లో పరిశీలిస్తామని చెప్పారని, అయితే దీని తర్వాత ఒక కేబినెట్ గ్రూప్ మాత్రమే ఏర్పడిందని, ఆ కమిటీ సిఫార్సులు ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కుల డేటాను సేకరించడానికి బదులుగా సామాజిక-ఆర్థిక సర్వే మాత్రమే నిర్వహించిందని బీజేపీ ఆరోపించింది. కుల గణనను కాంగ్రెస్ రాజకీయ ఆయుధంగా మాత్రమే ఉపయోగిస్తున్నాయని బీజేపీ చెబుతోంది.కుల గణనలో దేశ పౌరుల కులం ఆధారంగా డేటాను సేకరిస్తారు. దీని వలన ఏ కులం, ఏ వర్గాల జనాభా ఇంకా సామాజిక ప్రయోజనాలను పొందలేదో తెలుస్తుంది. ఈ జనాభా గణనను మొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది. అయితే ఇప్పటివరకు సామాజిక-ఆర్థిక జనాభా గణన మాత్రమే నిర్వహించారు.కేబినెట్ నిర్ణయాన్ని లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్వాగతించారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో పోస్ట్ చేసింది."మేం కొంతకాలంగా కులగణన గురించి చెబుతూనే ఉన్నాం. మోదీ ప్రభుత్వం గతంలో దీనిని వ్యతిరేకించింది, ఏవేవో కారణాలు చూపింది. ఇప్పుడు, వాళ్లు అకస్మాత్తుగా ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నారు.ఈ నిర్ణయాన్ని మేం స్వాగతిస్తున్నాం. కానీ, దీని అమలుకి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను డిమాండ్ చేస్తున్నాం" అని అందులో రాశారు.కులగణనకు తెలంగాణ రాష్ట్రం ఒక నమూనాగా నిలుస్తుందని రాహుల్ గాంధీ అన్నారు.ఈసారి జరగనున్న జనగణన సందర్భంగా కులగణన కూడా చేపట్టాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర కేబినెట్ చారిత్రక నిర్ణయం తీసుకుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు."జనగణనతో పాటే కులగణన చేపట్టడం మరింత పారదర్శకతను తీసుకొస్తుంది. రాజకీయ అవకతవకలకు అవకాశం లేకుండా చేస్తుంది" అని ఆయన ఎక్స్‌లో రాశారు.కులగణన నిర్ణయంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్‌లో స్పందించారు."నేడు, తెలంగాణ ఏం చేస్తుందో, దేశం దానిని రేపు అనుసరిస్తుందని నిరూపించాం" అని ఆయన రాశారు."రాహుల్ గాంధీ దిశానిర్దేశంలో, భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశవ్యాప్తంగా కులగణన నిర్వహించాలని డిమాండ్ చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. దానికి అనుగుణంగానే రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, కులగణన సర్వే నిర్వహించాం. రాష్ట్ర జనాభాలో 56.32 శాతం మంది వెనకబడిన కులాలకు చెందిన వారని తేలింది.తెలంగాణ శాసనసభలో సమర్పించిన నివేదిక ఆధారంగా విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని తీర్మానించి, ప్రతిపాదనలు కూడా చేశాం."అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9న జరిగిన ఏఐసీసీ సమావేశంలో చేసిన తీర్మానం కాపీని జైరాం రమేశ్ పోస్ట్ చేస్తూ, "అహ్మదాబాద్‌లో ఏప్రిల్ 9 నాటి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంపై తీర్మానం చేసి, ఆమోదించింది. అసలు జరగకపోవడం కంటే, ఆలస్యంగానైనా జరగడం మంచిదే" అని ఆయన రాశారు.

# పదునైన వ్యూహంతో...

ప్రతీకారం దిశగా ఒక్కో అడుగే పడుతోంది. పహల్గాం సమీపంలో వారం రోజుల క్రితం 26 మంది పర్యాటకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదుల వేటకు రంగం సిద్ధమవుతోంది. దాడి ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా జరగాలో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛను త్రివిధ దళాధిపతులకు ఇస్తూ ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ మంగళవారం తీసుకున్న నిర్ణయం అసాధారణమైనది. దాంతోపాటు జాతీయ భద్రతా సలహా బోర్డు(ఎన్ఎస్ఏబీ)ను బుధవారం పునర్వ్యవస్థీకరించటం కూడా కీలక పరిణామం. 'రా' మాజీ చీఫ్ అలోక్ జోషి సారథ్యంలో ఏర్పాటైన ఈ బోర్డు జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్‌కు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందజేస్తుందంటు న్నారు. పదునైన వ్యూహం, పక్కా ప్రణాళిక, మెరికల్లాంటి దళాలను కీలక ప్రాంతాల్లో మోహరించటం వగైరాలన్నీ ఇలాంటి సమయాల్లో అత్యంత అవసరం. ఇప్పటికే పహల్గాం మారణకాండను తక్కువ చేసి చూపటానికి పాకిస్తాన్ చేయాల్సిందంతా చేస్తోంది. దాదాపు 45 యేళ్లుగా దాని వ్యూహం ఇదే. ఒకపక్క ఎల్ఓసీలో వరసగా కాల్పుల విరమణను ఉల్లంఘిస్తూ, సరిహద్దుల్లో నిఘా రాడార్లు, యుద్ధ సామగ్రి తరలిస్తూ మరోపక్క అమెరికా తదితర దేశాలముందు తన అమాయ కత్వాన్ని చాటుకోవటానికి ప్రయత్నిస్తోంది. మారణకాండ గురించి 'నమ్మదగ్గ సమాచారం' ఇస్తే చర్యలు తీసుకుంటామని చెప్పటం ఇప్పటి షెహబాజ్ సర్కార్‌కి మాత్రమే కాదు... కుట్రపూరితంగానో, ఎన్నికల మాటున సైన్యం ప్రాపకంతోనో అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్న పాక్ అధినేతలందరికీ అలవాటైన విద్య. దీనికి ఎక్కడో అక్కడ అడ్డుకట్ట పడటం తప్పనిసరి. అందుకే ప్రభుత్వ తాజా నిర్ణయం అన్నివిధాలా ఆహ్వానించదగ్గది. మన సహనాన్ని చేతగానితనంగా, మన సుహృద్భావాన్ని అశక్తతగా భావించటం పాకిస్తాన్‌కు అలవాటైంది. మొన్న జరిగిన మారణకాండ అనంతరం దేశవ్యాప్తంగా ప్రజలందరూ ప్రతీకారేచ్ఛతో రగులుతున్నారు. కేవలం దాన్ని సంతృప్తిపరచటమే అంతిమ లక్ష్యం కారాదు. తాజా దాడిలో పాకి స్తాన్ సైన్యంలో పారా కమాండోగా పనిచేసిన హాషీం మూసా అనే ఉగ్రవాది పాల్గొన టాన్నిబట్టి చూస్తే ఐఎస్ఐ పాత్రవుందని అర్థమవుతోం ది. ఇలాంటివి నివారించాలంటే సరిహద్దుల్లో పటిష్టమైన నిఘా వుండాలి. దాంతోపాటు వేర్వేరు సమయాల్లో జరిగిన దాడుల స్వభావాన్ని అధ్యయనం చేయాలి. నిరుడు అక్టోబర్‌లో మధ్య




కశ్మీర్‌లో ఏడుగురు కార్మికులను పొట్టనబెట్టుకున్నది మొదలు మొన్నటి పహల్గాం మారణకాండ వరకూ జరిగిన నాలుగు ఉదంతాల్లో కీలకపాత్ర పోషించింది మూసాయే అంటున్నారు. అదే నిజమైతే మన నిఘా వ్యవస్థ సక్రమంగా లేదని భావించాలి. మొన్న విపక్షాలతో జరిగిన సమావేశంలో కూడా కేంద్ర ప్రభుత్వం నిఘా వైఫల్యం ఉన్నదని అంగీకరించింది. కనుక పాకిస్తాన్ ప్రాపకంతో చెలరేగుతున్న ఉగ్రవాదులను గురిచూసి కొట్టటానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్టే మన నిఘా వ్యవస్థను కూడా మరింత పటిష్టం చేయాలి. అన్నిటికన్నా మన నేతలు మాటలూ, చేతలూ అదుపులో పెట్టుకోవటం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యవసరం. రెండు పక్షాలు పరస్పరం తలపడుతున్నప్పుడు ఎవరి బలం ఎక్కువన్న దాన్నిబట్టి ఫలితం ఆధారపడి వుండదు. ఎవరు కలిసికట్టుగా ఉన్నారో, ఎవరు మెరుగైన వ్యూహం పన్ను తున్నారో, ఎవరి ఎత్తుగడలు సరైనవో వారినే విజయం వరిస్తుంది. జరిగిన భద్రతాలోపాలకు బాధ్యులెవరో నిర్ణయించాలని అనటం, వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరటం వరకూ ఎవరికీ అభ్యంతరం ఉండదు. నిర్మాణాత్మకమైన విమర్శలూ ఆహ్వానించదగ్గవే. కానీ ప్రధాని చిత్రాన్ని ఒక పార్టీ తప్పుడుగా చిత్రిస్తే, మరొకరు దానికి జవాబుగా విపక్షనేత వెన్నుపోటుకు సిద్ధంగా వున్నట్టు మరో చిత్రాన్ని సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కాంగ్రెస్ నేతల్ని పాకిస్తాన్ పొమ్మంటూ ఉచిత సలహా ఇచ్చారు. 26 మంది అమాయకుల ఉసురు తీసిన ఉగ్రవాదులను ఏరిపారేయటానికి ఏం చేయాలన్న అంశంలో మన భద్రతా వ్యవస్థ తలమునకలై వుంది. ఈ పరిస్థితుల్లో ఐక్యతను చాటి ఆదర్శంగా వుండాల్సిన నాయకులు దిగజారుడు పోస్టులతో అధ్వాన్నంగా ప్రవర్తిస్తున్నారు. ఇదంతా దేశభక్తి అనే భ్రమలో వీరు కాలక్షేపం చేస్తున్నారు. వీరిని చూసి అనుచరగణాలు మరింత రెచ్చిపోతున్నాయి. మతం పేరిట, ప్రాంతం పేరిట విద్వేషాలు రెచ్చగొడుతున్నాయి. ఫలితంగా వేర్వేరు ప్రాంతాల్లోని కశ్మీరీ చిరువ్యాపారుల పైనా, విద్యార్థుల పైనా దాడులు జరుగుతున్నాయి. ఇదంతా మనపై మనమే యుద్ధం చేసుకోవటం. శత్రువుపై సమష్టిగా పోరాడాల్సిన సమయంలో బాధ్యత మరిచి అంతర్గత కలహాలకు దారితీసేలా ప్రవర్తించటం, పైస్థాయి నేతల ప్రాపకానికి వెంపర్లాడటం అత్యంత హీనం. పాపం. సక్రమంగా మాట్లాడటంరాని నేతలు కొన్నాళ్లయినా నోరుమూసుకోవటం ఉత్తమం.

# నీళ్ల నిలుపుదల ఎంత సాధ్యం?

కశ్మీర్‌లోని పహెల్గాంలో పాకిస్థాన్ ప్రేరేపిత మత ఉగ్రవాదులు 27 మంది అమాయక పర్యాటకులను కాల్చి చంపడంపై మన దేశం తీవ్రంగా స్పందించింది. మత ఉగ్రవాదులు జరిపిన దారుణ మారణహోమంపై దేశమంతా ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. అరువై ఏండ్ల కిందట కుదుర్చుకున్న సింధు నదీజలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపి వేయాలని నరేంద్ర మోదీ నాయ క త్వంలోని భారత ప్రభుత్వం నిర్ణయించడం పాక్‌లో కలకలం రేపిం ది. ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో 1960వ దశకం ఆరంభంలో సింధు నదీజలాల పంపిణీ ఒప్పందం కుదరింది. ఈ ఒప్పందం ప్రకారం పశ్చిమ వాహినులైన సింధు, జీలం, చీనాబ్ నదుల జలాలను పాకిస్థాన్‌కు, తూర్పు దిశగా ప్రవహించే రావి, బియాస్, సట్లెజ్ నదీజలాలను భారత్‌కు ప్రత్యేకించారు.

గత అరువై ఏండ్ల కాలంలో భారత్, పాకిస్థాన్ మధ్య 1965, 1971 కార్గిల్ వంటి ఎన్నో యుద్ధాలు జరిగినా, ముంబై తాజ్ హొటల్‌పై ఉగ్రవాదులు దారుణ మారణహోమం జరిపి ఎందరో అమాయకులను కాల్చి చంపినా, పాక్ గూఢచారి సంస్థలతో లష్కరే తోయిబా వంటి మతోన్మాద ఉగ్రవాదులు తెగబడి ఎన్నో హిం సా త్మక విధ్వంసక దాడులు జరిపినా, సింధు జలాల ఒప్పందం చెక్కు చెదరలేదు. అయితే పాక్ ప్రేరణతో పహెల్గాంలో ఉగ్రవాదులు జరి పిన మారణకాండ తో దేశమంతా ఆగ్రహావేశాలు పెల్లుబుకు తున్నా యి. అందుకే ఉగ్రవాద హింసాకాండపై దృఢమైన వైఖరిని భారత ప్రభుత్వం వ్యక్తం చేసింది. కొత్త ఢిల్లీలోని పాక్ రాయబార కార్యాల య సిబ్బందిని సగానికి సగం తగ్గించింది. సైనిక సల హాదారులను, భారత్‌లో ఉన్న పాక్ పౌరులను వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదే శించింది. సరిహద్దుల్లో భారత సైన్యాన్ని సర్వ సన్నద్ధంగా ఉంచింది. దేశంలోని కీలక ప్రాంతాల్లో నిఘా పెంచింది. సింధు పరీవాహక ప్రాంతం నుంచి లభించే జలాలు పాక్ 'జీవ నాడి' వంటివి. అందుకే తీవ్రవాదం పెరిగిపోతున్న పాక్‌ను కట్టడి చేసేందుకు పాక్ ఆర్థిక మూలాలను దెబ్బతీసే వ్యూహాన్ని అమలు చేసి గుణపాఠం నేర్పాలని ప్రయత్నిస్తున్నది. పాకిస్థాన్ నీటి అవసరాల్లో 76 శాతం సింధు, బియాస్, సట్లెజ్ జలాల ద్వారానే తీరుతున్నాయి. 80 శాతం భూములకు ఈ నదులు జీవ జలాలను అందిస్తున్నాయి. పాక్‌లో 90 శాతం ఆహారోత్పత్తి సింధు నదీజలాల ద్వారానే జరుగుతున్నది. కేవలం 244 మి.మీ. వార్షిక వర్షపాతం గల పాకిస్థాన్‌కు సింధు నదీజలాల ద్వారానే తాగునీరు లభిస్తున్నది. పాకిస్థాన్‌లో దాదాపు 40 శాతం శ్రామికులకు ఈ నదీజలాల ద్వారానే ఉపాధి లభిస్తున్నది. పాక్ జాతీయోత్పత్తి జీడీపీలో 24 శాతం సింధు నదీజలాల ఆధారంగా జరిగే ఉత్పత్తి ద్వారానే వస్తున్నది.



టర్బేలా, మంగళ వంటి భారీ జలాశయాలు సింధు జలాల ద్వారా నిండుతున్నాయి. సింధు నది కాలువల వ్యవస్థ పాక్‌కు అత్యంత కీలకం. నీటి కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటం అధిక నీరు అవసరమయ్యే వరి, గోధుమ వంటి ఆహార పంటలు, పత్తి వంటి వాణిజ్య పంటల సాగువల్ల తరచూ నీటి కొరత ఏర్పడుతున్నది. తీవ్ర నీటి కొరత గల దేశాల్లో పాక్‌ది మూడవ స్థానం అని ఆ సర్వేలో తేలింది. వాతావరణ మార్పుల వల్ల హిమ ఖండాలు కరిగి తొలుత నీటి లభ్యత పెరిగినా తదుపరి కొరత తప్పదు. ఈ పరిస్థితుల్లో సింధు నదీజలాల ఒప్పందాన్ని నిలిపివేయడం వల్ల పాక్‌కు 70 శాతం నీటి సరఫరా తగ్గి తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతా యని నిపుణుల అంచనా. పంజాబ్, సింధు వంటి సస్య శ్యామల రాష్ట్రాలు మరు భూములుగా మారవచ్చు. సింధు నదీ పంట కాలువలకు నీటి సరఫరా నిలిచిపోతే పాక్‌లో ఆహారోత్పత్తి పడిపోయి ధరలు, దారిద్ర్యం పెరిగి ఆకలితో అలమటించే దుస్థితి ఏర్పడవచ్చు. పాక్ జనాభాలో 80 శాతం గ్రామీణ ప్రజలు. వారి జీవనోపాధి వ్యవసాయమే. సింధు జలాలు నిలిపివేస్తే వారు ఉపాధి కోసం లాహెూర్, కరాచి, పెషావర్, రావల్పిండి వంటి పట్టణాలకు వలస పోవలసి ఉంటుంది. ఇప్పటికే నీరు, విద్యుత్తు, రహదారులు ఇలా కొరతతో సతమతమవుతున్న ఆ నగరాల ప్రజావసరాలు మరింత దుర్భరంగా మారవచ్చు. సింధు నదీజలాల ద్వారా జరిగే 30 శాతం జలవిద్యుత్తు ఉత్పత్తి బాగా పడిపోయి పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు మూసివేస్తే నిరుద్యోగం మరింత పెరిగే అవకాశమున్నది. ఒక్కసారిగా సింధు జలాలను ఆపివేస్తే ఆ నీటి నిల్వకు అనువైన జలాశయాలు భారత్‌లో లేవు. వానకాలంలో అదనంగా వచ్చే నీటిని నిల్వ చేయడం కష్టం. పడమటి దిశగా వెళ్లే జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లించాలంటే ఇంజినీరింగ్ నైపుణ్యాలే గాక సమయం అవసరం. భాక్రానంగల్ తదితర డ్యాంలు తూర్పు దిశగా పారే నీటి నిల్వకే సరిపోతాయి. పల్లపు ప్రాంతాలు ముఖ్యంగా కశ్మీర్‌లో ఎక్కువ భాగం ముంపునకు గురవుతాయి. పాక్‌లో కూడా అత్యవసర పరిస్థితి రావచ్చు.

రక్తపుటేరులు, నీరు ఏకకాలంలో ప్రవహించే వీల్లేదని ప్రధాని మోదీ పాక్ నేతలకు గట్టి హెచ్చరిక చేసినా ఫలితం లేకపోయింది. అందుకే సింధు జలాల నిలుపుదల ముందుకు తెచ్చారు. ఉగ్రవాదాన్ని నిరోధిం చకపోతే సింధు జలాలను ఇతర ప్రాంతాలకు మళ్లిస్తామని కేంద్ర మం త్రి నితిన్ గడ్కరీ కూడా హెచ్చ రించారు. ఇదే జరిగితే పాక్ పొరుగు దేశంగా ఉన్న చైనా సింధు నదికి ఎగువన డ్యామ్‌లు నిర్మించి భారత్‌ను కట్టడిచేసేందుకు ప్రయత్నించవ చ్చు. సింధు జలాలను నిరోధిస్తే పాక్‌కు భారీగా నీటి కొరత ఏర్ప డవచ్చు. పాకిస్థాన్ ఇప్పటికైనా మత చాందసవాదులను పైకి ఎగ దోసి, మత మారణకాండను ప్రేరే పించే దుశ్చర్యలకు స్వస్తి చెప్పి వాస్తవ దృష్టితో వ్యవహరించి ప్రజలకు అన్నవస్త్రాలు అందించి, అభివృద్ధి పథంలో పయనిస్తేనే ఉపఖండంలో సుహృద్భావం, శాంతి సాధ్యమవుతుంది.

## కెనడాలో లిబరల్స్‌కు పట్టం

అనుకున్నట్టే అయింది. సోమవారం కెనడాలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో లిబరల్ పార్టీ మరోసారి విజయకేతనం ఎగరేయబోతున్నదని ఫలితాల సరళి తెలియజెబుతోంది. 343 స్థానాలున్న పార్లమెంటులో ఆ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీ వస్తుందా, లేక వేరే పార్టీల ఆసరా కావాల్సివస్తుందా అన్నది మరికొన్ని గంటల్లో తేలిపోతుంది. గత మూడేళ్లుగా అధికార లిబరల్ పార్టీ అసంతృప్తిని మూట గట్టుకుంది. ఈసారి దాని ఓటమి ఖాయమని అన్ని సర్వేలూ జోస్యం చెప్పాయి. మొన్న జనవరిలో సైతం కన్సర్వేటివ్‌ల కన్నా లిబరల్స్ 20 పాయింట్లు వెనకబడివున్నారు. ఈ దశలో అమెరికాలో డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడు కావటం, ఆయన మతిమాలిన ప్రకటనలు, ఎడాపెడా సుంకాల విధింపు లిబరల్ పార్టీకి వరంలా మారాయి. ఇతరేతర సమస్యలవీ మాయమై కెనడాను అమెరికా కబళిస్తుందన్న భయాందోళనలు ఆవహించి కన్సర్వేటివ్ పార్టీని కాదని జనం ఎప్పటిలా లిబరల్ పార్టీవైపే మొగ్గు చూపారు. ప్రధాని పదవి నుంచి జస్టిన్ ట్రూడో తప్పుకోవటం కూడా లిబరల్స్‌కు కలిసొచ్చింది. ఆయన స్థానంలో గత నెల మొదట్లో ప్రధానిగా వచ్చిన మార్క్ కార్నీ చకచకా చక్రం తిప్పారు. ట్రంప్‌తో సాన్నిహిత్యమున్న కన్సర్వేటివ్ పార్టీ వస్తే దేశాన్ని అమెరికా పాదాక్రాంతం చేయటం ఖాయమన్న ప్రచారం పనికొచ్చింది. కన్సర్వేటివ్ పార్టీ జాతకం తలకిందులైంది. ప్రపంచ సంపన్న రాజ్యాల్లో ఒకటిగా, అమెరికా సన్నిహిత మిత్ర దేశంగా, వాణిజ్య భాగస్వా మిగా దశాబ్దాలపాటు వెలుగులీనిన కెనడా కొన్నాళ్లుగా కష్టాల్లో కూరుకుపోయింది. అయిదేళ్ల నాడు విరుచుకుపడిన కోవిడ్ వల్ల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైంది. జీవనవ్యయం అపారంగా పెరిగింది. నిరుద్యోగం తారస్థాయికి చేరింది. ఇళ్ల ధరలు ఆకాశాన్నంటాయి. నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరగటంతో శివారు ప్రాంతాలకు జనం తరలిపోయారు.

# కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలపై ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలి

**బద్వేల్ మే 1 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రపంచ కార్మికుల దినోత్సవం 139 వ మేడేని పురస్కరించుకొని ఆల్ ఇండియా సెంట్రల్ కౌన్సిల్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు చిలమకూరి నారాయణ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని పోరుమామిళ్ల బైపాస్ సర్కిల్ నందు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ నూతన జెండాను పార్టీ సీనియర్ నాయకులు కే జకరయ్య గారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి లేబరేషన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చంద్రమోహన్ రాజు, జకరయ్యలు మాట్లాడుతూ, 1886 సంవత్సరానికి ముందు ఆనాటి పారిశ్రామికవేత్తలు, పాలన వర్గాలు అవలంబిస్తున్న బానిస విధానాలకు వ్యతిరేకంగా ఎనిమిది గంటల పని విధానం కోసం మరియు కార్మికుల హక్కుల కోసం పారిస్ నగరంలో జరిగిన వీరోచిత పోరాటంలో అసువులు బాసిన కార్మికుల రక్తం నుండి ఏర్పడినదే ఈ ఎర్రజెండా అని వారు గుర్తు చేశారు. కానీ నేడు అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గతంలో కార్మికులు పోరాడి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను కుదించి మళ్లీ కార్పొరేట్ల కారా?నాల్లో కార్మికులను బానిసలు చేసే ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నదని, ఈనాడు కార్మికులు తమ హక్కుల కోసం ఓ పోరాటం హక్కుల సాధన కోసం మరో పోరాటం చేయాల్సిన దుస్థితి ఉన్నదని, మరోవైపు కార్మికులను కులం పేరుతో మతం పేరుతో ఐక్యం కాకుండా విడదీసే ప్రయత్నాలు పాలకవర్గాలు చేస్తున్నాయని వీటన్నిటిని గుర్తించుకొని ఎప్పటికప్పుడు ఈ కుటిల రాజకీయాలకు బలికాకుండా మన భవిష్యత్ తరాల అభ్యున్నతి కోసం మన హక్కుల సాధన కోసం కార్మిక వర్గాలు ఐక్య ఉద్యమాలకు రాజులేని పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లిబరేషన్ పార్టీ నాయకులు కదిరయ్య, రామరాజు, కె బాబు, రేనాటి శ్రీనివాసులు, సంజీవ రాయుడు,చెన్నయ్య, కార్మిక సంఘ నాయకులు నారాయణ, గుర్రప్ప, గోపి, మున్నా, చంద్రయ్య, దేవానందం, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# "మేడే" స్ఫూర్తితో ఊరి బడి కోసం ఉద్యమిస్తాం

## -యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ హెచ్చరిక

**బద్వేల్ మే 1 (ప్రజా జ్యోతి న్యూస్)** ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం, ఊరి బడిని కాపాడుకునేందుకు "మే డే" స్ఫూర్తితో ఉద్యమిస్తామని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షుడు మాదన విజయకుమార్ పాలకవర్గాలను హెచ్చరించారు.
గురువారం నాడు 139 వ అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బద్వేలు లోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యుటిఎఫ్ బద్వేల్ మండల అధ్యక్షుడు ఎస్.దేవానందం యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాదన విజయ కుమార్ మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రభుత్వ విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమక్రమంగా తప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. అందులో భాగంగానే సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని గందరగోళపరుస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మునుపు ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి 9 మాసాలు గడుస్తున్నా ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు కృషి చేయకపోగా, ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. గత ప్రభుత్వం 117 జీవోను ప్రవేశపెట్టి విద్యారంగాన్ని అస్తవ్యస్తంగా తయారు చేసిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జీవో 117 ను రద్దు చేస్తామన్న కూటమి ప్రభుత్వ పెద్దలు, ఇచ్చిన మాటకు కట్టుబడి బేషరతుగా 117 జీవోను రద్దు చేయడంలో విఫలం చెందారన్నారు. కూటమి ప్రభుత్వం మోడల్ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాటు పేరుతో, ప్రాథమిక పాఠశాలలను విలీనం చేస్తూ ప్రాథమిక పాఠశాలల మూసివేతకు ప్రయత్నిస్తున్న దన్నారు. ఒకవైపు విద్యార్థుల తల్లిదండ్రుల ఆమోదం లేకుండా ఒక్క పాఠశాలను కూడా, విలీనం చేయమని, మూసివేయమని ప్రకటిస్తూనే మరో ప్రక్క పాఠశాల యాజమాన్య కమిటీల ఆమోదాన్ని ఉపాధ్యాయుల ద్వారానే బలవంతంగా తీసుకున్నారని ఆరోపించారు. పాలకుల వైఖరి చూస్తే ఊరి బడికి ఉరిని సిద్ధం చేసినట్లు అర్థమవుతున్నదన్నారు. ఊరి బడి



లేకపోతే పేద, బడుగు, బలహీన వర్గాల వారికి విద్య దూరమవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు విద్యను దూరం చేసే సంస్కరణలను అంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కూటమి ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాలకుల వైఖరికి వ్యతిరేకంగా ఉద్యమించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన హామీని అమలు చేసిన పాపాన పోలేదన్నారు. 12వ పీఆర్సీ చైర్మన్ ను నియమించి, మధ్యంతర భృతిని ప్రకటించాల్సి ఉన్నప్పటికీ ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డిఏలు చెల్లింపులకు నోచుకోలేదని, గత పిఆర్సీ, బకాయిలతో పాటు, డిఎ, సరెండర్ లీవ్ లతో కలిసి 25వేల కోట్ల బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సి ఉందన్నారు. బకాయిల చెల్లింపులకు రోడ్ మ్యాప్ ను ప్రకటించి, చెల్లింపులకు చర్యలను చేపట్టాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్, జిపిఎస్ విధానాలను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కూటమి ప్రభుత్వం సైతం ఉద్యోగ, ఉపాధ్యాయుల వ్యతిరేకతను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.శివప్రసాద్, బద్వేలు మండల అధ్యక్షుడు ఎస్.దేవానందం, గోపవరం మండల అధ్యక్షుడు పి.తిరుపాల్ రెడ్డి, ట్రెజరర్ ఎం.రామచంద్రయ్య, బి.మఠం మండల ప్రధాన కార్యదర్శి కె.ఈశ్వరయ్య, అట్లూరు మండల ప్రధాన కార్యదర్శి సి.కంచిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు వీరదాసరి క్రిస్టఫర్, పి.చంద్రశేఖర్ యాదవ్, ఎస్.మస్తాన్ వలి , పి.చక్రపాణి, ఎస్.బాలయ్య, ఎస్.ఎం.డి గౌస్, టి.పెంచలయ్య, టి.వి.సుబ్బారావు, డి.కొండయ్య, రాజారావు. పి.రవి సుధాకర్ బాబు, ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్రబాబు, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే ఉత్సవాలు

**బద్వేల్ మే 1 (ప్రజా జ్యోతి న్యూస్) :** గురువారం నాడు 139 వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సిఐటియు) పట్టణ కన్వీనింగ్ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు పతాకావిష్కరణలు ప్రభుత్వ కార్యాలయాలు, కార్మికులు పనిచేసే ప్రదేశాలు, కార్మికులు నివాస ప్రాంతాలలో ఆయా యూనియన్ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తదుపరి మేడే విశిష్టతపై కె.నాగేంద్రబాబు అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా నేడు కార్మికులు, ఉద్యోగులు తమ హక్కుల సాధనకు భవిష్యత్తు పోరాటాలకు నాంది పలుకుతూ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. పారిశ్రామికీకరణ ప్రారంభమైన రోజులలో యూరోప్ లో ప్రారంభమైన కార్మిక వర్గ పోరాటాలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాయని,ఆ పోరాటాలను అణచి వేసేందుకు అప్పటి పాలకవర్గాలు తీవ్ర నిర్బంధాన్ని కార్మికులపై ప్రయోగించాయని, ఆ నిర్బంధాల నుండే ఎర్రజెండా ఉద్భవించి ప్రపంచ కార్మిక దినం "మేడే"గా అప్పటినుండి జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రభుత్వాలు ఆనాటి ప్రజా పోరాటాలకు తలొగ్గి కార్మికులకు అనుకూలమైన కొన్ని చట్టాలు తెచ్చి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయడం ప్రారంభించారని గుర్తు చేశారు. నేటి పాలకులు అప్పటి త్యాగాల ఫలితంగా ఏర్పడిన కార్మిక చట్టాలను కూడా రద్దుచేసి మరలా పనిగంటలు పెంచేందుకు,ఉద్యోగ భద్రత లేకుండా చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని, ఈ కుట్రలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం "మేడే" స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. మనదేశంలో 48 కార్మిక చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిస్తే ఆ చట్టాలన్నిటిని రద్దు చేసేందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని, ఈ ప్రయత్నాన్ని కార్మిక వర్గం ఐక్యంగా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా మే 20 న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు భాగస్వామ్యం జయప్రదం చేయడం ద్వారా కార్మిక,కర్షక ఐక్యత ప్రపంచానికి చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, బద్వేలు మండలం అధ్యక్షులు దేవానందం, నాయకులు క్రిస్టఫర్, మస్తాన్ వలి,శివ ప్రసాద్, శేఖర్ యాదవ్, కంచిరెడ్డి, తిరుపాల్ రెడ్డి, పెంచలయ్య, సుధాకర్, చక్రపాణి, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ డివిజన్ కార్యదర్శి పి. సి కొండయ్య, సబ్ డివిజన్ అధ్యక్షులు రఫీ, ప్రవీణ్ కుమార్, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నాగరాజు, ప్రసాద్, బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు శ్యాం ప్రవీణ్, హరి, శివకుమార్, శ్రీనివాసులు, దేవమ్మ, సత్యరాజు,పాలయ్య, ప్రవీణ్ కుమార్, అంగన్వాడి యూనియన్ నాయకులు సుభాషిని, హమాలీ వర్కర్ యూనియన్ నాయకులు ఓబయ్య, చిన్న ఓబయ్య, జయరాం, ఆటో యూనియన్ నాయకులు రమణయ్య, ఓబులేసు, బిల్డింగ్ యూనియన్ నాయకులు రాయప్ప, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, పట్టణ అధ్యక్షులు షేక్ మస్తాన్ షరీఫ్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి షేక్ అన్వర్ భాష, ప్రజానాట్యమండలి నాయకులు చంద్ర తదితరులు పాల్గొన్నారు.




## ఘంటసాల చిరస్మరణీయులు..





**మే 1,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తన గానామృతంతో తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న అమర గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు అని రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి అన్నారు.. ఘంటసాల పై అమితమైన అభిమానం కలిగిన అభిమానులు కళాకారులు ప్రతినెల 1వ తేదీన తిరుపతిలోని గంటసాల విగ్రహానికి నివాళులు అర్పిస్తుంటారు. అందులో భాగంగా గురువారం ఉదయం ఘంటసాల అభిమానులు రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘంటసాల విగ్రహాన్ని నీటితో శుద్ధిచేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఘంటసాల అభిమాని చంద్రశేఖర్ ని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘంటసాల తన మధురమైన గానంతో అనేక పాటలను పాడి తెలుగు ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని కొనియాడారు.ఆయన భౌతికంగా మన మధ్య లేనప్పటికీ ఆయన పాటల రూపంలో ఎప్పటికీ బతికే ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కొట్టే సుబ్రహ్మణ్యం రాజశేఖర్ రెడ్డి, టీచర్ తిరుమలయ్య విద్వాన్ కస్పా పద్మనాభన్ ప్రముఖ మిమిక్రీ ఆర్టిస్ట్ శాంబోలా హరినాథ్ పద్మనాభం మాజీ కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి ఆది గురు స్వామి తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధిలో కార్మికులది కీలకమైన పాత్ర:ఆముదాల తులసిదాస్





**మే 1,(ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** దేశ అభివృద్ధిలో కార్మికులది కీలకమైన పాత్ర అని తిరుపతి టిడిపి శాలివాహన పార్లమెంట్ అధ్యక్షుడు ఆముదాల తులసీదాస్ పేర్కొన్నారు.గురువారం తిరుపతి టిడిపి పార్లమెంటు కార్యాలయంలో యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన నేపథ్యంలో ఆముదాల తులసీదాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని స్పష్టం చేశారు. దేశ అభివృద్ధిలో కార్మికులు కీలకమైన పాత్ర పోషించారని అన్నారు. రాబోయే కాలంలో కూటమి ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి మరిన్ని పథకాలను తీసుకొని రాబోతోందని తెలిపారు.అలాగే కార్మికులు అందరికీ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. అంతకుముందు యూత్ హాస్టల్లో జరిగిన రక్తదాన శిబిరంలో సైతం పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీబీ.సీ నాయకులు జగన్నాథం, మహేష్ యాదవ్, వడ్డెర శ్రీరాములు, రామారావు, జ్ఞాన శేఖర్ ,గౌస్ బాషా టిఎన్టియుసి నాయకులు రెడ్డప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పాదాచారులకు పెరుగన్నం పంపిణీ చేసిన ఆర్యవైశ్య సంఘాం



**గుంతకల్లు మే 1 (ప్రజాజ్యోతి):** పట్టణంలోని శ్రీ కన్యక పరమేశ్వరి దేవాలయంలో వైశాఖమాసం లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండటం వలన పాదచారులు వడదెబ్బ తగిలే అవకాశం ఉంటుందని ఆర్యవైశ్య వధూవర అన్వేషణ కేంద్రం వారు వైశాఖమాసంలో ప్రతిరోజు దాదాపు 8 నుండి పదివేల రూపాయల వ్యయంతో దాదాపు 1000 మంది పాదచారులకు ప్రతిరోజు పెరుగు అన్నము అందజేస్తున్నారు.పెరుగు అన్నము తినడం వల్ల ఉష్ణోగ్రత ప్రభావం తగ్గి ప్రజలకు ఎండ వేసవి బాధ తెలియకుండా ఉంటుందని భావిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు మల్లయ్య శెట్టి, కార్యదర్శి ఆస్పరి రంగయ్య, మరియు సభ్యులు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ గోపా జగదీష్ ప్రారంభించారు.

## పైడితల్లమ్మ సిరిమానుకు ప్రత్యేక పూజలు...





**గంట్యాడ, విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** గంట్యాడ మండలంలోని పెంట శ్రీరాంపురం గ్రామంలో గురువారం పైడితల్లమ్మ సినిమాను కు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, గంట్యాడ మాజీ ఎంపీపీ కొండపల్లి కొండలరావు, మండల పార్టీ అధ్యక్షుడు కొండపల్లి భాస్కరనాయుడులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 12 13 14 తేదీల్లో పైడితల్లమ్మ పండగ నిర్వహిస్తున్నట్లు గ్రామ పెద్దలు తెలిపారు. తాటిపూడి రిజర్వాయర్ చైర్మన్ జగన్నాథం, మాజీ ఎంపీటీసీ పైడిరాజు, పెద్దలు పాల్గొన్నారు.

# ఎనిమిది గంటల పని విధానం అమల కోసం మలి దశ పోరాటం





**సమాన పనికి సమాన వేతనం కోసం పోరాటంలి**

**మేడే జెండా ఆవిష్కరణలో వక్తలు పిలుపు**

**మే 1 (ప్రజా జ్యోతి)తిరుపతి జిల్లా ప్రతినిధి** 8 గంటల పని పోరాటం కొనసాగించాలని లేబర్ కోడ్స్ ని రద్దు చేయాలని, కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ ఈరోజు వెటర్నరీ యూనివర్సిటీ నందు, అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్, చీని నిమ్మ పరిశోధన కేంద్రం, పెరుమాళ్ పల్లి అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ టూరిస్ట్ గైడ్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి, సిఐటియు జిల్లా కార్యదర్శి జయచంద్ర ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి సాయి లక్ష్మి, ఆప్కాస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జి చిన్నబాబు, సిపిఎం తిరుపతి రూరల్ కార్యదర్శి కే సుమన్, కాంటాక్ట్ వర్కర్స్ అసోసియేషన్ జేఏసీ చైర్మన్ గండికోట నాగ వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, టూరిస్ట్ గైడ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరిముల్లా వీరు జండా ఆవిష్కరణ చేశారు. టూరిస్ట్ గౌడ్ గైడ్స్ ఆధ్వర్యంలో తిరుచానూరు దగ్గర ఉన్న మామిడికాయలు మండి వద్ద మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మేడే చారిత్రక విశిష్టతను వివరించడం జరిగింది. 1800 సంవత్సరం నుంచి పనిగంటల కోసం పోరాటం పోరాటం నిర్వహించారు అది నేటికీ 8 గంటల పని పోరాటం కోసం ఆందోళన కార్యక్రమాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆనాడు ఎనిమిది గంటల పని కావాలని ఫ్యాక్టరీ యాజమాన్యాల వ్యతిరేకంగా పాలకుల ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నినదించారు వాటి ఫలితంగా ఈరోజు 8 గంటల పని విధానం అమలవుతుంది కానీ నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వాటిని మళ్లీ తిరిగి 12 గంటల పని విధానం అమల కోసం పెద్ద ఎత్తున ప్రయత్నం జరగబోతోంది అదే విధంగా కార్మికుల కష్టాలు తొలిగే ఉన్న చట్టాలను తొలగించి నాలుగు లేబర్ కోట్లు అమలు కోసం కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుంది సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చట్టం చెబుతున్న అది ఎక్కడ అమలు జరగట్లేదు. ఈ విధానాలపైన ఈనెల 20వ తేదీన కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ మేడే కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు గంగయ్య, బాబు, శుభహాన్, నందు మురళినాయుడు, తులసి అలీ వరలక్ష్మి చంద్రమ్మ ముని లక్ష్మి రేవతి అమ్మమ్మ, ప్రభాకర్ రెడ్డి శంకరయ్య రమేష్ రమ అనురాధ గుణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి నగరంలో ఘనంగా జరిగిన మేడే వేడుకలు

**ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే దేశానికి భద్రత ఉండదులి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి హరినాథ్ రెడ్డి**







**మే 1,(ప్రజా జ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** దేశంలో ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే దేశానికి భద్రత ఉండదని కార్మికులకు హక్కులు కోల్పోతారని అందుకోసమే కార్మిక హక్కుల భద్రత కోసం ఐక్యంగా ఉద్యమించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి పిలుపునిచ్చారు గురువారం 139 వ మే డే జన్మదిన సందర్భంగా తిరుపతి నగరంలో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో 142 ప్రాంతాల్లో జెండాలను ఎగురవేసి ఘనంగా మేడే ఉత్సవాలను సంబరాల ను కోలాహలంగా జరుపుకున్నారు తిరుపతి నగరంలో తిరుపతి రుయా హాస్పిటల్ ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ , సిపిఐ జిల్లా కార్యాలయం నందు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి హరినాధ రెడ్డి జెండాలను ఎగురవేశారు టాక్సీ యూనియన్ నాలుగు సెంటర్లలో మరియు ఆటో యూనియన్ 57 సెంటర్లలో కే రాధాకృష్ణ ఎన్ శివ ఎం వెంకటేష్ ఎన్ డి రవి సురేష్ ఏపీ బాల ఆధ్వర్యంలో జెండాలు ఎగురవేశారు మున్సిపాలిటీ యూనియన్ ఆధ్వర్యంలో 27 సెంటర్లలో బి తులసింద్ర దొరస్వామి మధురమోహన్ వంశీ ప్రదీప్ ఉమాపతి ఆధ్వర్యంలో జెండాలు ఎగరవేశారు గాంధీ పురం ఓటేరు గంగరిద్దుల కాలనీలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు జెండాలను ఎగురవేశారు సమతా నగర్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య జండా ఎగరవేశారు లీలామహల్ సర్కిల్ లోనే వీధి విక్రయదారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ సిహెచ్ శివకుమార్ ఎగరవేశారు వీధి విక్రయ దారుల సంఘం 12 సెంటర్లలో ఎన్డీ రవి సిహెచ్ శివకుమార్ శ్రీనివాసులు బాలాజీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 22 సెంటర్లలో జే విశ్వనాథ్ ఎన్డి రవి కుమార్ గోవింద్ స్వామి ఆధ్వర్యంలో జెండావిష్కరణ కార్యక్రమాలు జరిగాయి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 4 సెంటర్లలో మహేంద్ర గిరి నాయుడు, ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు జరిగాయి. తిరుపతి బాలాజీ కాలనీలోనే ఇంద్రానగర్ లో నూతనంగా ఏర్పాటుచేసిన ఏఐటిసి కార్యాలయాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథరెడ్డి ప్రారంభోత్సవం చేయగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ జెండా ఆవిష్కరణ చేసి చేశారు అనంతరం బాలాజీ కాలనీ నుండి కృష్ణాపురం వరకు భారీ సంఖ్యలో జండాలను చేతబట్టి డప్పుల చెప్పులతో కార్మిక హక్కులు కాపాడుకోవాలని నినాదాలతో ఉత్సాహంగా ప్రదర్శన జరిగింది కృష్ణా పురం ఠాణా సర్కిల్లో హమాలీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 400 మందికి మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం వైకుంఠపురం ఆర్చి వద్ద భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాముల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను హరినాథ్ రెడ్డి ఆవిష్కరించి 300 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులకు చట్టబద్ధమైన ఎనిమిది గంటల పని దినం సాధించుకోవడంలో కార్మికుల పోరాటాలు ఎంతగానో ఉపయోగపడ్డాయని గుర్తు చేశారు ఇప్పుడు మారినటువంటి పరిస్థితులలో ఈరోజు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిందని పెరిగినటువంటి ఈ పరిస్థితుల్లో పని భారం తగ్గించి మన వేతనాలు మన జీవన పరిస్థితులు మెరుగు పరచాల్సిన ప్రభుత్వాలు కార్మికులకు పట్ల చిన్నచూపు చూస్తున్నారని విమర్శించారు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో 12 గంటల పని విధానం తిరిగి తీసుకొచ్చి చట్టబద్ధం చేయాలని ప్రయత్నిస్తున్నారని కొంతమంది పెట్టుబడిదారులైతే కార్మికులు ఎక్కువ కాలం పని చేయకపోతే దేశం అభివృద్ధి జరగదని ఉత్పత్తి రాదని చెప్తే ఇంకొక ఆయన ఇంట్లో ఉండి పెళ్ళాం మొఖం చూసుకుంటూ ఉంటారా వచ్చే కార్మికులుగా ఫ్యాక్టరీలలో పనిచేయుటని మాట్లాడుతున్నారు. పెట్టుబడిదారులు డబ్బుండే వాళ్ళు భార్యా పిల్లలతో విలాసవంతమైన జీవితం గడుపుతుంటే కార్మికులు మాత్రం పని ప్రదేశాలలో ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా పనిచేసి మగ్గి మగ్గి చావాలని కోరుకుంటున్నారని ఆయన ఆవేదన చెందారు. 1886కు ముందు పరిస్థితులు మళ్లీ పునరావతం కావాలనే ప్రయత్నం జరుగుతున్నదని దీనిపై కార్మికులు కన్నెర్ర చేయకపోతే తీవ్రమైనటువంటి నష్టం జరుగుతుందని మండిపడ్డారు ఒకపక్క దేశంలో అసంఘటిత రంగ కార్మికులు మనలాంటి వాళ్ళు పెరిగిపోతూ ఉన్నారు వీరందరికీ పని భద్రత కల్పించాలని ఒక చట్టబద్ధమైన హక్కులు కల్పించాలని పోరాటం చేస్తుంటే ఉన్న చట్టాలను తీసేసి ఈరోజు బిజెపి ప్రభుత్వం కార్మికులను కట్టు బానిసలుగా చేస్తా ఉన్నదన్నారు ఈ మేడే సందర్భంగా ఆధ్వర్యంలో కార్మిక హక్కులు కాపాడడం కోసం ఈ దేశ ఆర్థిక స్వాతంత్రాన్ని కాపాడడం కోసం భద్రత కోసం రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి ఉద్యమించాలన్నారు ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ఈ మేడే సందర్భంగా కార్మిక వర్గం ప్రతిని దేశ లౌకిక వ్యవస్థను కాపాడుకుంటామని కార్మికులందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక హక్కుల తో పాటు దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని సైతం పూర్తిగా నాశనం చేయాలని కార్పొరేట్లకు ఊడిగం చేయాలని చూస్తున్నారని దుయ్యబట్టారు దేశంలో నిరుద్యోగం పెరిగిపోయి అరాచకాలు అక్రమాలు పెరుగుతున్నాయని వీటిని పెంచి పోషించడానికి ప్రభుత్వాలు ఉన్నాయి తప్ప వాటిని నివారించడానికి మాత్రం ఏ మాత్రం చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వాలు కార్మికులకు ఉన్న హక్కులను భద్రతను కల్పించాలని అసంఘటితరంగా కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రుయా హాస్పిటల్ సూపరెండింటు, ప్రభుత్వ ప్రసూతి హాస్పిటల్ సూపర్డెంట్ పార్థసారధి రెడ్డి , సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ ఏఐటియుసి నగర కార్యదర్శి ఎన్ డి రవి, వివిధ ప్రజా సంఘాల నాయకులు కే పద్మనాభరెడ్డి ఎన్ శివ సి హెచ్ శివ కుమార్,మహేంద్ర నరసింహులు ఏపీ బాల , వెంకటేష్ రైల్వే బాల ఎల్కే నాయుడు సురేష్ అల్లాబక్షు శ్రీనివాసులు బాలాజీ హరిబాబు గిరిబాబు సురేష్ వెంకటేశు అన్ని వర్గాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


**ప్రతీ ఒక్క పేదవాని కళ్ళలో ఆనందం చూసే విధంగా పాలన**

**ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్**

**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆమదాలవలస ఎమ్మెల్యే,రాష్ట్ర పి. యూ .సి చైర్మెన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మండలం కొర పాం పంచాయతీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్ళి లబ్దిదారులకు ఫించన్లు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలో అభివృద్ధి ,సంక్షేమం పరుగులు పెడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పకుండా అమలు చేస్తారని పేదవాని కళ్ళలో ఆనందం చూడటమే కూటమి ధ్యేయమని పేర్కొన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగానే అధికారం చేపట్టగానే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఒక్కసారిగా ఫించన్లు పెంచి లబ్దిదారులకు అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒకటవ తేదీ రాగానే వృద్దులకు , వికలాంగులకు , వితంతువులకు అన్ని వర్గాల వారికి ఫించన్ అందించడంతో రాష్ట్రంలో పండుగ వాతావరణం నెలకొంటుందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో జరిగిన తప్పులను గుర్తించి అర్హత కలిగిన ఏ ఒక్క లబ్దిదారుడికి అన్యాయంగా జరగకుండా అర్హతే ప్రామాణికంగా ఎన్టీఆర్ భరోసా ఫించన్లు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు



## చదరంగంలో “బ్లిట్జ్” ఫార్మాట్‌లో అంతర్జాతీయ రేటింగ్ సాధించిన: యు. కార్తికేయన్



**గుంతకల్లు మే 1 (ప్రజాజ్యోతి):** గుంతకల్లు పట్టణంలో భాష్యం స్కూల్ 10 సంవత్సరాల విద్యార్థి' యు.కార్తికేయన్ చదరంగంలో బ్లిట్జ్" ఫార్మాట్ లో అంతర్జాతీయ రేటింగ్ సాధించిన భాష్యం స్కూల్ వారు తెలిపారు. ఏప్రిల్ లో బెంగళూరు పట్టణం నందు గ్రాండ్ మాస్టర్స్ బ్లిట్జ్ టోర్నమెంట్ లో రెండు రేటింగ్ పాయింట్స్ గెలుపొంది బ్లిట్జ్ లో 1497 రేటింగ్ సాధించార న్నారు.కార్తిక్ మాట్లాడుతూ రోజుకి 2 గంటలు కష్టపడి కోచ్ అనిల్ కుమార్, రామారావు ,దగ్గర శిక్షణ తీసుకున్నానన్నారు.గుంతకల్లు నుండి మొదటి బాలుడు ఈ ఘనత సాధించాడు,ఈ విజయం పై స్కూల్ యాజమాన్యం మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## కార్మిక హక్కులకోసం కార్మికులంతా ఏకం కావాలి. సీఐటీయూ.






**పోడూరు, మే 1,ప్రజాజ్యోతి న్యూస్.** కార్మికుల హక్కుల కోసం కార్మికులంతా ఏకం కావాలని మాజీ ఎమ్మెల్యే, సీఐటీయూ జిల్లా సభ్యులు దిగుపాటి రాజగోపాల్ ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు . పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండల కేంద్రంలో గురువారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా సిపిఎం పోడూరు మండల కన్వీనర్ కాకర వెంకటేశ్వర్లు జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాజగోపాల్ మాట్లాడుతూ కార్మిక హక్కులను కాలు రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు.ప్రైవేటీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయన్నారు.కార్మికు లంతా కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు.తద్వారా హక్కులనుపొందవచ్చు నన్నారు.ఈకార్యక్రమంలో, నేతలు బి. వెంకట్రావు, ఎం. మోజేష్,ప్రకాష్ రావు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు.

## తిరుచానూరులో ఘనంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో మే డే..

**ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్**






**మే 1 (ప్రజాజ్యోతి) తిరుపతి జిల్లా ప్రతినిధి** తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో 139 వ మేడేని అత్యంత ఘనంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు వీధి వర్తక వ్యాపారస్తులు తిరుచానూరు పంచాయతీ కార్మికులు పెద్ద ఎత్తున నిర్వహించుకోవడం జరిగిందని ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా ఏటీఎం ఆటో స్టాండ్ వద్ద అలాగే అన్నదాన సత్రం దగ్గర గల ఆటో స్టాండ్ వద్ద ఆయన జెండాలు ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆటో కార్మికులు అనేక అష్ట కష్టాలు పడుతున్నారని తోలిన బాడుగలు మొత్తం పెనాల్టీలకే సరిపోతున్నాయని కనుక ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 10వేలు పింఛన్ సౌకర్యం కల్పించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ ఏర్పాటు చేయాలని ఆటోలు పెట్టుకోవడానికి స్టాండ్లు కు స్థలాలు కేటాయించాలని ఆయన అన్నారు ఆ తర్వాత మజ్జిగ పంపిణీ కార్యక్రమం అన్నదాన కార్యక్రమాలతో కార్మికులందరూ బాణాసంచాలు పేల్చి మేడేని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి వార్డు సభ్యులు చంద్ర బాలు రియాజ్ జగదీష్ బాలు రామకృష్ణ వెంకటరమణ రమేష్ బాల ముని నాని కార్తీక్ మాతయ్య వాళ్ళని మురళి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని సభకు బస్సులు ఏర్పాటు ఎంపీడివో రమణ.




**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి.మండలం,మే1, ప్రజాజ్యోతి న్యూస్** ప్రధాని నరేంద్ర మోడీ మే రెండవ తేదీన అమరావతి పునర్నిర్మాణానికి విచ్చేయుచున్న సందర్భంగా ఆ సభకు ప్రజల సౌకర్యార్థం రవాణా కై తాళ్లపూడి మండలానికి మూడు బస్సులను కేటాయించడం జరిగిందని ఎంపీడీవో టి.బి.వి. రమణ తెలిపారు. తాళ్లపూడి, అన్నదేవరపేట, పెద్దేవం గ్రామాల నుండి ఈ బస్సులు బయలు దేరతాయని సభకు వెళ్లే ప్రజలు ఈ బస్సులను ఉపయోగించుకోవాలని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి జన సమీకరణ చేయడం జరిగిందని తెలియజేశారు

# కార్మికులు లేనిదే సమాజం లేదు

**ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ సంఘ ఆధ్వర్యంలో రెపరెపలాడిన ఎర్రజెండా**

**మే డే జెండాను ఎగరవేసిన ఎస్సై రాజు.**

**కంచికచర్ల,మే 01 – ప్రజాజ్యోతి** డ్రైవర్లు మద్యం సేవించి తమ వాహనాలనుఅప్రమత్తంగానడపరాదని కంచికచర్ల ఎస్సై రాజు పేర్కొన్నారు. కార్మికుల దినోత్సవ0 (మేడే) పురస్కరించుకొని కంచికచర్ల మండల పరిధిలోని పరిటాల గ్రామంలో ఇంద్రసేన రథసారథి ఎన్టీఆర్ జిల్లా డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆయన షేక్ కాజా వేముల సహదేవ రావు ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన మేడే వేడుకలలో ముఖ్యఅతిథిగా కంచికచర్ల ఎస్సై పాల్గొన్నారు. ఈ సందర్భంగా తొలత ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ కార్యాలయాన్ని ఎస్సై తన చేతులతో ప్రారంభించారు. అనంతరం మేడే జెండాను ఎస్సై ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి విచ్చేసిన ఎస్సై రాజు ఈ సందర్భంగా డ్రైవర్ అండ్ క్లీనర్స్ తో మాట్లాడుతూ ఏ వృత్తి అయినా దైవంతో సమానమని అయితే డ్రైవర్ వృత్తి కూడా సంఘంలో ప్రధానమైనది అన్నారు. డ్రైవర్లు మద్యం సేవించి తమ వాహనాలు నడప రాదు అని ట్రాఫిక్ రూల్స్ ను విధిగా పాటించాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగితే వారి వెనకాల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు ఆ కుటుంబాలు వీధిన పడే అవకాశాలు మే%శీ%డుగా ఉన్నాయని అందుకు వాహనాలు నడిపే ముందు తగు జాగ్రత్తలతోపాటు ఎటువంటి మత్తు పదార్థాలు సేవించి డ్రైవింగ్ చేయరాదనిఎస్సై తెలియజేశారు. ఇటీవల పరిటాల గ్రామం నందు డ్రైవర్ కే. నరసింహారావు కు ప్రమాదం వాటిల్లగా వారి స్వగృహానికి వెళ్లి ఆ కుటుంబానికి ఇంద్రసేన రథసారథి అసోసియేషన్ సంఘ నాయకులు షేక్ కాజా వేముల సహదేవరావు ఆర్థిక సహాయం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంద్రసేన రథసారథి డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ అసోసియేషన్ సంఘ నాయకులు షేక్ కాజా వేముల సహదేవరావు మాట్లాడుతూ మా డ్రైవర్లకు క్లీనర్స్ కు ఈ సంఘం ఎల్లవేళలా అండగాఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ జాయింట్ సెక్రెటరీ దున్న సురేష్ ఉపాధ్యక్షులు వేముల రామారావు ట్రెజరర్ ఎస్ కే జానీ సైదా కమిటీ మెంబర్స్. డ్రైవర్స్ అండ్ క్లీనర్స్ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం పాల్గొన్నారు.



## పేదలు లేకుండా చూడాలన్నదే సీఎం లక్ష్యం

**రాష్ట్రంలో పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ**

**పింఛనుదారులకు 'సాంకేతిక' భరోసా**

**లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, మే 01 – ప్రజాజ్యోతి** రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ పండుగ మొదలైంది. ఒకటో తేదీ రావడంతో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, మున్సిపల్ కమిషనర్ రమణబాబు, నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ మరియు సచివాలయ సిబ్బంది తో కలసి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తంగిరాల సౌమ్య నందిగామ పట్టణం రెండవ వార్డు మార్కెట్ యార్డు సమీపంలో అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో పేదలు ఉండకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వానికి ఇబ్బందులు ఉన్నా సరే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఒక్కొక్కటిని అమలు చేసుకుంటూ వస్తున్నామన్నారు. దేశంలోనే అత్యధిక పింఛన్లను మన ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నాం అని గుర్తు చేసారు. అదే విధంగ్గా వితంతువులైన మహిళలకు సకాలంలో పింఛన్లను అందించే ప్రభుత్వం ఈ కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో ఈ పరిస్థితి లేదని, పింఛన్ల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో ప్రభుత్వ సేవలు అందరికీ అందిస్తున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మేడే వేడుకలు





**పోడూరు / ఆచంట, మే 1,ప్రజాజ్యోతి న్యూస్.** ప్రైవేటీకరణ ప్రపంచీకరణ పేరుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాల రాస్తున్నాయని, కార్మికుల్లోకమంతా సంఘ టనై కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతగోపాలన్ పిలుపునిచ్చారు. గురువారం మే డే వేడుకలు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు వైట్ల ఉషారాణి నాయకులు బండి రంగారావు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో గోపాలన్ మాట్లాడుతూ కార్మికుల సంఘటతంగా హక్కులు సాధించుకోవడానికి పోరాటలే మార్గమని పిలుపునిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నాయకులు కేతా వెంకటేశ్వరరావు, జిల్లా సొసైటీ సంఘం అధ్యక్షులు పారుపల్లి ఏసురత్నంలు మాట్లాడుతూ కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికులంతా ఏకం కావాలని అన్నారు. కార్మిక హక్కులను కాలు రాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలన్నారు. సందర్భంగా ఆచంట రామేశ్వర స్వామి ఆలయం ఆవరణ నుంచి, కచేరి సెంటర్, మీదుగా గోపాల స్వామి దేవస్థానం, కచేరి సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కచేరి సెంటర్లో మానవహారం నిర్వహించి పీడిత తాడిత ప్రజల కోసం పోరాటాలు చేసి అసువులు బాసిన కామ్రేడ్ ప్రేరేప మృత్యుంజయుడు, తాళ్ల బస మల్లయ్య, రైతు సమస్యల పోరాటం చేసిన దిగుపాటి ప్రకాశరావు స్తూపం వద్ద సిపిఎం నాయకులు సిపిఎం జండాలనేగరవేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండలంలో ఆచంట కొడమంచిలి పెద్దమం డలం కోడేరు కరుగోరుమిల్లి వల్లూరు పెనుమంచిలి ఆచంట వేమవరం శేషమ్మ చెరువు అయోధ్యలంక గ్రామాల్లో 18 చోట్ల సిపిఎం జండాలు, ఐదు చోట్ల సిఐటి జండాలు ఎగరవేశారు.

**సిఐటియు ఆధ్వర్యంలో కోలాటం.**

మే డే సందర్భంగా ఆచంట మండలంలో సిఐటియు ఆధ్వర్యంలో మహిళలు కోలాటం ప్రదర్శించారు. ఈ కోలాటం మేడే ర్యాలీలో హైలెట్గా నిలిచింది. అనంతరం ఆచంట వేమవరం గ్రామానికి చెందిన సీనియర్ నాయకురాలు అంగన్వాడి ఆయా ఆకుమర్తి భాగ్యవతి, పెదమల్లం గ్రామానికి చెందిన సీనియర్ ఆశా కార్యకర్త నక్క వీరమ్మలను ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సం ఘాల నాయకులు అంగన్వాడి కార్యకర్తలు , ఆశా కార్యక ర్తలు, భవన నిర్మాణ కార్మికులు గ్యాస్ వర్కర్లు, రైస్ మిల్ కార్మి కులు, బజార్ చెట్టు కార్మికులు, డ్వాక్రా సిఏలు యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గోదావరి మేరి మాత ఉత్సవాలు




**తూర్పుగోదావరిజిల్లా, తాళ్లపూడి మండలం,మే1 ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం లోని అఖండ గోదావరి నది ఒడ్డున నిత్య సహాయ గోదావరి మేరీమాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు బుధవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయం గొప్ప అద్భుతాలకు నిలయంగా మారిందని పుణ్యక్షేత్ర డైరెక్టర్ ఫాదర్ టి.జాన్ తెలిపారు. ఉదయం నుంచి పరిశుద్ధ జపమాల, సమష్టి దివ్యబలి పూజ, సువార్త స్వస్థత ప్రార్థనలు, పుణ్యక్షేత్ర డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ టి.జాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముగింపు ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం సమష్టి దివ్యబలి పూజలో ప్యారీస్ పరిధిలోని ఫాదర్లు పాల్గొన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఆలయాన్నిసుందరంగా విద్యుద్దీపాలతో అలంకరించారు. ఈ మహోత్సవాలకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి సుమారుగా 5000 మంది భక్తులు హాజరై మేరీ మాత ఆశీస్సులు పొందారని భక్తులందరికీ ప్రేమ పూర్వక విందు ఏర్పాటు చేయడం జరిగిందని ఫాదర్ తెలిపారు. భక్తులు మేరీమాతకు కానుకలు, చీరలు సమర్పించారు. మరియ తల్లి విగ్రహం వద్ద కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేశారు

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కుల సాధనకై పోరాడుతాం. సీఐటీయూ.



**పోడూరు /పెనుగొండ, మే 1,ప్రజాజ్యోతి న్యూస్ :** మే డే స్ఫూర్తితో 8 గంటల పని దినాన్ని కాపాడుకుంటామని, కార్మిక హక్కుల సాధనకై పోరాడుతామని కార్మికులు పెనుగొండలో పెద్ద ఎత్తున కదంత్రొక్కారు. గురువారం సిఐటియు ఆధ్వర్యంలో పార్కు సెంటర్ నుండి కామ్రేడ్ వాసంశెట్టి వీరన్న స్తూపం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సిఐటియు జెండా ఆవిష్కరించిన సిఐటియు పెనుగొండ మండల సహాయ కార్యదర్శి కానూరి తులసి మాట్లాడుతూ ఈరోజు కార్మికులకు పెనుముప్పుగా తయారైన 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేసేవరకు కార్మిక వర్గం నిద్రపోదని అన్నారు. 8 గంటల పని దినాన్ని కాపాడుకుంటామని, పోరాడి సాధించుకున్న 42 కార్మిక చట్టాలను రక్షించుకోవడానికి త్యాగానికైనా సిద్ధమని అన్నారు. కార్మికుల త్యాగాలను నిర్వీర్యం కానివ్వమని కార్మికు ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకుపోయే విధంగా ఐక్యతతో పట్టుదలతో, సాధించుకు తీరుతామన్నారు. సిఐటి యు నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కార్మిక వ్యయాన్ని తగ్గించడానికి కార్మిక హక్కుల కోసం పోరాడే సంఘాలను నిర్వీర్యం చేయడానికి కార్మికులపై బానిసత్వ పరిస్థితిని తీసుకురావడానికి తాజాగా తీసుకువచ్చిన లేబర్ కోడ్లు ఈ ప్రక్రియ సులభతరం చేస్తాయని అన్నారు. ఎస్ కే పాదుషా మాట్లాడుతూ మత విద్వేషాలకు ప్రజల్ని గురిచేస్తున్న బిజెపి విధానాలు కార్మికుల ఐక్యతను దెబ్బతీస్తుందని, కార్మికులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశాలు, గ్రామపంచాయతీ కార్మికులు ఐకెపి యానిమేటర్లు, రైస్ మిల్ వర్కర్స్, మధ్యాహ్న భోజన కార్మికులు, స్కూల్ ఆయాలు తాపీ వర్కర్స్ పాల్గొన్నారు.

# ధాన్యం వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

**తూర్పుగోదావరి జిల్లా , తాళ్లపూడి మండలం ,మే 1 ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం అమ్మదేవరపేట గ్రామంలో ధాన్యం రైతులు పడుతున్న అవస్థలను చూసి పండిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కొవ్వూరునియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులంతా రోడ్డుపై ఆరబోసిన ధాన్యం గుట్టల వద్దకు వెళ్లి రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు రైతులు చెప్పిన విషయాలకు చలించిపోయి గతంలో ఏ ప్రభుత్వము ఇటువంటి దుర్మార్గమైన పరిపాలన చేయలేదని రైతులను ఆదుకునే ప్రభుత్వాలు ఇంతవరకు రాష్ట్రంలో నడిచాయని కానీ ఎప్పుడూ కూడా వ్యవసాయం దండగ అంటూ రైతుల నోట మన్ను కొట్టే ప్రభుత్వంగా చంద్రబాబు ప్రభుత్వం మిగిలిపోతుందని తలారి దుయ్యబట్టారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు మండల కన్వీనర్ కొలిశెట్టి నాగేశ్వరరావు జిల్లా ఉపాధ్యక్షులు కాకర్ల వెంకటేశ్వరరావు జిల్లా ఆక్టివిటీ సెక్రటరీ వంబోలు పోసి బాబు, అన్నదేవరపేట



మాజీ సొసైటీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణదేవరాయలు, ఎల్లిన శ్రీనివాస్, పిట్టా శ్రీనివాస్, గూడా విజయరాజు, మేన్ని శేషు,పప్పుప్పల నాని, వలభ శెట్టి శ్రీనివాస్, వలభ శెట్టి చిన్ని, గండి రాంబాబు, సిర్రా గంగారావు నూతంగి సురేష్ గన్నిన రత్నాజీ , దాకే రాజు తదితరులు ఉన్నారు

# శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములు

**నందిగామ, మే 01 – ప్రజాజ్యోతి** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు కార్మిక లోకానికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం ను ప్రపంచ వ్యాప్తంగా ప్రతిసంవత్సరం మే1 తేదిన జరుపుకుంటున్నామని అన్నారు. కార్మికుల పోరాటాలు,ఉద్యమాల కారణం గా నే నేడు మనం అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం జరుపుకుంటున్నామని ఆయన తెలిపారు.వెట్టిశాకిరి, శ్రమదోపిడి, బానిసత్వలను రూపుమాపి ప్రపంచ కార్మికులను ఏకం చేయటానికి అనేక మంది పోరాటాలు చేసి కార్మిక చట్టలు, పనిదినాలను కుదించి కార్మికుల శ్రేయస్సుకు కృషిచేసారని ఆయన అన్నారు.మనదేశం లో కూడా మేడే కు ప్రత్యేక స్థానం ఉందని ప్రపంచ దేశాలలోగానే మన దేశంలో కూడా కార్మికులు పనిగంటల కోసం హౌరా రైల్వేస్టేషన్ లో సమ్మె చేశారు. 1920 సంవత్సరం లో మొదటిసారి ట్రేడ్ యూనియన్ ఏర్పడింది.ఈ యూనియన్ ద్వారా భారతదేశ కార్మికులలో చైతన్యంనింపారాని ఆయన తెలిపారు. అదేవిధంగా జగన్మోహనరెడ్డి గారు కూడ కార్మికుల శ్రేయస్సు కోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టారని పార్టీ పేరులోనే యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రేడ్ యునియన్ నాయకులు, కార్మిక సోదరులు పాల్గొన్నారు





## పోరంబోకు స్థలాలలో నివాసం ఉంటున్న వారిని పరిశీలిస్తున్నాం

**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం,మే1 ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పరిధిలో ఉన్న గ్రామాలలో పోరంబోకు స్థలాలలో 15/10/2019 ముందు నుండి సుమారు 15 సంవత్సరాల పైబడి బేస్మెంటుతో రేకుల షెడ్ నిర్మాణం ఏర్పాటు చేసుకుని జీవించేవారిని



పరిశీలించమని ఉన్నతాధికారుల నుండి ఆదేశాలు వచ్చాయని తాసిల్దార్ మోహన భారతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 15 సంవత్సరాలకు పైబడి పోరంబోకు స్థలాల్లో నివాసం ఏర్పరచుకొని బిపిఎల్ కేటగిరీకి చెందిన వారిని గుర్తించి ప్రపోజల్ పెట్టి ఆన్లైన్ చేసి కలెక్టర్, సబ్ కలెక్టర్ లేదా ఆర్టీవో సమక్షంలో సమగ్ర విచారణ జరిపి వారికి శాశ్వతంగా నివాస పట్టా ఇచ్చే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. మండలంలోని ఉన్న అన్ని గ్రామాల్లో వీఆర్వోలు సమక్షంలో ఇలాంటివి గుర్తించడం జరుగుతుందని తెలిపారు

## పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎల్పిఓ



**తూర్పుగోదావరి జిల్లా, తాళ్లపూడి మండలం, మే 1, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం బల్లిపాడు గ్రామాలలో పింఛన్లు పంపిణీ జరుగుతున్న విధానాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డి. ఎల్. పి. ఓ. అమ్మాజీ. ఈ సందర్భంగా డిఎల్ పిఓ మీడియాతో మాట్లాడుతూ గ్రామాలలోని వృద్ధులకు పంపిణీ చేసే పెన్షన్ పంపిణీ విధానాన్ని పరిశీలించడం జరిగిందని అన్నారు. అంతేకాకుండా గ్రామంలో పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణ ఎలా నిర్వహిస్తున్నారు అనే అంశాలపై చర్చించడం జరిగిందని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి అనారోగ్యం ఉండదని సచివాలయం సిబ్బందికి వివరించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ఉన్న ప్రజలతో మాట్లాడుతూ చెత్త సేకరణ ఎలా జరుగుతోంది అని అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే కాల్స్ మీద ప్రజలకు అవగాహన కల్పించి దానిపై సచివాలయ ఉద్యోగులకు పలు సూచలను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి కె. వీరన్న, వేగేశ్వరపురం పంచాయతీ సెక్రటరీ ఎం. నాగాంజనేయులు, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం సైనికుడిలా పని చేశారు తంగిరాల ప్రభాకర్ రావు

**నందిగామ, మే 01 ప్రజాజ్యోతి** నందిగామ పట్టణం మధిర ఆర్చి రోడ్డు నందు కీర్తిశేషులు మాజీ శాసనసభ్యులు స్వర్గీయ తంగిరాల ప్రభాకర రావు జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, మున్సిపల్ చైర్ పర్సన్ మరియు కూటమి నేతలతో కలిసి 75వ జయంతి సందర్భంగా ప్రభాకర్ రావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాన్న ప్రజాక్షేత్రంలో అనునిత్యం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికై అహర్నిశలు శ్రమించే వారిని న్యాయవాదిగా బార్ కౌన్సిల్





అధ్యక్షులుగా ఎంపీపీగా జడ్పిటిసిగా శాసనసభ్యులుగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాలలో తొలి అడుగు అయ్యారని, పేద విద్యార్థులు ఎప్పుడు చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని అనునిత్యం పరితపించే వారిని సూర్యచంద్రులు ఉన్నంతకాలం నాన్న తగిరాల ప్రభాకరరావు నియోజకవర్గ దేవుడు దేవినేని వెంకటరమణ నియోజకవర్గ ప్రజల హృదయాలలో చిరస్థాయిగా ఉండిపోతారని తెలియజేస్తూ ఘనమైన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో తేజుష్ణఈవో గోపాల్

**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి పారిశుద్ధ కార్మికులకు మే డే సందర్భంగా పామిడి జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో



ఎంపీడీవో తేజోశ్న ఈవో గోపాల్ జనసేన పార్టీ నాయకుల చేతుల మీదుగా పరిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేపట్టారు అనంతరం ఎంపీడీవో తేజోశ్నా ఈవో గోపాల్ మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు కార్మికుల రోజు సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే ఈ మధ్యకాలంలో చాలామంది పరిశుద్ధ కార్మికుల గుర్తించకుండా ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు అలాంటి సమయంలో మీ జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ గత రెండు రోజుల కిందట కార్మికుల రోజు సందర్భంగా కార్మికులతో మాట్లాడండి అంటే ఇక్కడ ఉన్నటువంటి జన సైనికులు ఏకంగా పారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మా నాయకుడు జనసేన పార్టీ వ్యవస్థాపకుడు పవన్ కళ్యాణ్ కష్టపడే వారికి మన గుర్తింపు ఇవ్వాలని ఉద్దేశంతోనే జనసేన పార్టీ నాయకులు చెయ్యి చెయ్యి పరిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణీ చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పూల రమణ జీవన్ పవన్ బద్రి పామిడి మండల ఉపాధ్యక్షుడు శరత్ ప్రధాన కార్యదర్శి షేక్షావలి లాలు వడ్డే రాము కత్తిరిమల సుబ్బు లాయర్ కాజా సూర్య ధను సాయి వడ్డే రామంజి జనసేన పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అనధికార మందుగుండు తయారీదార్లుపై తనిఖీలను విస్తృతం చేయాలి

## విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్.

**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** లైసెన్సులు కలిగిన మందుగుండు షాపుల్లో భద్రత ప్రమాణాలను, తీసుకున్న రక్షణ చర్యలను పరిశీలించాలని అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ అనధికారంగా మందుగుండు తయారీ, నిల్వలు, విక్రయాలు నిర్వహించే వారిపై దాడులు విస్తృతం చేసి, వారిపై కేసులు నమోదు చేయాలన్న జిల్లా ఎస్పీ విజయనగరం జిల్లాలో అనధికారంగా మందుగుండు సామగ్రిని తయారీ, నిల్వలు, విక్రయాలు జరిపే వారిపై దాడులను విస్తృతం చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మే 1న ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - జిల్లా వ్యాప్తంగా అనధికారంగా మందుగుండు తయారీ, నిల్వలు, విక్రయాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా జిల్లాలో లైసెన్సులు కలిగి మందుగుండు సామగ్రి నిల్వలు, విక్రయాలు జరిపే గోడౌన్లు, షాపుల్లో భద్రత ప్రమాణాలు, నిబంధనలు పాటిస్తున్నది, రక్షణ చర్యలు చేపడుతున్నది లేనిది పరిశీలించి, నివేదికలను అందజేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లాలో మందుగుండు నిల్వలు, విక్రయాలు చేపట్టేందుక సంబంధిత అధికారులు జారీ చేసిన



లైసెన్సులను, రికార్డులను పరిశీలించాలన్నారు. లైసెన్సులు కలిగిన షాపులు, గోడౌన్లును సంబంధిత పోలీసు అధికారులు సందర్శించి, సంబంధిత గోడౌన్లు, షాపుల్లో భద్రత ప్రమాణాలు, నిబంధనలు పాటించే విధంగా చూడాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా షాపుల యజమానులు చేపట్టిన రక్షణ చర్యలను పరిశీలించాలన్నారు. మందుగుండు నిల్వ చేసే గోడౌన్లు, షాపుల్లో స్మోకింగు అలారమ్స్ ను ఏర్పాటు చేసుకోవాలని, అగ్ని ప్రమాదాల నుండి సురక్షితంగా బయట పడేందుకు కనీసం రెండు అత్యవసర మార్గాలు ఉండే విధంగా చూడాలన్నారు. అంతేకాకుండా, అగ్ని ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న వస్తువులను గోడౌన్లు, షాపుల్లోకి అనుమతించకుండా చర్యలు చేపట్టాలన్నారు. అగ్ని ప్రమాదాలు సంభవిస్తే అగ్నిని నియంత్రించేందుకు ఫైర్ ఫైటింగు పరికరాలు అందుబాటులో ఉండే విధంగా షాపు యజమానులు చూడాలన్నారు. అగ్ని ప్రమాదాల నుండి రక్షించు కోవడానికి బకెట్లు, ఇసుక, నీరు కార్బన్ డయాక్సైడ్ వంటి అగ్ని నిరోదించే పరికరాలు, వస్తువులు మందుగుండు షాపులు, గోడౌన్లుకు అందుబాటులో ఉంచాలన్నారు. అదే విధంగా ఎటువంటి అనుమతులు లేకుండా రహస్యంగా మందుగుండు తయారీ, విక్రయాలు, నిల్వలు చేసే వ్యక్తుల సమాచారంను సేకరించాలని, దాడులు నిర్వహించి, వారిపై చట్ట ప్రకారం కఠినంగా వ్యవహరించాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. గ్రామ స్థాయిలో సమాచార వ్యవస్థలను ఏర్పాటు చేసుకొని, సమాచారం సేకరించి, మందు గుండును అనధికార విక్రయాలు, తయారీ, నిల్వలు జరిపే వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు నిర్వహించే తనిఖీలను సంబంధిత డిఎస్పీలు పర్యవేక్షించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

## అత్యాచారం, మోసగించిన కేసులో నిందితుడికి జైలు శిక్ష, జరిమానా





**విజయనగరం జిల్లా, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** విజయనగరం పట్టణం మహిళా పోలీసు స్టేషనులో 2022 సంవత్సరంలో నమోదైన అత్యాచారం, నమ్మించి మోసగించిన కేసులో నిందితుడైన రాజాం మండలం పొగిరి గ్రామానికి చెందిన టంకాల శంకరరావుకు విజయనగరం 5వ ఎడిజె మరియు మహిళా కోర్టు జడ్జి శ్రీమతి ఎన్.పద్మావతి గారు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష, రూ.10,000/-లు జరిమానా విధిస్తూ మే 1న తీర్పు వెల్లడించినట్లుగా విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ నర్సింగరావు తెలిపారు. రాజాం మండలం పొగిరి గ్రామానికి చెందిన నిందితుడు టంకాల శంకరరావు అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఒక ఆమెను ప్రేమిస్తున్నానని, పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేసి ఆమెపై అత్యాచారంకు పాల్పడినట్లు, పెళ్ళికి నిరాకరించడంతో విజయనగరం మహిళా పోలీసు స్టేషన్లో 2022 సం.లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్ఐ కె.టి.ఆర్. లక్ష్మి కేసు నమోదు చేసారు. అప్పటి మహిళా పిఎస్ ఇన్స్పెక్టరు ఎం.శేషు దర్యాప్తు చేపట్టి, నిందితుడిని అరెస్టు చేసి రిమాండుకు తరలించి, న్యాయస్థానంలో అభియోగ పత్రం దాఖలు చేసారన్నారు. ఈ కేసులో ప్రాసిక్యూషను త్వరితిగతినపూర్తి చేసి నిందితుడికి శిక్షపడే విధంగా చర్యలు చేపట్టామన్నారు. నిందితుడు టంకాల శంకరరావు ఆమెను పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసం చేసినట్లుగా నేరం రుజువు కావడంతో 5వ ఎడిజె మరియు మహిళా కోర్టు న్యాయమూర్తి ఎన్.పద్మావతి గారు నిందితుడు టంకాల శంకరరావుకు ఒక సంవత్సరం కఠిన కారాగార శిక్ష మరియు రూ. 10,000/-ల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారన్నారు. ఈ కేసులో నిందితుడిపై నేరం నిరూపణ అయ్యే విధంగా పోలీసు వారి తరుపున అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటరు ఎన్. శకుంతల వాదనలు వినిపించగా, కోర్టు కానిస్టేబుల్ జి.సూరపునాయుడు సాక్షులను సకాలంలో కోర్టులో హాజరు పర్చారని విజయనగరం మహిళా పోలీసు స్టేషన్ ఎస్ఐ నర్సింగరావు తెలిపారు.

## వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పామిడి సాకే ఓబులేసు

**ప్రజా జ్యోతి రిపోర్టర్ సుబ్బు పామిడి** ఆయననన్నునియమించినందుకు వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత గౌరవనీయులు, పెద్దలు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు,మా అన్న వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, అనంతపురం జిల్లా అధ్యక్షులు గౌరవనీయులు, పెద్దలు, వెంకటరామిరెడ్డి అన్న కి, గుంతకల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి అన్నకి, గౌరవనీయులు, పెద్దలు, వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతమ్మ అక్క కి, గౌరవనీయులు, పెద్దలు, మా అన్న అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్నకి నా హృదయపూర్వక వందనములు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యెదుగూరి సందింటి జగన్ మోహన్ రెడ్డి జగన్ అని పిలవబడే భారతీయ రాజకీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్య మంత్రివర్యులు, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ శాసనసభలో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ సభ్యులు జగన్ అనే పేరు సంస్కృత మూలానికి చెందినది మరియు ఈ పదానికి అర్థం "ప్రపంచం, విశ్వం". ఇది భారతదేశంలో ప్రసిద్ధి చెందిన పేరు, మరియు ఈ పదం తరచుగా జ్ఞానం, శ్రేయస్సు మరియు అదృష్టానికి దేవుడైన గణేశుడితో ముడిపడి ఉండే పేరు అన్నారు. రాబోయే కాలం శుభప్రదమైన కాలం మన జగనన్నది అంటే మనదే, వైయస్సార్సీపీ పార్టీది అన్నారు. మన జగనన్న మరియు అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి అన్న,గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి అన్న, మా అక్క నైరుతమ్మ అక్క, పెమ్మక చెన్నకేశవరెడ్డి అన్న అందరి అండదండలతో, భగవంతుడి ఆశీస్సులతో, నన్ను వైఎస్ఆర్సిపి ఎస్సి సెల్ అనంతపురం



జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం నా పూర్వజన్మ సుకృతం అని అనుకుంటున్నాను అన్నారు. అలాగే నిత్యము ప్రజలకు సేవ చేసే అవకాశం అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి కుటుంబం నాకు ఒక గొప్ప అవకాశం ఇచ్చిందన్నారు. నా ప్రాణం ఉన్నంతవరకు నేను వైఎస్ఆర్సిపి పార్టీలోనే నడుస్తాను. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలు మహిళల కోసం గతంలో మాజీ ముఖ్యమంత్రివర్యులు శ్రీ జగన్మోహన్ రెడ్డి అన్న ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆనాడే చేశారని అన్నారు. నాకు ఇచ్చిన ఈ గొప్ప అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటానన్నారు.

# దేశవ్యాప్త కుల జనగణన అమలు...

**శుభ పరిణామము మేధ శ్రీనివాసరావు...**

**బాపట్ల మే 1 (ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** మేడే గురువారం నాడు సమాజవాది పార్టీ బాపట్ల జిల్లా కార్యాలయం (మేధ కాలేజీ ప్రాంగణం) నందు నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వము వచ్చే జనాభా లెక్కలలో కుల జనగణన కూడ లెక్కిస్తా మని దానికి సంబంధించి న ఆమోదం తెలు పుట పట్ల హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మేధ శ్రీనివాసరావు సమాజ వాది పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఇతర పెద్దలతో కలిసి కేకు కోసి సంతోషాన్ని పంచుకున్నారు. మేధ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్వతంత్రానికి పూర్వం 1881 నుండి 1931 వరకు నిర్వి రామముగా జనాభా లెక్కల తో పాటు కుల జనగణన జరిగినట్లు 1941 లో రెండో ప్రపంచ యుద్ధం వలన కుల జన గణన ప్రక్రియ ఆగినట్లు తెలియజేశారు . స్వాతంత్రం వచ్చిన తర్వాత కేవలం ఎస్సీ, ఎస్టీ కులములు మాత్రమే లెక్కిస్తూ మిగతా ఓసీ బిసిలను కలిపి లెక్కిస్తున్నారు నేతాజీ ములాయం సింగ్ యాదవ్ లల్లు ప్రసాద్ యాదవ్ , శరద్ యాదవ్ , బీపీ మండల్ ఇటీవల కాలంలో అఖిలేష్ యాదవ్ తేజస్వి యాదవ్ స్టాలిన్ తదితర బీసీ నాయకులు 90 సంవత్సరాల క్రితం చేపట్టిన సమాచారం ఆధారంగా నేటి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాతిపదికగా చేపట్టడం ఏ విధంగా సమంజసం అని ప్రశ్నిస్తూ ఉన్నారు భారతదేశంలో కుల జనగణనకు



సంబంధించిన వివిధ ఘట్టాలను వివరించే కుల జనగణన బి భారతదేశము కరపత్రమును ఆవిష్కరించారు బీహార్ , తెలంగాణ ఒరిస్సా కర్ణాటక ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాలలో కుల జన గణన ప్రక్రియ పూర్తిగా కొన్నిచోట్ల అసంపూర్తి దశలలో కలదు ఎన్డీఏ ప్రభుత్వము హామీ ఇచ్చిన విధంగా కుల జనగణన ప్రక్రియ సకాలంలో ఎటువంటి లోపాలు లేకుండా న్యాయస్థానాలలో రాజ్యాంగబద్ధంగా నిలబడే విధంగా, చారిత్రాత్మకంగా, %జుఔూ% రిజర్వేషన్లు అమలులోకి. తీసుకుని వచ్చిన విధంగా, అదే చిత్తశుద్ధితో పూర్తి చేయాలని కోరుకోవడం జరిగింది గతంలో కాంగ్రెస్ పార్టీ ఒకసారి %ూజుజజ% 2011 చేపట్టి ప్రక్రియ సరిగా జరగలేదని సమాచారం పబ్లిష్ చేయలేదు అటువంటి పరిస్థితి రాకుండా ఎన్డీఏ ప్రభుత్వము కుల జన గణన అమలు జరిపి ఓబీసీ ప్రజల చిరకాల వాంఛను నెర వేర్చాలనే ఆశా భావాన్ని వ్యక్తం చేయడం జరిగింది తదనంతరం 500 మందికి పైగా పాదచారులకు ప్రయాణికులకు చల్లని మజ్జిగ ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో విలియం బూత్ కాలేజీ ప్రిన్సిపాల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జెట్టి జోసెఫ్ బీసీ బహుజన బడుగు బలహీన వర్గాల నాయకులు గండికోట వెంకట్రావు కాంద్రు శరత్ కుమార్ బోయిన సూరిబాబు కొమ్మన బోయిన ఫణి కుమార్ ఎర్రాకుల వాసు దర్శి భాస్కరరావు పాల్గొన్నారు

## కార్మికవర్గాన్ని కార్పొరేట్లకు కట్టుబానిసలుగా

# చేసేందుకు మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లు

### మోడీ తెచ్చిన లేబర్ కోడ్ లు రద్దు చేయకపోతే మరో చికాగో పోరాటం తప్పదు.

### 139 వ మేడే వేడుకల్లో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ హెచ్చరిక.

సిపిఐ, ఏఐటీయూసీ విజయనగరం జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ నేతృత్వంలో స్థానిక మర్ఫ్వ నగర్ ( బుచ్చెన్న కోనేరు ) శాఖలో 3 చోట్ల, బలిజివీధి శాఖలో 2 చోట్ల, శాంతినగర్ శాఖలో 1 చోట, విజయనగరం కాల్ గ్యాస్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మొకర అప్పారావు విగ్రహం దగ్గర 1 చోట, విజయనగరం పి.డబ్ల్యూ మార్కెట్ ఎంప్లాయిస్ అండ్ ముఠా వర్కర్స్ యూనియన్ శాఖలో 5 చోట్ల, టింబర్ మార్కెట్లో 1 చోట, ఇండస్ట్రీయల్ ఎస్టేట్ లో ఫ్లోర్ మిల్లు దగ్గర 1 చోట, పార్టీ జిల్లా కార్యాలయం మేడ మీద 1 చోట, చిన్నవీధి ఫర్నిచర్ కార్మిక యూనియన్ దగ్గర 1 చోట మహారాజా, ఘోషా ఆసుపత్రిల దగ్గర మొత్తం 18 చోట్ల జరిగిన 139 వ మేడే దినోత్సవ వేడుకలు సిపిఐ, ఏఐటీయూసీ జెండాలు ఎగురవేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. ఆ ర్యాలీలో 139 వ మేడే వర్ధిల్లాలని, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలని, 8 గంటల పని గంటల హక్కుని రక్షించుకుంటామని, కార్మికులను యజమానులు దగ్గర బానిసలుగా చేయడానికి మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కొడ్లను రద్దు చేయాలని, అసంఘటితరంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను, పరిశ్రమలను ప్రైవేటీకరణ ఆపాలని నినాదాలు చేశారు. అనంతరం బుగత అశోక్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సంపద సృష్టికర్తలు కార్మికులకు, దేశప్రజలికి అన్నం పెడుతున్న కర్షకులకి 139 వ మేడే శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రపంచ కార్మిక దినోత్సవంగా మేడే ను 139 ఏళ్ళుగా శ్రామికజన సంఘీభావ చిహ్నంగా, కార్మిక పర్వదినంగా మేడేను జరుపుకుంటున్నామని అన్నారు. అమెరికా, యూరప్ దేశాలలో 19వ శతాబ్దంలో పారిశ్రామిక విప్లవం కారణంగా స్థాపించబడిన భారీపరిశ్రమల్లో పనిచేయుటకు కార్మికుల అవసరం ఏర్పడిందన్నారు. అప్పటి నుంచి ఉత్పత్తిరంగంలోని పెట్టుబడిదారులు, కార్మికులు రెండు వర్గాలు పుట్టాయన్నారు. పెట్టుబడిదారులు అధిక లాభాల కోసం కార్మికుల శ్రమను దోచుకోవడం మొదలు పెట్టారన్నారు. శ్రామికులచే బానిసల్లా పనిచేయించేవారు. పిల్లలు మహిళలు అనే విచక్షణ లేకుండా కర్మాగారాలలో, గనులలో గొడ్డు చాకిరీ చేయించేవారని అశోక్ తెలియచేశారు. కనీస వసతులైన తిండి, బట్ట, గూడు వంటి ఉండేవి కాదని తెలిపారు. రోజుకు 18 నుంచి 20 గంటలు కార్మికుల చేత గొడ్డు చాకిరీ చేయించేవారని తెలిపారు. ఈ దారుణ చర్యల నేపధ్యంలో కార్మికులలో క్రమక్రమంగా తిరుగుబాటు మొదలైందన్నారు. గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న పెట్టుబడిదారీ వర్గం పై ఉధ్యమాలకు కార్మికులు సంఘటితమయ్యారు. ఆనాటి నుండి కార్మిక సంఘాల నిర్మాణం ప్రారంభించారన్నారు. 1764-1800 మధ్య బ్రిటన్‌లోనూ, ఆ తరువాత యూరప్‌లోనూ, ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగిందన్నారు. అమెరికాలోని ఫిలడెల్ఫియా నగరంలో కార్మికులు చైతన్యవంతులై 1806లో మెకానిక్స్ యూనియన్ పేరిట తొలి కార్మిక సంఘాన్ని స్థాపించుకొన్నారని తెలిపారు. పనిగంటలు తగ్గించాలని, న్యాయబద్ధంగా వేతనాలు చెల్లించాలని, కర్మాగారాలలో కనీస వసతులు కల్పించాలని, కోరుతూ కార్మిక వర్గం విప్లవ శంఖం పూరించిందన్నారు. ఆ పోరాట జ్వాలలు బ్రిటన్, ఫ్రాన్సు, జర్మనీ దేశాలకు, అమెరికాలోని మిగతా ప్రాంతాలకు వ్యాపించాయని అశోక్ తెలిపారు. ఫిలడెల్ఫియాలో మెకానిక్స్ యూనియన్ 1827లో తమకు 8 గంటల పనిదినం కోసం పోరాటం ప్రారంభించిందన్నారు. ఆ కార్మికోద్యమం దావాలంగా వ్యాపించి ఉధృతం కావడంతో. ప్రభుత్వం దిగివచ్చి 1837లో 10 గంటల పనిదినంను చట్టబద్ధం చేసిందన్నారు. 1881లో చికాగో నగరంలో వివిధ కార్మిక సంఘాలు సంఘటితంగా అమెరికా ఫెడరేషన్ ఆఫ్ లేబర్ పేరిట ఒక సమాఖ్యను కొత్తగా ఏర్పాటు చేసుకున్నాయన్నారు. ఆ సమాఖ్య 1884 అక్టోబరు 7న 8 గంటల పనిదినంను చారిత్రాత్మక తీర్మానం చేసిందన్నారు. 1886 మే 1 వ తేదీన కార్మిక వర్గం సమ్మె పోరాటం జరపాలని నిర్ణయించిందన్నారు. 1885-86లో మేడే సన్నద్ధతకు జరిగిన సమ్మెపోరాటాల్లో లక్షలాది కార్మికులు పాల్గొన్నారన్నారు. 1886లో జెనీవాలో జరిగిన మొదటి ఇంటర్‌నేషనల్ మహాసభ కూడా రోజుకు 8 గంటలు పనిని చట్టబద్ధం చేయాలని కోరిందన్నారు. 1886 మే 1 వ తేదీన చికాగోలో 8 గంటల పనిదినం సమ్మె జరిగిందన్నారు. ఆ సమ్మెలో మూడున్నర లక్షల మంది కార్మికులు ప్రత్యక్షంగా పాల్గొన్నారని అన్నారు. దీంతో కార్మికులపై మే 3న ప్రభుత్వం కాల్పులు జరిపిందన్నారు. ఆ కాల్పుల్లో 8మంది కార్మికులు అమరులయ్యారన్నారు. కార్మిక ఉద్యమానికి నాయకత్వం వహించిన కార్మిక నాయకులను పట్టుకొని ఉరి తీశారని తెలిపారు.






మే1న ప్రారంభమైన మహెూద్యమం బాల్టిమెన్, న్యూయార్క్, వాషింగ్టన్, పిట్స్, డెట్రాన్ వంటి పెద్ద నగరాలకు దావానలంలా వ్యాపించింది. కార్మికుల హక్కుల కోసం వీరోచితంగా పోరాటాలు, త్యాగాలు చేశారన్నారు. 1889 లో సోషలిస్టు అంతర్జాతీయ మహాసభ రెండవ ఇంటర్‌నేషనల్ లో మే 1వ తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవంగా ప్రకటించిందని తెలిపారు. ఆ రోజున అన్ని దేశాలలోని కార్మికులు ఏకకాలంలో తమ కోర్కెలను ప్రకటించాలని ఆదేశించింది. 1890 మే 1వ తేదీన ఐరోపా దేశాలలో తొలిసారిగా మేడే జరపడం జరిగిందన్నారు. మనదేశంలో కార్మికుల జీవితాలకు సవాలుగా నిలిచిన మతతత్వం, నూతన ఆర్థిక సంస్కరణల ఫలితంగా బహుళజాతి సంస్థల శ్రమ దోపిడీ నుంచి కాపాడుకునేందుకు దేశ ఆర్థిక సార్వభౌమత్వాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను, పరిశ్రమలను, కార్మిక హక్కులను రక్షించుకునేందుకు చికాగో నగర పోరాటాన్ని స్మరించుకుంటూ నేడు బీజేపీ అవలంభిస్తున్న ఆర్థిక, సామాజిక దోపిడీ విధానాల పై పోరాటాలు కొనసాగ్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న చంద్రబాబు కూటమి ప్రభుత్వం లేబర్ కోడ్ లకి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని లేని యెడల తీవ్రమైన కార్మిక ప్రతిఘటన చవిచూడాల్సి వస్తుందని బుగత అశోక్ హెచ్చరించారు. మేడే కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్.రంగరాజు, పార్టీ శాఖా కార్యదర్శులు, యూనియన్ నాయకులు ఎం.సూరినాయుడు, కాళ్ళ మురళి, తాడ్డి అప్పలనాయుడు, ఎన్.పాపునాయుడు, ఎమ్.చిన్న, ఎం.రామారావు, పి.శ్రీను, సి.హెచ్.శ్రీను, డి.కృష్ణ, దేవుడు, మురళి, సురేష్, సాయిరాం మేస్త్రీ రవి, ఎమ్.నారాయణరావు, అప్పరుబోతు జగన్నాధం, చిల్లా చిట్టిబాబు, పొందూరు అప్పలరాజు, బూర వాసు, పి.గౌరీ శంకర్, వద్దది కొండలరావు, మరియు పట్టణంలో కార్మికులు పాల్గున్నారు.

# పాలకొల్లు నియోజకవర్గానికి పెద్ద కూలీని నేనే.

### మేడే వేడుకలలో మంత్రి నిమ్మల రామానాయుడు.

### మండుటెండలో నాలుగు కి. మీ.రిక్షా తొక్కిన మంత్రి






**పాలకొల్లు. మే 1. ప్రజా జ్యోతి (కొట్టి రామం )** పాలకొల్లు నియోజకవర్గానికి పెద్ద కూలీని నేనేనని పాలకొల్లులో గురువారం జరిగిన మేడే వేడుకలలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సగర్వంగా తెలిపారు. నిత్య శ్రామికులైన రామానాయుడు మేడే వేడుకలలో రిక్షా కార్మికునిగా మారిపోయారు. ప వందలాది మంది రిక్షా కార్మికులతో కలిసి మంత్రి రిక్షా తొక్కారు. మధ్యాహ్నం మండుటెండలో నాలుగు కిలోమీటర్లు ఎటువంటి అలసట లేకుండా రిక్షా తొక్కారు. మేడే సందర్భంగా గురువారం రిక్షా కార్మికులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక గాంధీ బొమ్మల సెంటర్ నుంచి పెద్ద గోపురం సెంటర్, పాత పోలీస్ స్టేషన్ సెంటర్, కారుమూరు వారి వీధి, ఎన్టీఆర్ కళాక్షేత్రం, ఆర్టీసీ బస్టాండ్ రోడ్, లాకు దిగువ, రైల్వే గేట్ సెంటర్ మీదుగా మంత్రి కార్యాలయం వరకు సాగింది. ర్యాలీలో పాల్గొన్న కార్మికులందరికీ టీ షర్టు, రెండు టవల్స్ ను ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి రామానాయుడు అందజేశారు. అందరికీ పలావ్ ఏర్పాటు చేశారు. ప్రతి కార్మికుడికి మంత్రి రామానాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పాలకొల్లు పెద్దకూలి నేనే అన్నారు. గత 15 సంవత్సరాలుగా మేడే రోజున కార్మికులతో కలిసి వేడుకల్లో పాల్గొనడం సంతృప్తి ఆనందాన్ని ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కార్మికులు కర్షకులకు అండగా అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పట్టణంలో పలు సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లోనూ మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు పాలకొల్లు పట్టణ టిడిపి అధ్యక్షులు జివి ధనాని ప్రకాష్ మండాది అవినాష్ వల్లభు శ్రీనివాస్ పొట్నూరి శ్రీనివాస్ జగ్రత్ రాంబాబు బిరుదుపేట సోమశేఖర్ మల్లంపల్లి పకీర్ బాబు వట్టం గణేష్ జనసేన నాయకులు భాను నరసయ్య తులా రామలింగేశ్వరరావు శీలగం సురేంద్ర కొమ్మల దినేష్ పెనిశెట్టి శ్రీనివాస్ బుట్ట లక్ష్మీనారాయణ విన్నకోట గోపి బిజెపి నాయకులు ఎర్రం శెట్టి పద్మారావు కపర్తి జక్కంపూడి కుమార్ కొల్లి కొండ కుమార్ రియా విన్నకోట గణేష్ మండల రాంప్రసాద్ వరద శేషు మధ్య సన్యాసినాయుడు నడిపెల్లి రామాంజనేయులు గాదే చిన్న వెంకన్న వీర కిరణ్ కుమార్ ముత్తాబత్తుల దొరబాబు మేడిశెట్టి కేశవ అన్న భక్తుల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పునః నిర్మాణ శంకుస్థాపనకు బయలుదేరుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభించిన బండారు ఆనంద్




**గుంతకల్లు మే 1 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నేడు ముఖ్య అతిథిగా విచ్చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కలల రాజధాన అమరావతి పునః నిర్మాణ పనులను 58 వేల కోట్ల రూపాయలతో శంకుస్థాపన కార్యక్రమానికి గుంతకల్లు నుంచి బయలుదేరుతున్న బస్సులను ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గం నుండి 5 ఆర్టీసీ బస్సులలో అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు బయలుదేరు తున్న బస్సులను పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, ఎమ్మార్వో రమాదేవి పచ్చ జెండా,తెలుగుదేశం పార్టీ జెండాలను ఊపి బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తలారి మస్తానప్ప,పాల మల్లికార్జున,మాతృ నాయక్, మైనారిటీ నాయకులు పజ్లు, గుజిరి మొహమ్మద్జా, ప్రభుత్వ అధికారులు, కౌన్సిలర్లు ఇన్చార్జులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరావతికి బయలుదేరడం జరిగింది.

## మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం కావాలి...





విజయనగరం జిల్లా, వేపాడ మండలం, ప్రజా జ్యోతి న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ రాము: మేడే సందర్భంగా సిఐటియు పూర్వ జిల్లా కార్యదర్శి తల్లా జగన్ పిలుపు. మేడే సందర్భంగా ఈరోజు సిఐటియు జిల్లా పూర్వ కార్యదర్శి చల్లా జగన్ ఆధ్వర్యంలో వేపాడ, సోంపురం క్వారీ కూడలి, బొద్దాం ఆటో స్టాండ్ లలో సిఐటియు జెండాలు తోరణాలతో ఆవిష్కరించడం జరిగింది వేపాడలో వల్లంపూడి ఎస్సై సుదర్శన్, చేతుల మీదగా, సోంపురం క్వారీలో యూనియన్ నాయకులు బుద్ధ గోవింద చేతుల మీదుగా బొద్దాం ఆటో స్టాండ్ లో ఆటో కార్మికులతో చలుమూరి శ్యామ్ ఆధ్వర్యంలో ర్యాలీ చేయడం జరిగింది అనంతరం ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సిఐటియు జిల్లా పూర్వ కార్యదర్శి చల్లా జగన్ మాట్లాడుతూ సుమారు 130 సంవత్సరాల క్రిందట అమెరికాలో 8 గంటల పని దినం కావాలని కార్మికులు ప్రదర్శన చేస్తే అత్యంత ఘోరంగా ఆ ప్రదర్శన పై ఆనాటి అమెరికన్ ప్రభుత్వం కాల్పులు జరిపి వేలాది మంది కార్మికులను పొట్టన పెట్టుకుంది అయినా కార్మిక వర్గం బెదరక ఎనిమిది గంటల పని సాధించుకుంది ఆ తర్వాత కార్మిక సంక్షేమం కోసం అనేక చట్టాలు సాధించుకుందాం కానీ ఈరోజు కార్మికులకు రక్షణగా ఉన్న చట్టాలను కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోళ్ల పేరా రద్దు చేయడానికి ప్రయత్నం చేస్తుంది కావున కార్మిక వర్గం మన పూర్వీకుల్ని ఆదర్శంగా తీసుకొని లేబర్ కోట్ల కు వ్యతిరేకంగా పోరాడాలని ఇదే మే డే దీక్ష దినం అని తెలిపారు, మే డే సందర్భంగా వల్లంపూడి ఎస్సై సుదర్శన్ జండా ఆవిష్కరణ అనంతరం మాట్లాడుతూ కార్మికులు మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు ముఖ్యంగా బాలికలపై పెద్దలు యువకులు గుడ్ టచ్ , బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగించాలన్నారు కార్యక్రమంలో క్వారీ కార్మిక నాయకులు, అంగన్వాడీ యూనియన్ నాయకులు , ఆటో యూనియన్ నాయకులు స్వీట్లు బిల్లా బిస్కెట్లు పంపిణీ చేశారు

## పదవీ విరమణ చేసిన కండక్టర్ సన్మానం...



**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** ఆర్టీసీ లో 29 సంత్సరాలుగా కండక్టర్ గా పనిచేసి ఏప్రిల్ 30 వ తేదీన పదవీ విరమణ చేసిన కండక్టర్ శ్రీ బి. ఆర్. కుమార్ స్థానిక డిపో డిపో మేనేజర్ కె. రమేష్ సన్మానం ఏర్పాటు చేసి జ్ఞాపిక అందించారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందిఆయన సంస్థ కు, ప్రయానీకులకు చేసిన సేవలను కొనియాడారు. ఈ వీడ్కోలు సభలో శ్రీ కుమార్ ఇంత కాలం తనతో కలిసి పని చేసిన సిబ్బంది అందరికి షడ్రుచులతో మంచి పసందైన భోజనం ఏర్పాటు చేసి మరియు తన ఖర్చు లతో బహుమతులు, లేడీ కండక్టర్లకు చీరలు, విశ్రాంత ఉద్యోగులకు పంచెలు పంపిణీ చేసినారు. మరియు తన స్వంత నిధుల తో 50,000 రూపాయలు ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆ వచ్చే వడ్డీ తో ఇబ్బందులలో వున్న ఉద్యోగులకు సహాయ పడతానని చెప్పి తనలోని మానవత్వాన్ని చూపించారు.ఈ కార్యక్రమం లో డిపో మేనేజర్ పాటు అసోసియేషన్ నాయకులు, ట్రాఫిక్ సూపరింటెండెంట్ శ్రీ వెంకట రావు, ఆఫీస్ మరియు సెక్యూరిటీ, గ్యారేజ్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ్ కేసులో ప్రత్యేక న్యాయవాదుల నియామకం పట్ల హర్షం.



**పోడూరు, మే 1,ప్రజాజ్యోతి న్యూస్ :** డ్రైవర్ సుబ్రహ్మణ్యం ,అలాగే మైనర్ బాలుడు అమర్నాథ్ గౌడ్ కేసుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక న్యాయవాదుల్ని ఏర్పాటుచేసి కేసుల పునర్విచారణకు ఆదేశించడం పట్ల తెలుగుదేశం పార్టీ ఆచంట నియోజవర్గ యువ నాయకులు సిర్రా బాలాజీ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ ఇచ్చిన హామీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రెండు కేసులు పునర్విచారణ చేసి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యులేటర్తో చేయిస్తానని ఇచ్చిన హామీ ప్రకారం ఈ రెండు కేసుల్లో ఈ నిర్ణయం తీసుకోవడం కూటమి ప్రభుత్వానికి ఎస్సీ ఎస్టీ, బీసీ ముస్లిం మైనార్టీల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం అన్నారు. జి.ఒ. ఆర్ టి నెం 620 ద్వారా మైనర్ బాలుడు అమర్నాథ్ గౌడ్ హత్యకేసులో వినుకొండకు చెందిన హైకోర్టు న్యాయవాది కావూరి గోపీనాథ్ ను అలాగే వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దగ్గర పనిచేసిన దళిత డ్రైవర్ సుబ్రమణ్యంను దారుణంగా హత్య చేసి శవాన్ని ఇంటికి డోర్ డెలివరీ చేసిన కేసులో రాజమండ్రి చెందిన ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావును జి.ఒ.నెం 538 ద్వారా దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడం సంతోషంగా ఉందన్నారు.ఈ రెండు కేసులు విషయంలో రాష్ట్ర ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేసి హంతకులు వెనకాల ఉన్న అప్పటి అధికార పార్టీ నాయకులను మిగతా ముద్దాయిలను కూడా అరెస్ట్ చేసి బాధితు కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు.

## రేగ పుణ్యగిరి గిరిజనులకు తప్పని డోలిమోత కష్టాలు...



**శృంగవరపుకోట, ప్రజా జ్యోతి న్యూస్, స్టాఫ్ రిపోర్టర్ రాము:** శృంగవరపుకోట మండలం రేగ పుణ్యగిరికి చెందిన పంగి సీతమ్మ అనే గర్భిణీ పురిటికు గురువారం ఉదయం నొప్పులు వచ్చాయి. దీంతో అమె భర్త నర్సింగరావు మరికొందరు సహాయంతో ఎస్. కోటలోని ఆసుపత్రికి డోలుమోతపై తీసుకుని వస్తుండగా మార్గం మధ్యలో అమె ప్రసవించింది. విషయం తెలుసుకున్న ఎస్.కోట జనసేన నేత వి.సన్యాసినాయుడు 108కి కాల్ చేసి ఎస్.కోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలిలించారు. వెంటనే రోడ్డు పనులు వేగవంతం చేయాలని వబ్బిన సన్యాసినాయుడు మరియు గిరిజనలు కోరుతున్నారు..

## మే డే స్ఫూర్తితో ముందుకు సాగుదాం- సిఐటియు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని మే డే ను పురస్కరించుకొని తుగ్గలి లోని ఎండిఓ ఆఫీస్ దగ్గర మరియు జొన్నగిరి గ్రామంలో జెండాను సిఐటియు మండల అధ్యక్షులు, సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు,గురువారం జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల అధ్యక్షులు,రంగస్వామి, సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు,మాట్లాడుతూ కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ షికాగోలోని హే మార్కెట్‌లో చాలామంది కార్మికులు ప్రదర్శన నిర్వహించారని, కానీ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారని,ఈ ప్రదర్శనలో చనిపోయిన కార్మికులకు గుర్తుగా మే డే జరుపుకుంటున్నామని తెలిపారు.మే డే ను స్ఫూర్తిగా తీసుకొని కార్మికులందరూ ఏకదాటిపై వచ్చి కార్మికుల హక్కుల కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులు సిపిఎస్ రద్దు కొరకు, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ కొరకు,ఉపాధ్యాయుల బోధనేతర పనుల రద్దు కొరకు పోరాటం చేయవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. తుగ్గలి లో జరిగిన, కార్యక్రమంలో ఆనందు, దావీదు, శంకర్ ,కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు, మరియు జొన్నగిరిలో మేడే ఉత్సవ కార్యక్రమాలో పాల్గొన్న నాయకులు,రైతు సంఘం నాయకులు భాస్కర్ రెడ్డి, సిఐటియు మండల అధ్యక్షుడు రంగస్వామి, సిపిఎం మండల కన్వీనర్ శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి రంగరాజు మరియు హమాలీలు శ్రీరాములు, సుంకన్న ,అనిల్, ఆంజనేయ వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో వృద్ధురాలు సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి రామానాయుడు.



**పాలకొల్లు మే 1 ప్రజాజ్యోతి న్యూస్ :** పాలకొల్లు మండలం పూలపల్లి గ్రామంలో గురువారం ఉదయం వృద్ధాప్య పించన్ పంపిణీ కార్యక్రమంలో స్వయంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పాల్గొని వృద్ధులకు వితంతువులకు దివ్యాంగులకు పంపిణీ చేసారు.పూలపల్లి లో ఒక వృద్దురాలి ఇంటికెళ్లి, ఆమె సమస్యలు అడిగి తెల్సుకుని అనంతరం పింఛన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ పూలపల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి పాలా శ్రీనివాస్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఎటువంటి లోటుపాట్లు లేకుండా జరుగుతున్నాయని అందుకు పంచాయతీ కార్యదర్శిని అభివృద్ధిస్తున్నామని అన్నారు, అలాగే ఈ పింఛన్లపై ఆధారపడి జీవిస్తున్న ప్రజలకు పంపిణీ కార్యక్రమంలో ఆలస్యం లేకుండా తగిన సమయంలో పెన్షన్లను అందించాలని ఆయన అన్నారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ అంగర రామోహన్, మండల టీడీపీ అధ్యక్షులు కోడి విజయభాస్కర్, గ్రామ కార్యదర్శి పాలా శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి పడతాయి.



ప్రతి ఒక్కరు వేసవి క్రీడ శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యంగా జీవించాలని కోరారు.....,.. మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ రావు విద్యతో పాటు క్రీడలు అవసరం విద్యతోపాటు ప్రతి విద్యార్థికి క్రీడలు కూడా చాలా అవసరమని మండల విద్యాశాఖ అధికారి ధనుంజయ్ రావు అన్నారు గురువారం మండలంలోని కేకే రాజపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అథారిటీ అథ్లెటిక్స్ నేతృత్వంలో నిర్వహించిన వేసవి క్రీడా శిక్షణ కార్యక్రమాన్ని సర్పంచ్ కోరికన వెంకట శివ సాయి సీతారామరాజు చేతుల మీదుగా ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ క్రీడలు వల్ల శారీరిక దృఢత్వం తో పాటు మానసికంగా ఆరోగ్యంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమానికి సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం వై మాలతి మండల స్పోర్ట్స్ ఆర్గనైజర్ నెల్లి వెంకటరమణ స్థానిక నాయకులు వెంకటరావు కత్తిర అశోక్ కుమార్ కోరికన సూరన్నాయుడు వీటి ఇది అప్పన్న ఉపాధ్యాయులు గోపి కోటి మాట్లాడుతూ చదువు సంస్కారం క్రీడలు క్రమశిక్షణ గూర్చి విద్యార్థిని విద్యార్థులకు సూచించారు మే 31వ తేదీ వరకు నెలరోజుల పాటు సాయంత్రం సమయంలో శిక్షణ ఇవ్వటం జరుగుతుందని వారికి అవసరమైనటువంటి సదుపాయాలు కల్పించడం జరిగిందని పి ఈ టి అప్పన్న తెలిపారు

# గుంతకల్లులో వాడవాడలా రెపరెపలాడిన ఏఐటీయుసి ఎర్రజెండా







**ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్**

**గుంతకల్లు మే 1 (ప్రజా జ్యోతి)::** దేశంలో బిజెపి పాలనలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలతో నల్ల చట్టాలు తీసుకొచ్చి కార్మికులను బానిసత్వ సంకెళ్లు వేసేందుకు ప్రయత్నిస్తున్నారని దేశవ్యా ప్తంగా కార్మికులందరూ ఏకమై బిజెపి ప్రభుత్వము నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాల ని లేబర్ కోడును రద్దు చేయాలని కార్మికులందరూ కలిసికట్టుగా రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు. గురువారం 139వ మే డే కార్మిక రోజుని ఏఐటీయూసీ మండలం అధ్యక్షులు తలారి సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజవర్గం సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి గోపీనాథ్ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,26 వ వార్డు సీపీఐ కౌన్సిలర్ బోయ లక్ష్మి పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాత గుంతకల్లు హమాలి కార్యాలయం ఆధ్వర్యంలో ఏఐటియుసి పథకాన్ని ముఖ్య అతిథులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ చేతుల మీదుగా సిపిఐ కార్యాలయం ముందట ఏఐటీయూసీ పతాక ఆవిష్కరించారు. పట్టణంలోని పాత గుంతకల్లు హమాలి కార్యాలయం మిల్లు హమాలి కార్యలయం ,హమాలి కాలనీ లో,మున్సిపల్ కార్యాలయం, బీటి పక్కిరప్ప కాలనీ, ఏఐటియుసి కాలనీ,జిన్నింగ్ హమాలి, ఎస్టేట్ కార్మికుల వైటి చెరువు అమాలి కార్యాలయం ఆర్టీసీ బస్టాండ్ ఆర్టీసీ డిపో దగ్గర హనుమాన్ సర్కిల్ రైల్వే స్టేషన్ దగ్గర తదితరి సంఘాలలో ఆధ్వర్యంలో ఏ ఐ టి యు సి పథకాన్ని నాయకులు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి. జగదీష్ మాట్లాడుతూ...మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాక కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు. పోరాడి సాధించుకున్న 44 చట్టాలను కేంద్రం రద్దు చేసిందన్నారు.రాష్ట్రంలో హక్కుల కోసం ఉద్యమిస్తే, పోరాడితే, ప్రశ్నిస్తే, అక్రమంగా కేసులు పెడుతున్నారని అన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా నిబంధనలన్నీ వారి గుప్పెట్లో పెట్టారని మండిపడ్డారు. ప్రభుత్వ సంపదలను అంబానీ, అదానీలకు దోచి పెడుతున్నారని తెలిపారు. మోడీ చెప్పినట్లుగా జగన్ పాలన సాగిస్తూ.. కార్పోరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టు బెడుతున్నారని అన్నారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలను నరేంద్ర మోడీ తీసుకువస్తు న్నాడని నల్ల చట్టాలను కట్టడి చేసేందుకు కార్మికుల హక్కుల ను సాధించుకునేందుకు మరోసారి కార్మికులంతా ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాత గుంతకల్ హమాలి కార్యాలయంలో సిపిఐ పార్టీ 26వ వార్డు కౌన్సిలర్ లక్ష్మి ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.అదేవిధంగా హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు బి మహేష్ ఆధ్వర్యంలో బీరప్ప గుడి ఆవరణంలో ఇరుసుల పోటీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర ,ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి పిసి కుల్లాయప్ప ఏఐటీయూసీ మండల ఉపాధ్యక్షులు మల్లయ్య ప్రజానాట్యమండలి మండల అధ్యక్ష కార్యదర్శు లు ప్రసాదు ఆటో యూనియ న్ పట్టణ గౌరవాధ్యక్షులు దాసరి శ్రీనివాసులు వెంకట నాయక్ ఆటో యూనియన్ పట్టణ కార్యదర్శి శివ రమేష్ డైమండ్నూర్ బాబా ఫక్రుద్దీన్ నాగార్జున, నాగన్న,రమేష్ , రామాంజనేయులు, చిదాంబరం,లింగ, శంకరప్ప,దౌలా, ఉమర్ భాష ,నందు, మున్సిపాల్ కొండయ్య నరసయ్య,దాస్ ట్రాన్స్పోర్ట్ హమాలీలు గురుస్వామి కోదండ చెన్నకేశవులు మునుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నేడుశృంగవరపు కోట నియోజకవర్గ కేంద్రంలో 139 వ కార్మికదినోత్సవం



**శృంగవరపుకోట ప్రజా జ్యోతి రిపోర్టర్ సురేంద్ర**
కార్మికులుకష్టజీవులు స్కీంవర్కర్లు జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముందుగా చెలికాని ముత్యాలు అధ్యక్షత వహించారు సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మే డే జెండాఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు తమ్మినేని.
సూర్యనారాయణమాట్లాడుతూ 1886 లో అమెరికా చికాగోన గరంలో ఉన్నహే మార్కెట్లోజరిగిన 8 గంటలపనిదినంపోరాటంలోఆనాడు ఆరుగురుకార్మికులు తమ ప్రాణాలను 8 గంటలహక్కులు సాధనకైతృణ పాయంగా వదిలేశారు ఆనాటినుండి ఈనాటివరకుమనకార్మికులుకష్టజీవులుఅనుభవిస్తున్నటువంటి హక్కులు చట్టాలు వాళ్ళ త్యాగాల ఫలితమే నేటి పాలకులు ఆ చట్టాలకు పోరాట ఫలితంగా వచ్చిన 8 గంటల పని దినాన్ని రద్దు చేస్తూ కార్మికుల యొక్క శ్రమను కారు చౌకగా దోచుకుని యజమానులకు కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోర్టులను మోడీ ప్రభుత్వం తీసుకువచ్చింది అదేగాని అమలు అయితే ఇప్పుడు ఉన్నటువంటి కార్మికులు రోజుకి 12 నుంచి 15 గంటలు పనిచేయవలసి వస్తుంది అలాగే కార్మికులు సమ్మె చేసే హక్కును కోల్పోతారు యజమానితో బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారు సంఘం పెట్టుకునే హక్కును కోల్పోతారు వేతనాల కోడ్ అమలు జరిగితే. కార్మికులు కోల్పోయే కొన్ని చట్టాలు వేతనాల చెల్లింపు చట్టం. కనీస వేతన చట్టం బోనస్ చెల్లింపు చట్టం. సమాన పనికి సమాన వేతన చట్టం రద్దు అవుతుందిఇలా చెప్పుకుంటే అనేక చట్టాలను హక్కులను కార్మికులు కోల్పోతున్నారు అందుకనే ఆనాటి కార్మికులు యొక్కపోరాటస్ఫూర్తితో మన కార్మిక వర్గం 8 గంటల పనిది నంతోపాటుకనీసవేతనాలుఉద్యోగ భద్రత సమానపనికిసమానవేతనం గ్రాట్యుటిసాధనకై.కాంట్రాక్ట్%ఉ%ఔట్సోర్సింగ్. కంటిన్జెన్సీ. స్కీం వర్కర్స్.గా ను రకరకాల ముద్దు పేర్లు చెప్పి పాలక ప్రభుత్వాలు యజమానులు శ్రమ దోపిడీకి పాల్పడుతున్నారు దీనినుంచివిముక్తికైహక్కులసాధనకైఐక్యపోరుకిసిద్ధంకావాలని. అలాగే వ్యవసాయరంగంలోకూడాఅనేకమార్పులు తీసుకొచ్చి రైతాంగాన్ని నిర్వీర్యం చేస్తుంది బిజెపిప్రభుత్వం రైతువ్యతిరేకనల్లచట్టాలనుఅమలు చేసేందుకు అనేక అడ్డదారులు తొక్కుతుంది ఇప్పటికే ఢిల్లీలో రైతన్నలు తమ హక్కుల కోసం పోరాటం చేపడితే ఆ పోరాటంలో 783 మందికిపైగా రైతన్నలను మోడీ మంది బలంతో సైన్యాన్ని ఉపయోగించి చంపించాడు మోడీ తన మిత్రులైనఆదానిఅంబానీ లా ప్రయోజనాలకోసంఎలాంటిమారణ హెూమానికైనా వెనుకాడడు రైతన్న కోరేదిఏంటిపండించేపంటకుగిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతన్నలు పండించేఆహారధాన్యాలనునిలువచేసుకునేందుకు కోల్డ్ స్టోరేజీలు ప్రతి మండలాల్లోఏర్పాటుచేయాలి రైతన్నల పండించే పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి సోమనధర్ కమిటీ సిఫార్సులు అమలు చేయాలి రైతన్నలకు సబ్సిడీ రుణాలు మరియు విత్తనాలు ఎరువులు వ్యవసాయక యంత్రాలు వాటి విడుభాగాలు సబ్సిడీకి ఇవ్వాలి. ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రభుత్వఆధీనంలో నేకొనసాగించాలిప్రభుత్వఆస్తులను విదేశీ స్వదేశీ కార్పొరేటర్ శక్తులకు అప్పజెప్పరాదు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి నిధులుఎక్కువకేటాయించిపటిష్టంగాఅమలుచేయాలిఉపాధికూలీలకుకనీసరోజుకూలి600రూపాయలు ఇవ్వాలి జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికిఏడాదిలో200రోజులుపనిదినాలుకల్పించాలిప్రభుత్వభూములుసాగుచేసుకుంటున్నారైతులందరికీపట్టాలుమంజూరుచేయాలిఅటవీహక్కుచట్టానికితూట్లుపడవకుండా అటవీ హక్కుచట్టాన్నిప్రతిష్టంగా అమలు చేయాలి ప్రతి గిరిజన కుటుంబానికి పది ఎకరాలు భూమి ఇవ్వాలి పై తెలిపిన వన్ని సాధించుకోవాలన్నా అవి అమలు అవ్వాలన్న భూమిపైనపరిశ్రమల్లో నుపనిచేసి.ఉత్పత్తి సృష్టించే కష్టజీవులు శ్రామికు లలితా ఐక్యమై పోరాడి సాధించుకోవాలి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశ మధ్యాహ్న భోజన కార్మికులు క్వారి కార్మికులు భవన నిర్మాణ కార్మికులు ఆటో కార్మికులు పారిశుద్ధ్య కార్మికులు గ్రామ సేవకులు ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలు మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు

# మేడే సందర్భంగా 15 చోట్ల సీఐటీయూ జెండా ఆవిష్కరణ




**గుంతకల్లు మే 1 (ప్రజాజ్యోతి):** ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో మేడే కార్మికుల దినోత్సవం సందర్భంగా గుంతకల్లు పట్టణంలో 15 చోట్ల సీఐటీయూ జెండా ఆవిష్కరణ చేసి అనంతరం కొత్త బస్టాండ్ నుండి ప్రధాన రహదారుల మీదుగా గాంధీ సర్కిల్ వరకు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికుల భారీ ర్యాలీ నిర్వహించడం జరిగినది.ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆర్. వి నాయుడు, సీఐటీయూ పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజు, సిఐటియు మాజీ నాయకులు మారుతి ప్రసాద్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతుర్ పరమేష్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా జరుగుతు న్న కార్యక్రమంలో భాగంగా గురువారం గుంతకల్లు పట్టణంలో నిర్వహిస్తున్నా మని ముఖ్యంగా అనేక వందలాది మంది ప్రాణాలు అర్పించి జైలుకు వెళ్లి సాధించుకున్న ఎనిమిదిగంట ల పని విధానానికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలు తీసుకొని వస్తున్నదని, కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను కేవలం నాలుగు కార్మిక కోడ్లుగా కుదిస్తున్నదని ఈ చట్టాల వలన కార్మికుల హక్కులు కాలరాస్తున్నరని, కనీస వేతన చట్టం అమలయ్య పరిస్థితి ఉండదని,ఎనిమిది గంటల పని దినం ఉండదని,కార్మిక సమస్యల కోసం నిరంతర పోరాటాలు కొనసాగించాలని, మే 20 న కార్మిక హక్కుల కోసం 4లేబర్ చట్టాలు రద్దు కోసం దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించబోతున్నామని ప్రతి కార్మికుడు ఈ సమ్మెలో పాల్గొనాలని కేంద్రం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొనివచ్చే విధంగా మన పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కుల ను కాపాడుకోవాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునివ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు నాయకులు కె నరసయ్య, ఎస్కేయం బాషా, అంగన్వాడీ యూనియన్ రేష్మ, గంగ, యుటిఎఫ్ రాఘవ,తిమ్మప్ప,జగదీష్, కసాపురం రమేష్, వై టి సి రమేష్,ఉల్లిగప్ప,జాకీర్, చంద్ర,ఓబులేసు,రాము నాయక్, షాష, ఆటో యూనియన్ హరి,లోకు, ధనుంజయ హమాలీలు భావనిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైవే ప్రాజెక్టులకు అడగడుగునా అడ్డంకులు
# భూసేకరణలో ప్రధాన ఇబ్బందులు

రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణంలో భూసేకరణ ప్రధాన అడ్డంకిగా మారింది. వివిధ కారణాలతో క్షేత్రస్థాయిలో ఏర్పడుతున్న ఇబ్బందుల ఫలితంగా భూసేకరణ ఎక్కడికక్కడ పెం డింగ్‌లో ఉంటోంది. ఫలితంగా హైవేల నిర్మాణంలో పెద్దగా పురోగతి కనిపించడం లేదుపలు హైవే ప్రాజెక్టులకు భూసేకరణ ఆలస్యం వల్ల పనులు చేపట్టేందుకు ఇబ్బంది అవుతోందని ఇప్ప టికే పలుమార్లు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలతో పేర్కొన్నారు.అటవీశాఖ అనుమతుల జాప్యం కారణంగా సుమారు 10 ప్రాజెక్టులు పెండింగ్‌లో ఉన్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాము వెంటనే ప్రారంభిస్తామని తెలిపారు. రాష్ట్రంలో రూ.4,891 కోట్లతో 233 కి.మీ మేర చేపట్టిన 7 హైవే ప్రాజెక్టులను ఇప్పటికే కేంద్రం మంజూరు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లోని భూపాలపట్నం నుంచి వరంగల్, హైదరాబాద్ మీదుగా కొడంగల్ (రావులపల్లి) వరకు ఉన్న ఎన్‌హెచ్163 హైవే పరిధిలో హైదరాబాద్ నుంచి మన్నెగూడ వరకు రోడ్డు కు ఇరువైపులా ఉన్న పర్యావరణ ఇబ్బందుల కారణంగా పనులు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నా యి. ఫలితంగా నగరం నుంచి చేవెళ్ల, వికారాబాద్, పరిగి, తాండూర్, కొడంగల్, బీజాపూర్ వెళ్లే వారికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మహారాష్ట్రలోని దౌండ్ నుంచి ఒడిశాలోని కోరాపుట్ వరకు ఉన్న ఎన్ హెచ్ 63 పరిధిలో నిజామాబాద్, జగిత్యాల, మంచిర్యాల జిల్లాల్లో 131 కి.మీ మేర హైవే విస్తరణ పనులు సాగుతున్నాయి. 554 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..206 హెక్టార్లకు ముసాయిదా అవార్డులు సిద్ధం చేశారు. మరో 287 హెక్టార్లకు అవార్డులు సిద్ధం చేయాల్సిఉంది. ఈ సెక్షన్‌లో పలుచోట్ల భూములపై కోర్టు కేసులు నడుస్తున్నాయి.నాగ్‌పూర్ నుంచి విజయవాడ వరకు నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ హైవే (ఎన్‌హెచ్163జీ)ను ప్రత్యేక ఎకనామిక్ కారిడార్ చేయాలనే తలంపుతో కేంద్రం ఏర్పాటు చేసింది. అయితే ఈ హైవే పరిధిలోని ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, భూపాలపల్లి, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పరిధిలో సుమారు 280 కిమీ మేర గ్రీన్‌ఫీల్డ్ హైవే పనులు జరుగుతుండగా..1,394 హెక్టార్ల భూసేకరణ అవసరం కాగా..ఇప్పటివరకు 1,056 హెక్టార్ల



భూసేకరణ మాత్రమే పూర్తయింది.జగిత్యాల, కరీంనగర్, వరంగల్, ఖమ్మం మధ్య ఉన్న ఎన్‌హెచ్-563పరిధిలో హైవే విస్తరణ పనుల కోసం 250 హెక్టార్ల భూసేకరణకుగాను 211 హెక్టార్ల భూసేకరణ పూర్తయింది. మిగతా భూసేకరణ కోసం అధికారులు ప్రయత్ని స్తున్నారురీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం కోసం 1,920 హెక్టార్ల భూసేకరణ చేయాల్సి ఉండగా..1,689 హెక్టార్ల భూసేకర ణకు అవార్డులు చేసి ఎన్‌హెచ్ అధికా రులకు పంపించారు. ఇంకా సుమారు 12శాతం భూసేకరణ పూర్తయితే ఒకేసారి మొత్తం పనులు చేపట్టేందుకు అవకాశం లభిస్తుంది. రూ.18,772 కోట్లతో చేపట్టే ఉత్తర భాగం పనులను త్వరగా చేపట్టాలని ఇప్పటికే కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఉపరితల కేంద్ర రవాణా శాఖ మంత్రి గడ్కరీని కోరారు. ఇప్పటికే పంటసాగు చేస్తున్న భూములను భూసేకరణలో భాగంగా ఇచ్చేందుకు రైతులు ఒప్పుకోవడం లేదు. కొన్ని చోట్ల పట్టాదారులు అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారింది. మార్కెట్‌లో ఎకరా ధర రూ.50లక్షల నుంచి రూ.4కోట్ల వరకు పలికేచోట భూసేకరణకు ప్రభుత్వం ఇచ్చే రూ.10 లక్షలకు రైతులు, భూముల యజమానులు ఒప్పుకోవడం లేదు. ధర పెంచాలని కోరుతున్నారు. మరికొందరు భూములను ఇచ్చేందుకు ససేమిరా అంటూ కోర్టుల్లో కేసులు వేస్తున్నారు. మరికొందరు రైతులు మాత్రం భూసేకరణకు ఒప్పుకుంటున్నా తమకు మరోచోట అంతేస్థాయిలో భూములు కావాలని కోరుతున్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ రానున్నారు. ఈ నేపథ్యంలో భూసేకరణను వేగవంతం చేస్తూ ఆయనతో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులపై చర్చించేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం లభిస్తుంది. రాష్ట్రంలో చేపడుతున్న పలు జాతీయ రహదారుల ప్రాజెక్టుల్లో భూసేకరణలో ఏర్పడిన ఇబ్బందులను తొలగించేందుకు సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. భూసేకరణలో వెనకబాటుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది.

# కండిషన్ల తిరకాసులు

**వరంగల్ :** ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటే.. ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. విడతల వారీగా నగదును లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలో వేస్తోంది. అయితే.. ప్రభుత్వం రూ.5 లక్షలకు తోడు.. ఇంకా కొంచెం డబ్బులు కలిపి మంచిగా ఇల్లు కట్టుకోవాలని చాలామంది అనుకున్నారు. కానీ.. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోపే నిర్మించుకోవాలని ప్రభుత్వం షరతు పెడుతుండటంతో.. లబ్ధిదారులు అయోమయానికి గురవుతు న్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా మొదటి విడతగా రాష్ట్రంలో 70 వేల 122 ఇళ్లకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఇందులో 2వేల 830 మంది లబ్ధిదారులు పునాదిని పూర్తి చేసుకున్నారు. సుమారు 280 మందికిపైగా 600 చదరపు అడుగులకుపైగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టారు. దీన్ని గుర్తించిన అధికారులు మొదటి విడత బిల్లు రూ.లక్ష విడుదలకు నిరాకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునాదిలో మార్పులు చేసుకుంటేనే బిల్లులు అందిస్తామని స్పష్టం చేస్తున్నారు.ఈ పథకంలో భాగంగా సొంత స్థలాలు ఉన్నవారు తమకు నచ్చిన విస్తీర్ణంలో నిర్మాణాలు చేసుకోవచ్చని, ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తామని ప్రభుత్వం పలు సందర్భాల్లో వెల్లడించింది. ఇందిరమ్మ మోడల్ ఇళ్లను లబ్ధిదారులకు అందుబాటులో ఉంచింది. ఎలాంటి నిబంధనలను పెట్టబోమని స్పష్టం చేసింది. కానీ తాజాగా అధికారులు 400 నుంచి 600 చదరపు అడుగుల మధ్యలోనే ఇంటిని నిర్మించుకోవాలని పదేపదే చెబుతుండడం తో లబ్ధిదారులు ఆందోళనకు గురవుతున్నారు.ప్రభుత్వం ఇచ్చే రూ.5 లక్షలు కాకుండా.. తాము కూడా ఇంటికి అదనంగా ఖర్చు చేసుకుంటున్నామని, ఇప్పుడు నిబంధనలు విధిస్తే ఎలా అని లబ్ధిదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. 600 చదరపు అడుగులు దాటితే బీపీఎల్ పరిధిలోకి రారని అధికారులు వివరిస్తున్నారు. పేదల ఇళ్లను 400 చదరపు అడుగుల్లోనే నిర్మించాలని.. ప్రభుత్వం అదనంగా 200 చదరపు అడుగులకు పెంచిందని గృహ నిర్మాణ శాఖ చెబుతోంది. 5వ తేదీలోపు ఇందిరమ్మ ఇళ్ల రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇంటి నిర్మాణం 400 నుంచి 600 చదరపు అడుగుల లోపు ఉండాలనే నిబంధనను విస్తృతంగా ప్రచారం చేయాలని.. క్షేత్రస్థాయి అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశాలు ఇస్తున్నారు. నిబంధనల ప్రకారం కాకుండా.. నచ్చినట్టు కట్టుకుంటే బిల్లులు



రావనే విషయంపై అవగాహన కల్పించాలని సూచిస్తున్నారు.

**తాపీ మేస్త్రీలకు ఫుల్ డిమాండ్**

ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో సమస్యలు ఎదురవుతున్నాయి. కచ్చితంగా లక్ష్యాన్ని చేరుకోవాలని అధికారులపై ఒత్తిడి పెరిగింది. అయితే ఈ పథకం ముదుకు సాగాలంటే.. భవన నిర్మాణ పనులు చేపట్టే తాపీ మేస్త్రీలు కీలకం. కానీ ప్రస్తుతం సరిపడా లేరు. దీంతో ప్రభుత్వ ఆదేశంతో అధికారులు దృష్టిపెట్టారు. గ్రామాల్లో కొరత ఉండటంతో.. ఎంపిక చేసిన కొందరికి శిక్షణ ఇప్పించేందుకు కసరత్తు చేస్తున్నారు.యువత అన్ని రంగాల్లో పని చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. కానీ భవన నిర్మాణ రంగానికి వచ్చేసరికి విముఖత కనబరుస్తున్నారు. దీంతో శిక్షణ ఇప్పించడం కూడా అధికారులకు కష్టంగా మారుతోంది. అయినా కొందరిని ఎంపిక చేసి.. నిర్మాణ పనుల్లో ఎదురయ్యే ఆటంకాలు, మెలకువలు ఇతర అంశాలపై నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం రూ.5 లక్షలు ఇస్తోంది. ఆ ఖర్చుతోనే దృఢమైన నిర్మాణం ఎలా చేపట్టాలి, పునాది ఎలా ఉండాలి, సిమెంటు, ఇసుక, కంకర ఎంత పరిమాణంలో వినియోగించాలి, గోడ గట్టిగా ఉండాలంటే ఏంచేయాలి, స్లాబ్‌లో ఇనుము ఎంత వాడాలి ఇతర అంశాలపై అయిదు రోజులపాటు భోజన సౌకర్యంతో శిక్షణ ఇప్పించనున్నారు. ఇందిరమ్మ ఇళ్లే కాకుండా.. భవిష్యత్తులో ఇతర ప్రైవేటు భవన నిర్మాణాల్లోనూ వీరికి ఉపాధి లభించేలా చేస్తామని అధికారులు భరోసా ఇస్తున్నారు.కొరత లేకుండా చేసేందుకు మహిళా తాపీమేస్త్రీలను కూడా ప్రభుత్వం రంగంలోకి దించుతోంది. తొలిసారిగా మహబూబ్ నగర్ జిల్లాలో 40 మంది మహిళలు తాపీ మేస్త్రీలుగా శిక్షణ తీసుకున్నారు. వీరికి కూడా న్యాక్ ఆధ్వర్యంలోనే శిక్షణ ఇచ్చారు. గతంలో భవన నిర్మాణ కూలీలుగా పనిచేసిన అనుభవం ఉన్న మహిళలను ఎంపిక చేశారు. వీరికి తక్కువ బడ్జెట్‌లో ఇంటిని ఎలా నిర్మించాలో శిక్షణలో వివరించారు.తెలంగాణతో పోలిస్తే.. ఆంధ్రాలో తాపీ మేస్త్రీలు ఎక్కువగా ఉంటారు. ముఖ్యంగా ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో ఎక్కువ మంది ఉంటారు. ఇప్పటికే హైదరాబాద్ సహా.. తెలంగాణ లోని పలు జిల్లాల్లో వీరు పని చేస్తున్నారు. ఇందిరమ్మ ఇండ్లకు తాపీ మేస్త్రీల కొరత రావడంతో.. ప్రస్తుతం వీరికి డిమాండ్ పెరిగింది. ఆంధ్రా సరిహద్దు జిల్లాల్లో కొందరు లబ్ధిదారులు ఇప్పటికే వీరిని సంప్రదించారు. ఖమ్మం, నల్గొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఆంధ్రా ప్రాంతానికి తాపీ మేస్త్రీలు పనులు చేస్తున్నారు.

## ఫెయిల్ అయిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి:
## జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** సప్లమెంటరీ లో 100% ఉత్తీర్ణత సాధించాలి. గత పది యేండ్లుగా ఫెయిల్ అయిన విద్యార్థులు డాటా సేకరించాలి అందరూ పరీక్ష రాసేలా చూడాలి. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. పదవ తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి సప్లమెంటరీలో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మండల విద్యాధికారులను ఆదేశించారు. పదవ తరగతి ఫలితాలు, విద్యాశాఖలో భవిష్యత్తు కార్యాచరణ పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల విద్యాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాలలో చదివిన 6,200 మంది విద్యార్థుల్లో 5995 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ఫెయిల్ అయిన 205 మంది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వచ్చే నెలలో జరగనున్న సప్లిమెంటరీ పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా శ్రద్ధ వహించాలని ఆదేశించారు. అదేవిధంగా 2015 నుండి ఇప్పటివరకు పదో తరగతిలో సబ్జెక్టుల వారీగా ఫెయిల్ అయిన విద్యార్థుల డాటా సేకరించాలన్నారు. ఇప్పటివరకు ఉత్తీర్ణత సాధించలేని, పరీక్ష ఫీజు చెల్లించకుండా ఉండిపోయిన వారి వివరాలు సేకరించి వారందరితో పరీక్ష ఫీజు చెల్లించేలా చూడాలని అన్నారు. ఫెయిల్ అయిన సబ్జెక్టుల్లో ప్రాక్టీస్ చేయించి వారంతా రానున్న సప్లమెంటరీలో పాస్ అయ్యేలా, ఉన్నత చదువు కొనసాగించేందుకు అవకాశం వచ్చేలా చూడాలని అన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు శాతాన్ని పెంచాలని సూచించారు. ఈ ఏడాది పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు 96.69 శాతం మంది ఉత్తీర్ణత సాధించిన విషయాన్ని వారికి తెలియజేయాలని అన్నారు. మండల విద్యాధికారులు అన్ని పాఠశాలలను సందర్శించి అక్కడ కావలసిన సౌకర్యాల నివేదికను సమర్పించాలని అన్నాను. విద్యార్థులు తక్కువ, ఎక్కువ ఉన్న పాఠశాలలను గుర్తించి ఫర్నిచర్ సర్దుబాటు చేయాలని సూచించారు.

## సచివాలయం సిబ్బంది పై కలెక్టర్ ఆగ్రహం

**విధి నిర్వహణలో అలసత్వం చేస్తే చర్యలు తప్పవు**

**కలెక్టర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్**





**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రతీ ఒక్కరూ అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దిన్ కర్ పుండ్కర్ హెచ్చరికలు జారీ చేశారు. గురువారం జి సిగడాం మండలం వాంగ్రంగి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా ఫింఛన్ల పంపిణీ పనితీరు పై ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఫించన్ దారుల ఇంటికి వెళ్లి సిబ్బంది పంపిణీ చేసిన నగదు పై ఆరా తీశారు. గ్రామంలో ప్రధాన రహదారిపై ఇల్లు నిర్మాణాలు , కాలువాలపై ఉన్న అడ్డంకులు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శి వడగా గౌరీ శంకర్ రావు కు ఆదేశాలు జారీ చేశారు. రోడ్డుకు ఇరు వైపులా ఇంటి సామాగ్రి వేస్తే వాహనాలు ఎలా వెళ్తాయని వీటిని తక్షణమే తొలగించాలని సూచించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన ఇంకుడు గుంతలు నిర్మాణం,వాటి వినియోగాన్ని పరిశీలించారు. ప్రతీ ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని ఏ .పి. ఓ సోమ సత్యన్నారాయణ కు సూచించారు. పారిశుధ్యం లోపం ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క సచివాలయం ఉద్యోగి యంత్రంలా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజు , సర్పంచ్ సాకేటి నాగరాజు , మాజీ సర్పంచ్,బీజేపీ నాయకులు బూరాడ వెంకట రమణ , తహసీల్దార్ ఎం శ్రీకాంత్ , మండల పరిషత్ ఏ. ఓ రామకృష్ణ , ఏపిఎం రెడ్డి రామకృష్ణ , ఆర్ డబల్యూ.సి ఎ.ఈ కుసుమ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ వికాస పథకం
## కేటగిరి 1, 2లకు పూర్ రెస్పాన్స్

**కరీంనగర్ :** రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడానికి.. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం కింద లబ్ధిదారులకు రాయితీపై రుణాలు ఇవ్వనున్నారు. ఆ రుణాలతో సొంతంగా వ్యాపారాలను ప్రారంభించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. ఈ పథకానికి సంబంధించి ఇప్పటికే దరఖాస్తుల ప్రక్రియ పూర్తయ్యింది. జూన్ 2న మంజూరు పత్రాలు ఇవ్వనున్నారు.ఈ పథకానికి సంబంధించి తొలుత కేటగిరీ 1, 2 కింద రుణాలు మంజూరు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ కేటగిరీల్లో ఆశించిన దానికంటే తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. దీంతో అందరు దరఖాస్తుదారులకు లబ్ధి చేకూరేలా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. కేటగిరీ-1 కింద వంద శాతం రాయితీతో రూ.50 వేల విలువైన యూనిట్లు, కేటగిరీ-2 కింద 90 శాతం రాయితీతో రూ.లక్ష విలువైన యూనిట్లు మంజూరు కానున్నాయి.రాజీవ్ యువ వికాసం పథకానికి మొత్తం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ లబ్ధిదారులు 16.23 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఇందులో 1.32 లక్షల దరఖాస్తులు కేటగిరీ-1, 2 కింద వచ్చాయి. ఈ కేటగిరీల కింద 2.8 లక్షల మందికి సహాయం చేయాలన్నది లక్ష్యం. ఇందుకోసం ప్రభుత్వం అనుమతులు కూడా మంజూరు చేసింది. కానీ దరఖాస్తులు ఆశించిన దాంట్లో సగం కూడా రాలేదు.ఎస్టీ కార్పొరేషన్ పరిధిలో రెండు కేటగిరీల కింద దాదాపు 62 వేల మందికి లబ్ధి చేకూర్చాలని భావిస్తే.. 4 వేల మంది కూడా దరఖాస్తు చేసుకోలేదు. ఈబీసీ కేటగిరీలోనూ 33 వేల మందికి లక్ష్యంగా పెట్టుకుంటే.. 2,500 దరఖాస్తులు కూడా రాలేదు. మొత్తంగా అన్ని కార్పొరేషన్ల పరిధిలో కేటగిరీ-1, 2 కింద నిర్ణయించిన లక్ష్యంలో సగం దరఖాస్తులు కూడా రాలేదు. ఈ నేపథ్యంలో.. ఈ కేటగిరీల కింద దరఖాస్తు చేసినవారికి రుణాలిచ్చి.. మిగతా నిధుల్ని కేటగిరీ-3, 4 రుణాల కింద సర్దుబాటు చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ పథకం కింద రూ.4 లక్షల విలువైన యూనిట్ల కోసం దరఖాస్తులు అత్యధికంగా వచ్చాయి.

## జవాన్లకు సన్ స్ట్రోక్

**ఖమ్మం :** కర్రె గుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని ఈ ప్రాంతంలో మావోయిస్టు అగ్రనేత హిడ్మాతో పాటు పలువురు ముఖ్యమైన నేతలు తలదాచుకున్నారన్న సమాచారంతో.. భద్రతా బలగాలు విస్తృతమైన గాలింపు చర్యలు చేపట్టాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే పలువురు మావోయిస్టులు హతమయ్యారు. తాజాగా.. జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. అయితే ఈ విషయాన్ని పోలీసులు అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.భద్రతా బలగాలు డ్రోన్లు, హెలికాప్టర్లను ఉపయోగిస్తూ అణువణువు గాలిస్తున్నాయి. గ్రేహౌండ్స్, ఛత్తీస్‌గఢ్ డీఆర్జీ, సీఆర్పీఎఫ్ వంటి వివిధ దళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నాయి. మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించేందుకు బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్‌లు కూడా రంగంలో ఉన్నాయి. ఈ ప్రాంతం మావోయిస్టులకు సురక్షితమైన స్థావరంగా ఉండటంతో.. భద్రతా బలగాలు అడుగడుగునా అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. ఆపరేషన్ ముగిసే వరకు ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి కొనసాగే అవకాశం ఉంది.దాదాపు 10 వేల మందికి పైగా భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం అడవుల్లో కూంబింగ్ చేస్తున్నాయి. సోమవారం రాత్రి నుంచే కర్రె గుట్టలను అన్నీ వైపులా చుట్టుముట్టాయి. కర్రె గుట్టల చుట్టూ తూర్పున భద్రాద్రి- కొత్తగూడెం జిల్లా చర్ల, దక్షిణాన ములుగు జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలు, ఉత్తరాన పూజారి కాంకేర్, పశ్చిమాన ఇంద్రావతి నది ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగుతున్నది.అయితే గత మూడు రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ములుగు జిల్లాలో 40 నుంచి 44 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. బండరాళ్ల కారణంగా మరో రెండు, మూడు డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరుగుతాయని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే 40 మందికి పైగా వడదెబ్బకు గురికాగా, ఆర్మీ హెలికాప్టర్‌లో దగ్గర్లోని వెంకటాపురం, భద్రాచలం ప్రభుత్వ హాస్పిటళ్లకు తరలించారు. కొందరిని రోడ్డు మార్గాన వరంగల్‌కు పంపించి చికిత్స అందిస్తున్నారు.కర్రె గుట్టల్లో కూంబింగ్ చేయడం అతి పెద్ద సవాల్ అని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు. గతేడాది జులైలో కూడా గుట్టల పైకి కూంబింగ్‌కు వెళ్లిన భద్రతా బలగాలు.. ప్రతికూల వాతావరణంతో ఉక్కిరిబిక్కిరి అయ్యాయి. ఓవైపు ఎండ, మరోవైపు వానలో గుట్టలు ఎక్కుతూ దిగుతూ నాలుగు రోజుల పాటు 60 కిలోమీటర్ల దూరం నడిచారు. ఈ క్రమంలో జవాన్లు నడవలేని



# 'హిట్ 3'లోని వయెలెన్స్‌ని ఎంజాయ్ చేస్తారు

"హిట్ ఫ్రాంచైజీలో వచ్చిన 'హిట్: ది ఫస్ట్ కేస్, హిట్: ది సెకండ్ కేస్' రెండూ కూడా ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్స్. 'హిట్: 3'లో యాక్షన్, వయొలెన్స్ కథ డిమాండ్‌ని బట్టి వచ్చాయి. ఇది రెగ్యులర్ సినిమాల్లా ఉండదు. సహజంగా కుదిరిన కొన్ని అంశాలు విజిల్స్ వేయించేలా ఉంటాయి" అని హీరో నాని చెప్పారు. శైలేష్ కొలను దర్శకత్వంలో నాని, శ్రీనిధీ శెట్టి జంటగా నటించిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్'. యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా నేడు పాన్ ఇండియా స్థాయిలో విడుదలైంది. ఈ సందర్భంగా నాని పంచుకున్న విశేషాలు. 'హిట్ 3' షూటింగ్ కోసం దేశమంతా తిరిగాం. అలాగే ప్రమోషన్స్ కోసం కూడా దేశం మొత్తం తిరిగాం... ఆడియన్స్ నుంచి మంచి స్పందన వచ్చింది. 'హిట్ 3' చూడాలని వారు ఫిక్స్ అయిపోయారు. సినిమా విడుదల కాక ముందే అలాంటి ఒక ?పాజిటివ్ వైబ్ రావడం చాలా హ్యాపీగా ఉంది. ఈ చిత్రంలోని వయొలెన్స్ డిస్టర్బ్ చేసేలా ఉండదు. 'సలార్' సినిమాలోని యాక్షన్‌ని ఎంజాయ్ చేసినట్లు 'హిట్ 3' యాక్షన్‌ని కూడా ఎంజాయ్ చేస్తారు. చిన్నపిల్లలు ఈ సినిమా చూడొద్దనే 'ఎ' సర్టిఫికెట్ ఇచ్చారు. నా కొడుక్కి కూడా ఈ మూవీ చూపించను. ఈ సినిమా నేనే చేయడానికి కారణం ఏంటి? అనేది సినిమా చూస్తున్నప్పుడు ప్రేక్షకులకే అర్థం అవుతుందని భావిస్తున్నాను. వయొలెంట్ సినిమాలు చేయడాన్ని నేను ట్రాన్స్‌ఫర్మేషన్‌గా చూడటం లేదు. ప్రతి సినిమానీ కొత్త జానర్‌లో చేయాలని ప్రయత్నం చేస్తాను. 'జెర్సీ, హాయ్ నాన్న, దసరా'... ఇప్పుడు 'హిట్ 3'... ఇవన్నీ వైవిధ్యమైన జానర్లలో చేసిన సినిమాలే. 'హిట్ 3' వైవిధ్యమైన జానర్ సినిమా. అన్ని వర్గాలు అని కాకుండా ఓ వర్గం ప్రేక్షకులను మెప్పించినా కచ్చితంగా సినిమా బ్లాక్ బస్టర్ అవుతుంది. నేను నా పనిని చాలా ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు రా అండ్ ఇంటెన్స్ క్యారెక్టర్స్ చేయడం కష్టంగా అనిపించదు. శైలేష్ కొలను 'హిట్' లాంటి ఇంటెన్స్ యాక్షన్ సినిమాలు తీస్తున్నాడు కానీ, తన మాటల్లోనే జోకులు పేలిపోతుంటాయి. తనకి ఒక మంచి కామెడీ స్క్రిప్ట్ రాయమని చెప్పాను. ఈ మధ్య ప్రేక్షకులు థియేటర్స్‌కి రావడం లేదని తరచుగా వింటున్నాం. ఆ మాట తప్పు. వారిని థియేటర్లకు రప్పించే కంటెంట్‌తో సినిమాలు తీయడం మేకర్స్ బాధ్యత. 'హిట్ 3' అడ్వాన్స్ టికెట్ బుకింగ్స్ చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మన సినిమా మాత్రమే హిట్ కావాలనుకోవడం తప్పు. అన్ని సినిమాలు బాగా ఆడితేనే మన సినిమా ఇంకా బాగా ఆడుతుంది. ఇండస్ట్రీలోని వారందరూ అన్ని సినిమాలూ హిట్టవ్వాలని కోరుకోవాలి.. అప్పుడే ఇండస్ట్రీ బాగుంటుంది. ఇక చిరంజీవిగారి అభిమాని అయిన నేను ఆయనతో సినిమా నిర్మించనున్నానంటే ఇంకా జీర్ణించుకోలేకపోతున్నా (నవ్వుతూ).. ఇదొక ప్రౌడ్ మూమెంట్. శ్రీకాంత్ ఓదెల చెప్పిన కథ చిరంజీవిగారికి నచ్చడంతో ఆయన చేసేందుకు ఒప్పుకున్నారు. నా తర్వాతి సినిమా 'ప్యారడైజ్' కూడా సరికొత్త కథాంశంతో ఉంటుంది.

## దాని మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని ఉంది.. కాని ఎందుకు ఈ గొడవలు అంటున్న బన్నీ వాసు



అల్లు కాంపౌండ్ సపోర్ట్‌తో నిర్మాతగా మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు బన్నీ వాసు. నిర్మాతగా ఆయన తీసే సినిమాలకి ప్రేక్షకాదరణ బాగానే ఉంటుంది. ఇక సినిమా ప్రమోషన్స్ సమయంలో ఆయన చేసే కామెంట్స్ కొన్ని వివాదాస్పదం కూడా అవుతుంటాయి. తాజాగా బన్నీ వాసు శాంతి సందేశం నెట్టింట హాట్ టాపిక్‌గా మారింది. తన సోషల్ మీడియా పేజ్‌లో బన్నీ వాసు.. ఓ విషయం మీద గట్టిగా రియాక్ట్ అవ్వాలని అనిపిస్తుంది. కాని ఇప్పుడు ఎందుకీ గొడవలు . శాంతి.. శాంతి.. శాంతి..!' అంటూ పోస్ట్ పెట్టారు. దీంతో ఆయన దేనిపై తన అసహనాన్ని వెళ్లగక్కారనే దాని గురించి సోషల్ మీడియాలో చర్చ సాగుతోంది. బన్నీ వాస్ ఏ అంశంపై ఇలాంటి కామెంట్ చేశారా అనే దానిపై చర్చ నడుస్తుంది.. అయితే.. ఇటీవల సింగిల్ ట్రైలర్‌లో కొన్ని డైలాగ్స్ వివాదానికి దారి తీయగా.. దీనిపైనే ఆయన పోస్ట్ పెట్టారని కొందరు ముచ్చటించుకుంటున్నారు. సింగిల్ మూవీ డైలాగ్ వివాదం ఏంటంటే ట్రైలర్‌లో.. శ్రీవిష్ణు 'శివయ్యా..' అని అరుస్తూ ఉంటాడు. దానిపై విష్ణు అసంతృప్తిగా ఉన్నారనే టాక్ వినిపించింది. అందుకు కారణం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ కన్నప్ప టీజర్‌లో ఆయన శివయ్య అని గట్టిగా అరిచారు. దానిపై తెగ ట్రోలింగ్ నడిచింది. దానిని బేస్ చేసుకొనే సింగిల్' ట్రైలర్‌లోనూ శ్రీ విష్ణు 'శివయ్యా' అంటూ వెటకారం చేసేలా అరవడం , ట్రైలర్ చివర్లో 'మంచు కురిసిపోతుందని' అంటూ శ్రీవిష్ణు డైలాగ్ చెప్పడం కూడా కొంత వివాదాస్పదం అయింది. వివాదం ముదురుతుంది అనుకున్న సమయంలో శ్రీ విష్ణు వీడియో విడుదల చేస్తూ.. కన్నప్ప టీమ్ మేము వాడిన డైలాగ్స్ కి హర్ట్ అయ్యారని తెలిసింది. అది కావాలని చేసింది కాదు. తప్పుగా కన్వే కావడంతో వెంటనే మేము స్పందించి ఆ డైలాగ్స్ తీసేస్తున్నాము. ఆ డైలాగ్స్ సినిమాలో కూడా ఉండవు. హర్ట్ చేద్దామనే ఉద్దేశం అయితే లేదు. ప్రజెంట్ జనరేషన్ వాడే సినిమా రిఫరెన్స్ లు, మీమ్స్ సినిమాలో ఎక్కువగా ఉన్నాయి. ఆ ప్రాసెస్ లోనే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, అల్లు అరవింద్ గార్ల డైలాగ్స్ కూడా వాడాము. ఒక పాజిటివ్ గానే కామెడిగానే ఇవన్నీ చేసాము. అలాంటివి మీకు ఎవరికైనా ఇబ్బంది కలిగిస్తే సారీ అని అన్నాడు.

## శర్వానంద్ పీరియాడిక్ ఫిలిం.. 'భోగి' కాన్సెప్ట్ వీడియో రిలీజ్



ఇరవై ఎకరాల్లో శర్వానంద్ 'భోగి' ఆరంభించారు. శర్వానంద్ హీరోగా సంపత్ నంది దర్శకత్వంలో కేకే రాధామోహన్ నిర్మిస్తున్న చిత్రానికి 'భోగి' టైటిల్ ఖరారైంది. ఈ రూరల్ బ్యాక్‌డ్రాప్ పీరియాడికల్ యాక్షన్ సినిమాలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా మరో హీరోయిన్ డింపుల్ హయతి ఓ లీడ్ రోల్ చేస్తున్నారు. కాగా 'ఫస్ట్ స్పార్క్' అంటూ ఈ సినిమా కాన్సెప్ట్ వీడియోను విడుదల చేసి, ఈ సినిమాకు 'భోగి' టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లుగా, బుధవారం నుంచి ఈ సినిమా చిత్రీకరణ మొదలైనట్లుగా యూనిట్ వెల్లడించింది. "1960 నేపథ్యంలో ఉత్తర తెలంగాణ–మహారాష్ట్రల ప్రాంతంలో వింటేజ్ సెట్టింగ్‌తో 'భోగి' సినిమా అద్భుతంగా ఉంటుంది. ప్రొడక్షన్ టీమ్ ఆరు నెలలు కష్టపడి, దాదాపు 20 ఎకరాల్లో భారీ సెట్ వేశారు. విధి, పోరాటం, మార్పు, తిరుగుబాటు అంశాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ సినిమాను రిలీజ్ చేస్తాం. ఈ సినిమాకు కిరణ్ కుమార్ మన్నె ఆర్ట్ డైరెక్టర్‌గా చేస్తున్నారు" అని చిత్రబృందం పేర్కొంది.



## కింగ్... జాకీ... క్వీన్

దీక్షిత్ శెట్టి, శశి ఓదెల, యుక్తీ తరేజా లీడ్ రోల్స్‌లో నటిస్తున్న సినిమా 'కేజేక్యూ: కింగ్ జాకీ క్వీన్'. 1990 నేపథ్యంలో సాగే ఈ పీరియాడికల్ క్రైమ్ డ్రామాకు కేకే దర్శకత్వం వహిస్తున్నారు. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను హీరో నాని లాంచ్ చేశారు. 'ఈ సిటీ, గన్ను... రెండూ ఒక్కటే. యవ్వని చేతిలో ఉండతో వాని మాట వింటది', 'మగాడు గెలుచుకుంటాడు. కానీ వాడు లాక్కుంటాడు. మరి... నువ్వేంటి?' 'పెద్దదైనా చిన్నదైనా రిస్క్ ఒక్కటే... చేసేదేదో పెద్దగా చేద్దాం... వాళ్లో.. మనమో...' అనే డైలాగ్స్ టీజర్‌లో ఉన్నాయి. రాజు పాత్రలో దీక్షిత్ శెట్టి, క్వీన్‌గా యుక్తీ తరేజా, జాకీ ?త్రలో శశి ఓదెల నటించారు. అనంతరం హైదరాబాద్‌లో జరిగిన ఈ సినిమా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ%–% "నాలో ఉన్న ప్రతిభను ?ోత్సహిస్తూ, నన్ను స?ోర్ట్ చేస్తున్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. ఈ సినిమా కోసం ఎంతో కష్టపడ్డాం" అని తెలి?రు. "దీక్షిత్, శశి నాకు మంచి మిత్రులై ?ోయారు. ఈ సినిమాకి మీ అందరి సపోర్ట్ కావాలి" అని చెప్పారు యుక్తీ తరేజా. "ఈ సినిమా చాలా ఎగ్జైటింగ్‌గా ఉంటుంది" అని పేర్కొన్నారు శశి. "ఈ సినిమా గురించి చెప్పడం కంటే మీరు (ఆడియన్స్) చూస్తేనే బాగుంటుందని నా ఫీలింగ్. సినిమా రిలీజ్ తర్వాత నేను మాట్లాడతాను" అన్నారు కేకే. ఛాయాగ్రాహకుడు నాగేశ్ మాట్లాడారు. ఈ సినిమాకు సంగీతం: పూర్ణచంద్ర తేజస్వి.

## హిట్ 4 హీరో అలా తెలిసింది.. ఏసీపీ వీరప్పన్‌గా చెన్నై సూపర్ కింగ్ ఫ్యాన్



హిట్ ఫ్రాంచైజీలో వస్తున్న ప్రతి సినిమా కూడా ప్రేక్షకులకి మంచి కిక్ ఇస్తుంది. నాని నిర్మాణంలో ఈ చిత్రాలు రూపొందుతుండగా, ప్రతి సినిమా కూడా ఒకటిని మించి ఇంకోటి అనేలా ఉంది. హిట్1 లో విశ్వక్ సేన్ నటించగా, ఆ మూవీ చివరిలో హిట్ 2 హీరో అడివి శేష్ అని రివీల్ చేశారు. ఇక 'హిట్ 2' క్లైమాక్స్ తర్వాత సీన్‌లో 'హిట్ 3'లో హీరోగా అర్జున్ సర్కార్ పాత్ర నేచురల్ స్టార్ నాని చేస్తున్నట్టు రివీల్ చేశారు. హిట్ 3 చిత్రం ఈ రోజు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇప్పటికే అమెరికాలో ప్రీమియర్స్ పడ్డాయి. మూవీ చూసిన వారందరు కూడా మూవీపై పాజిటివ్‌గానే స్పందిస్తున్నారు. ఇక 'హిట్ 4'లో హీరోను 'హిట్ 3' ఎండింగ్‌లో చూపించడం విశేషం. 'హిట్ 4'లో హీరో కార్తీ అని కొన్ని రోజుల క్రితం సోషల్ మీడియాలో ప్రచారం నడిచింది. కార్తీకి సంబంధించిన కొన్ని సన్నివేశాలని హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో షూట్ చేయడంతో ఆ విషయం బయటకు వచ్చింది. మూవీ లీక్స్‌పై దర్శకుడు శైలేష్ కొలను సోషల్ మీడియా వేదికగా కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు. అయితే హిట్ 3 రిలీజ్ సందర్భంగా హిట్ 4 హీరోని అఫీషియల్‌గా ప్రకటించారు. సీపీ వీరప్పన్ పాత్రలో కార్తీ ఛార్జ్ తీసుకున్నారు. త్వరలో సిల్వర్ స్క్రీన్ మీద రిపోర్ట్ చేయనున్నారు. మరో ఆసక్తికర విషయం ఏంటంటే%ా% 'హిట్ 4'లో చెన్నై సూపర్ కింగ్స్ అభిమానిగా కార్తీ సందడి చేయనున్నారు. కార్తీ గతంలో చాలా సార్లు పోలీస్ ఆఫీసర్‌గా నటించాడు. మాస్ మహారాజ్ రవితేజ హీరోగా రాజమౌళి తీసిన 'విక్రమార్కుడు సినిమాని 'ఖాకి పేరుతో రీమేక్ చేశారు. ఈ సినిమా తెలుగులోనూ హిట్ అయ్యింది. త్వరలో విడుదల కానున్న 'వా వాతియార్'లోనూ ఆయనది పోలీస్ రోల్. అందులో కామెడీ చేయనున్నారు. అయితే కార్తీకి తమిళంతో పాటు తెలుగులోను క్రేజ్ ఉంది. ఆయన చేస్తున్న హిట్ 4 చిత్రం తెలుగుతో పాటు తమిళంలో సందడి చేయనుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com